ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శనివారం, సెప్టెంబర్ 06, 2008

ఐదవ సమావేశము, సంపుటము **V** నంబరు 9

సర్వధారి నామ సంవత్సర భాద్రపద శు. 7.

**SATURDAY, THE 6TH SEPTEMBER, 2008**

**FIFTH SESSION, VOLUME V, NO.9**

**15 BHADRA, 1930 SE**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ - 500 004.

**LEGISLATURE SECRETARIAT,
PUBLIC GARDENS,
HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ వి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్ అంజయ్య |
| | | శ్రీ డి. శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.వి. నరసింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీ జి.ఎల్. నరసింహారావు |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | ఎల్. తిరుమలరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

### శనివారం, సెప్టెంబర్ 06, 2008

### విషయ సూచిక

1. సభా కార్యక్రమము :

మాజీ శాసనసభ్యులకు సౌకర్యాల గురించి.

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు :

3. ప్రకటనలు :

   1. 6-09-2008 వరకు కార్యక్రమ పట్టికలలో చేర్చబడని నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు మొదలగు వాటి గురించి.
   2. సమాధానాలు రాని నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు మొదలగు వాటి విషయంలో మంత్రులు వాటిని గౌరవ సభ్యులకు పంపుట గురించి.

4. సభాసమక్షంలో ఉంచిన పత్రములు.

5. కమిటీ నివేదిక సమర్పణ.

6. ప్రకటన :

కొందరు గౌరవ సభ్యుల అరెస్ట్ మరియు విడుదల గురించి.

7. ప్రత్యేక ప్రస్తావనలు :

8. ప్రభుత్వ బిల్లులు :

   1. 2008, ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ (సవరణ) బిల్లు.
      (శాసనసభ ఆమోదించిన విధంగా.)
   2. 2008, ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్తు (సవరణ) బిల్లు.
      (శాసన సభ ఆమోదించిన విధంగా.)

9. లఘు చర్చ :

వ్యవసాయం, దానికి సంబంధించిన సమస్య గురించి.

10. వివరణ :

పంచాయతీ రాజ్ ఉద్యోగుల జీతభత్యాలు, 010 పద్దు ద్వారా చెల్లించడం గురించి.

11. 5వ సమావేశపు గణాంక వివరముల పట్టిక :

(26-08-2008 నుండి 6-09-2008 వరకు)

12. అనుబంధము.

*****

ఉ.10.00

## ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL

## SATURDAY, THE 06TH SEPTEMBER, 2008

**(The House met at 10.00 a.m. with the Hon'ble Chairman in the Chair)**

**సభా కార్యక్రమము**

**మాజీ శాసన సభ్యులకు సౌకర్యాల గురించి**

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, మాజీ శాసన సభ్యులకు సౌకర్యాలు పెంచవలసిన అవసరం వుంది. పెన్షన్స్ పెంచవలసిన అవసరం వుంది. అదే విధంగా, వాళ్లు చనిపోయిన తర్వాత వారి తాలూకు కుటుంబ సభ్యులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వాళ్లకు మెడికల్ ఫెసిలిటీ కూడా లేనటువంటి పరిస్థితి వుంది. మెడికల్ రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం తప్ప, మెడికల్ ఎలవెన్సు లేదండీ. అది వారికి ఇప్పించాలి. తర్వాత, మాజీ శాసన సభ్యులకు బస్ పాస్‌ల సౌకర్యం కల్పించవలసిన అవసరం వుంది. అప్పుడప్పుడు, చాలా రేర్‌గా, వాళ్లకు అవసరం వున్నప్పుడు వారు ఇక్కడకు వస్తూ వుంటారు. ఆ విధంగా వచ్చేటువంటి పరిస్థితుల్లో వారికి, వారితో అకంపెనీ అయ్యేటువంటి వారికి బస్ పాస్ సౌకర్యం కల్పించాలి.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, అందరం ఎప్పుడో ఒకసారి మాజీలం అయ్యేవారమే. కాక పోతే, ఇందులో కొద్దిగా వున్నవాళ్లూ, లేని వాళ్లూ వుంటారు. మెడికల్ హెల్ప్ కూడా జరగనటువంటి పరిస్థితి గతంలో మన దృష్టికి వచ్చింది. అలాగే ఫ్యామిలీ గడవని పరిస్థితి కొందరికి వుంది, సార్. అందుకని దానిని ఏదైనా ఎన్‌హేన్స్ చేసి, ఆ చనిపోయిన వ్యక్తి ఫ్యామిలీకి, భార్యకు, కాస్త బెనిఫిట్స్ ఎక్కువ వచ్చేట్లు ఏర్పాటు చేస్తే అందరూ చెప్పుకుంటారండీ. అందరికీ సౌకర్యాలు పెరుగుతున్నాయి, మరి వారికి ఎందుకు అవకాశాలు పెరగ కూడదు? Therefore, I request the Hon'ble Chairman to pass a resolution requesting the Government to announce certain facilities to the ex-Legislators.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, రెండేళ్ల సభ్యత్వం పూర్తి చేసుకునే వారు ఈ సభలో వున్నారు. అదీ కాకుండా , మాజీలైన వారున్నారు. వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆలోచన చేయాలి. ధరలు పెరిగాయి. కాబట్టి నేను కూడా వారు చెప్పిన దానిని సమర్థిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఎందుకు సమర్థిస్తున్నావు? అందరికీ బెనిఫిట్ అవుతుంది.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, వీరభద్ర రావు గారు చెప్పిన విషయాన్ని మేము కూడా సమర్థి స్తున్నాము. అదే విధంగా నేను ఒక వాయిదా తీర్మానం ఇచ్చాను. పశు వైద్యులకు సంబంధించి, సిబ్బందికి సంబంధించి చాలా సమస్యలున్నాయండీ. వాటి పరిష్కారం కోసం వారు నిన్న ధర్నా చేశారు. వారిపై లాఠీ చార్జ్ చేశారు. వారికి చాలా అన్యాయం జరుగుతున్నది. వారి సమస్యలను పరిష్కారం చేయాలని నేను నిన్న ఒక వాయిదా తీర్మానం ఇచ్చాను.

శ్రీ ఎమ్.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, రంగాచారి కమిటీ చేసిన రికమెండేషన్సును అమలు చేయమని వారు ఆందోళన చేస్తున్నారు. వారి ఆందోళనపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరుతున్నారు. వాళ్లేమీ

వ్యతిరేకత వ్యక్తం చేయడం లేదు. సకాలంలో సానుకూలంగా స్పందించాలని కోరుతున్నారు. ఆ విధంగా స్పందిస్తే రక్తం ధారపోసే పరిస్థితి రాదు. అందుకని మీ ద్వారా నేను ప్రభుత్వానికి చేసే విజ్ఞప్తి ఏమిటంటే, ,పశు వైద్యుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని. వారు ఆమరణ దీక్షలో వున్నారు. అది అందరికీ క్షేమం కాద నేది మా అభిప్రాయం .

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, మాజీ శాసన సభ్యుల మాదిరిగానే స్వాతంత్ర్య సమర యోధులు కూడా చాలా మంది బాధ పడుతున్నారు. అది కూడా విచారణ చేయండని అడుగుతున్నాను. ఎందుకంటే వారు చనిపోయే దశ దగ్గరకు వచ్చి వున్నారు. వారు దేశ స్వాతంత్ర్యం కోసం చాలా పాటుపడ్డారు.

మిస్టర్ ఛైర్మన్ : వారేమో ఇక్కడి వారి కోసం . మీరేమో బయటి వారి కోసం

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, మాజీ శాసన సభ్యుల విషయంలో ఛైర్మన్ గారు ఏ డెసిషన్ తీసు కుంటే దానికి మేం అందరం బద్ధులుగా వున్నాం . ఏదో ఒక నిర్ణయం తమరు తీసుకుని పరిశీలన చేయవల సిందిగా కోరుతున్నాం .

శ్రీ బి. కమలాకర రావు : అధ్యక్షా, మాజీ శాసన సభ్యుల సమస్యలను పరిష్కారం చేయాలని, వారికి కొంత పెన్షన్ ఎక్కువగా ఇవ్వాలని, వారి కుటుంబ సభ్యులందరికీ సదుపాయాలు కల్పించాలని కోరుతున్నాం .

శ్రీ పొగాకు యాదగిరి : అధ్యక్షా, వ్యవసాయానికి సంబంధించి చర్చ జరగాలి. మంత్రి గారు సభకు రానే రాలేదు. ఇది చాలా అత్యవసరమైన అంశం అధ్యక్షా. అసలు ఆ సబ్జెక్టు వుందా లేదా? చాలా మంది సీని యర్ మంత్రులున్నారు వారి చేత చెప్పించండి. మంత్రి గారిని పిలిపించండి.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ (రవాణా శాఖ మంత్రి) : వారు చెప్పింది, అగ్రికల్చరుకు సంబంధించింది. అగ్రికల్చర్ మినిష్టరు గారు లేరు సార్. మీరు బి.ఎ.సి ప్రకారం ఎజెండా ఫిక్స్ చేశారు. ఎజెండా ప్రకారం ఈ రోజు డిస్కషన్ వుంది. ఎజెండా ఏదుంటే అది డిస్కషను తీసుకోమని నేను కోరుతున్నాను.

శ్రీ పొగాకు యాదగిరి : రోజూ ఎజెండాలో వుంటుంది. నిన్న కూడా ఎజెండాలో వుంది. కనీసం మాట వరసకు అయినా చెప్పలేదు. మంత్రి వస్తామన్నారు, రాలేదు. సీనియర్ మంత్రిని పిలిపిస్తామన్నారు. అసలు ఆ అంశం అవసరమా లేదా? అదన్నా చెప్పండి. రాష్ట్రం అంతా ఆందోళనలు జరుగుతున్నాయి. నిన్న స్వయానా ముఖ్యమంత్రి గారి జిల్లాలో ఆందోళన జరిగింది. అగ్రికల్చర్ మంత్రి గారి జిల్లాలో జరిగింది. రాష్ట్రంలో ఎరు వుల కొరకు దాడి జరిగింది. మేం డిస్టర్బ్ చేయాలని కాదండీ. ఒక్క మాటైనా చెప్పాలి కదండీ. అగ్రికల్చర్ అంశం మీద ఈ రోజైనా తీసుకుంటారా లేదా ? కనీసం ఈ రోజైనా తీసుకుంటామని చెప్పండి. నిన్న ఏమీ చెప్పకుండా హౌస్ క్లోజ్ చేశారు.

(అంతరాయం )

**నక్షత్ర గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు**

మోటారు వాహనాల చట్టం క్రింద వాహనాల జప్తు

ప్రశ్న నెం. 81 (1574)

సర్వశ్రీ గిడుగు రుద్రరాజు, కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్:

గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ) నియమాలను ఉల్లంఘించిన అనేక వాహనాలను రవాణా శాఖ స్వాధీనం చేసుకొంటున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, రాష్ట్రంలో గత 2 సంవత్సరాల కాలంలో ప్రాంతాల వారీగా స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలు ఏమిటి?

ఇ) వేలం వేయడం ఆలస్యం కారణంగా అనేక క్లైమ్ చేయని వాహనాలు పాడైపోతున్న విషయం వాస్తవమేనా?

ఈ) అయితే, ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలేమిటి?

రవాణా శాఖ మంత్రి ( శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ):

అ) అవునండీ

ఆ) వివరణను సభా సమక్షంలో వుంచడమయింది.

ఇ) లేదండీ.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

**జప్తు చేసిన వాహనాల వివరణ**

(ప్రశ్న నెం.1574లోని బి అంశానికి సంబంధించినది)

| వరుస సంఖ్య | జిల్లా పేరు | జప్తు చేసిన వాహనాల సంఖ్య మొత్తం | | |
|---|---|---|---|---|
| | | 2006-2007 | 2007-2008 | 2008-2009 (15-8-2008 వరకు) |
| 1. | శ్రీకాకుళం | 662 | 1125 | 289 |
| 2. | విజయనగరం | 516 | 628 | 335 |
| 3. | విశాఖపట్నం | 1017 | 1787 | 1443 |
| 4. | తూర్పు గోదావరి | 2906 | 4094 | 1670 |
| 5. | పశ్చిమ గోదావరి | 2741 | 3252 | 1333 |
| 6. | కృష్ణా | 2540 | 2496 | 1524 |
| 7. | గుంటూరు | 2276 | 2751 | 2254 |
| 8. | ప్రకాశం | 1365 | 1496 | 980 |
| 9. | నెల్లూరు | 2136 | 2749 | 871 |
| 10. | చిత్తూరు | 53 | 99 | 153 |
| 11. | కర్నూలు | 868 | 1123 | 425 |
| 12. | అనంతపూర్ | 1931 | 3167 | 1212 |
| 13. | కడప | 1970 | 1898 | 843 |
| 14. | వరంగల్ | 1731 | 2644 | 917 |
| 15. | ఖమ్మం | 1595 | 1691 | 1134 |
| 16. | కరీంనగర్ | 1751 | 1611 | 844 |
| 17. | అదిలాబాద్ | 1286 | 1409 | 729 |
| 18. | నిజామాబాద్ | 1285 | 1479 | 1093 |
| 19. | మహబూబ్‌నగర్ | 2136 | 2340 | 2786 |
| 20. | మెదక్ | 1118 | 1785 | 1070 |
| 21. | నల్గొండ | 2430 | 3893 | 1575 |
| 22. | రంగారెడ్డి | 4057 | 6026 | 2950 |
| 23. | హైదరాబాదు | 3284 | 4276 | 1810 |
| | మొత్తం | 41654 | 53779 | 28240 |

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ,
రవాణా శాఖ మంత్రి.

శ్రీ గిడుగు రుద్ర రాజు : అధ్యక్షా, రాష్ట్రంలో వాహనాల సంఖ్య భారీగా పెరుగుతున్న మాట వాస్తవం . సుమారు ఒక అంచనా ప్రకారం .....

శ్రీ పొగాకు యాదగిరి : రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు అధ్యక్షా.

MR.CHAIRMAN: We will go by agenda.

ఉ. 10.10

(అంతరాయం)

శ్రీ గిడుగు రుద్రరాజు : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో మోటారు వాహనాల సంఖ్య పెరుగుతోంది. రాష్ట్రంలో 80 లక్షల వాహనాల వరకు ఉన్నాయి. ఎమ్.వి. యాక్ట్‌ని ఎవరైతే వాయిలేట్ చేస్తారో వారిపై, ఎమ్.వి.యాక్ట్ సబ్ సెక్షన్ (3) ప్రకారం కాంపౌండింగ్ ఫీజు వసూలు చేస్తున్నారు. అది కట్టని సమయాల్లో వాహనాలను సీజ్ చేస్తున్నారు. సీజ్ చేసిన వాహనాలను ఆర్.టి.ఏ. కార్యాలయంలో పెట్టడం జరుగుతోంది. కొంత కాలానికి అవి ఎండకు ఎండి, వానకు తడిసి పాడైపోతున్నాయి. వీటిని ఆక్షన్ వేసి ఆ సొమ్ముతో వివిధ ఆర్.టి.ఏ. కార్యాలయాలను అభివృద్ధి చేయడానికి ఏర్పాటు చేస్తున్నారా? ప్రభుత్వం ఆర్.టి.ఏ. కార్యాలయాలను అధునికీకరించి లేటెస్ట్ ఇక్విప్‌మెంట్ పెట్టి సేవలందిస్తోంది. విడియో కెమరాలు, స్పీడ్ గన్స్‌తో కూడిన కొత్త ఇంటర్‌సెప్టర్ వాహనాలను కూడా తీసుకువచ్చింది. తొలుత, పైలెట్ ప్రాజెక్ట్ క్రింద హైదరాబాద్‌లో ఐదు వాహనాలను ప్రవేశపెట్టింది. అన్ని జిల్లాల్లో ఇటువంటి వాహనాలను పెడతారా? రోజు రోజుకి ఆర్.టి.ఏ. సిబ్బందిపై పని భారం అధికమౌతోంది. కాబట్టి అన్ని జిల్లా కార్యాలయాల్లో, ఆర్.టి.ఏ. కార్యాలయాల్లో వీటిని పెట్టడం వల్ల ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. చెలాన్స్‌కి సంబంధించి కంప్యూటరైజ్డ్ ఛానల్స్ ఉంటాయి. ఒక వేళ ఎవరైనా రూల్స్‌ని, యాక్ట్‌ని వాయిలేట్ చేస్తే, అపరాధ రుసుము నిమిత్తం ఇంటికి వెళ్లి అడిగితే, వారు విధిగా సొమ్ము చెల్లించే అవకాశం ఉంటుంది. ఆ వెహికిల్స్ అన్ని ప్రాంతాల్లో పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, ఈ సీజ్ చేసిన వాహనాలను గాలికి, వానకు వదిలివేయడం వల్ల వాటి యొక్క పరిస్థితి దయనీయంగా మారి పాత ఇనుము క్రింద అమ్మకానికి తప్ప మరెందుకూ అవి పనికి రావడం లేదు. కాబట్టి సీజ్ చేసిన వాహనాలను కొంత సమయం పెట్టుకొని, వాటిని ఆక్షన్ వేసి, మీకు రావాల్సిన సొమ్ముని మీరు తీసుకొని, మిగిలిన సొమ్ముని వాహనదారునికి ఇచ్చివేస్తే బాగుంటుంది. లేకపోతే దాంట్లో వచ్చిన సొమ్ముంతా మీరే తీసుకొండి. వీలైనంత త్వరగా ఆక్షన్‌వేసి అమ్మడం వల్ల రవాణా శాఖకు కొంత లాభం జరుగుతుంది. లేకపోతే ఆ వాహనాలు తుప్పు పట్టిపోతాయని, ఈ విషయాన్ని గమనించాలని మంత్రి గార్ని కోరుతున్నాను.

శ్రీ టి. శ్రీనివాసులు : అధ్యక్షా, మోటారు వాహనాల సీజర్ గురించి చెప్పాలంటే, it is a judicial matter. మామూలుగా వాహనాన్ని సీజ్ చేసిన తరువాత, it is not seized దీనికి మామూలుగా ఏమి చేస్తామంటే, పోలీస్ స్టేషన్‌కి ట్రాన్స్‌పోర్టు శాఖ వారు తీసుకువెళ్లి, We take the orders of the Court.

శ్రీ బి.మోహన్‌రెడ్డి : అధ్యక్షా, రవాణా అంశం చాలా కీలకమైంది. కాలం చెల్లిన వాహనాలు రాష్ట్రంలో ఎన్ని తిరుగుతున్నాయి ? ఆర్.టి.ఏ.లో సిబ్బంది కొరత ఉంది. ఎ.ఎమ్.వి.ఐ. ఖాళీలు చాలా ఉన్నాయి. కానిస్టే బుల్ నుండి అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ పోస్టుకి ప్రమోషన్స్ లేవు. ఇవన్నీ వాస్తవమేనా, మీరు ఏమి చర్యలు తీసుకొంటారు చెప్పాలి.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, నెల్లూరు కృష్ణ పట్టణం పోర్టుకి ఓబుళాపురం నుండి రోజు1500 నుండి రెండు వేల లారీలు వస్తున్నాయి. వీటి వల్ల సుమారు 120 మంది చనిపోయారు. ఈ వాహ నాల ద్వారా తరలించబడుతున్న ఐరన్ ఓర్ ఎక్కడంటే అక్కడ ప్రసరించినందువల్ల కాలుష్యం ఏర్పడుతోంది. నెల్లూరు జిల్లాలో ఇది చాలా తీవ్రమైన సమస్యగా ఇది ఉంది. దీని విషయమై జిల్లా పరిషత్‌లో కూడా చర్చించడం జరిగింది. దీని విషయమై మంత్రి గారు తెలియజేస్తారా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, జనరల్‌గా, వాలీడ్ రిజిస్ట్రేషన్స్ గానీ , పర్మిట్స్ గానీ, వ్యాలీడ్ లైసె న్స్‌లుగానీ, ప్రిస్‌క్రైబ్డ్ ట్యాక్స్ కట్లని వాహనాలను జనరగల్‌గా సీజ్ చేయడం జరుగుతోంది. వాహన యజమా నులు 99% మంది కాంపౌండింగ్ ఫీజ్ గానీ, ట్యాక్స్‌లుగానీ కట్టి వాహనాలను తీసుకువెళ్లడం జరుగుతుంది. ఒక్క శాతం వాహనాలు మాత్రమే మిగిలి పోతుంటాయి. కోర్టు కేసులు పరిష్కారం కాగానే ప్రతి ఆరు మాసా లకు ఒకసారి ఆక్షన్ వేయడం జరుగుతుంది. ఎ.ఎమ్.వి.ఐ. పరిధిలో కూడా ఆక్షన్ వేయవచ్చు. 2006-07వ సంవత్సరంలో 43 ఆక్షన్స్ వేయడం జరిగింది. 2007-08వ సంవత్సరంలో 38 ఆక్షన్స్ వేయడం జరిగింది. దీంట్లో 666 వాహనాలు ఆక్షన్ వేయడం జరిగింది. 2008-09 సంవత్సరం అంటే ఆగస్ట్ 15, 2008వరకు ఆరు ఆక్షన్స్ జరిగాయి. 83 వాహనానలను ఆక్షన్ వేయడం జరిగింది. గౌరవ సభ్యులు రుద్రరాజు పద్మరాజు గారు అడిగినట్లు ఐదు ఇన్‌ట్రసెప్టర్స్ వాహనాలను ప్రొక్యూర్ చేయడం జరిగింది. భవిష్యత్తులో అన్ని జిల్లాలకు ఇవావలనే ఆలోచన ఉంది. అవి కూడా ప్రొక్యూర్ చేయాలనే ఆలోచన డిపార్ట్‌మెంట్‌కి ఉంది. ఎమ్.వి.ఐ. స్థాయిలో ల్యాప్‌టాప్‌లు ఇచ్చి వర్క్‌లోడ్ తగ్గించాలని అనుకొంటున్నాము. ల్యాప్‌టాప్‌లను కూడా ప్రొక్యూర్ చేయడం జరుగుతోందని తెలియజేస్తున్నాను. ఆన్‌లైన్ కంప్యూటరీణ చేయాలన్న ఆలోచన డిపార్ట్‌మెంట్‌కి ఉంది. విజయవాడ, కడప, హైదరాబాద్‌లను పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టి ఆన్‌లైన్ కంప్యూటరీకరణ పూర్తి అయిందని తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో అన్ని జిల్లాల ఆర్.టి.ఏ.లను కంప్యూటరీకరించాలనే ఆలోచన ఉంది. సుబ్రహ్మణ్యంగారు నెల్లురు జిల్లా విషయం చెప్పారు. ఓవర్‌లోడ్‌కి సంబంధించినంత వరకే మా శాఖకి సంబంధం ఉంటుంది. ఓవర్‌లోడ్ ఉన్న వాహనాలపై కేసులు బుక్ చేయడం జరుగుతోంది. రోజుకి ఓవర్‌లోడ్ కేసులు 60 నుండి వంద వస్తున్నాయి. ఆర్.టి.ఏ. కార్యాలయాల్లో సిబ్బంది కొరత ఉన్న మాట వాస్తవం. 85 శాతం ఎ.ఎమ్.వి.ఐ.ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇది వాస్తవం.

ఉ.10.20

వాటిని ఫిలప్ చేయడానికి ప్రభుత్వం వద్ద జీవో వుంది. పబ్లిక్ సర్వీసు కమీషన్‌లో పెండింగు వుంది. ఇప్పటి వరకు రిక్రూట్‌మెంట్ అయిన పరిస్థితి లేదు. ఎందుకంటే ఎవరో ఒకరు కోర్టుకు పోవడం, కోర్టు నుంచి ఏదో ఆర్డినెన్సు తీసుకు రావడం, దానితో రిక్రూట్‌మెంట్‌లో ఏదో ఒక ఇబ్బంది వస్తూనే వుంది. ప్రభుత్వం అన్ని వెకెన్సీలను ఫిలప్ చేయడానికి జీవో ఇచ్చింది. దానిని పబ్లిక్ సర్వీసు కమీషన్ ఎప్పుడు రిక్రూట్‌మెంట్ చేస్తే అప్పుడు స్టాఫ్‌ను తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

ప్రశ్న నెం. 82 (1726)

MR.CHAIRMAN: Question No. 1726 is withdrawn.

**గుంటూరు - నాగార్జున సాగర్ రోడ్డు విస్తరణ**

ప్రశ్న నెం. 83 (1601)

సర్వశ్రీ డా. రాయపాటి శ్రీనివాస్, కె.యస్. లక్ష్మణరావు:
గౌరవనీయులైన రోడ్లు, భవనాలు పశాఖ మంత్రి దయచేసి ఈ కింది విషయములు తెలిపెదరా?

అ) గుంటూరు – నాగార్జున సాగర్ ఆర్ అండ్ బి రోడ్డును రాష్ట్ర హైవేగా మార్చి నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరించే ప్రతిపాదన ఏదైనా వున్నదా?

ఆ) అయినచో ఎప్పటిలోగా ప్రారంభించి పూర్తి చేయగలరు?

రోడ్లు మరియు భవనముల శాఖ మంత్రి (శ్రీ టి. జీవన్ రెడ్డి ):

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా. రాయపాటి శ్రీనివాస్: అధ్యక్షా, మంత్రి గారు, నో సార్, డజ్ నాట్ ఎరైజ్ అని సమాధానం ఇచ్చారు. గుంటూరు, మాచర్ల రోడ్డుకు సంబంధించినంతవరకూ చాలా ప్రాధాన్యత కలిగిన రోడ్డు. మరీ ముఖ్యంగా గుంటూరు నుంచి పిడుగు రాళ్ల వరకు 60 కి.మీ డిస్టెన్సు వుంటుంది. నార్కెట్‌పల్లి టు అద్దంకి వరకూ ఫోర్ లైన్ రోడ్డుగా మార్చబోతున్నారు. అదే విధంగా నార్కెట్‌పల్లి , హైదరాబాదుకు సంబంధించి నేషనల్ హై వే వారు కూడా ఫోర్‌లైన్ రోడ్డుగా మార్చబోతున్నారు. దీనికి సంబంధించి 2007 లో ఆర్ అండ్ బి శాఖ వారు సత్తెనపల్లి వద్ద సర్వే నిర్వహించడం జరిగింది. ఆ విధంగా సర్వే నిర్వహిస్తే ట్రాఫిక్ వాల్యూం దృష్ట్యా, లేక ట్రాఫిక్ ఇన్‌టెన్సిటీ దృష్ట్యా చాలా ఎక్కువగా వుందనీ, కంపేరిటివ్ అదర్స్ అని ప్రియారిటీ ఇవ్వాల్సి వుందని అన్నారు. అలా అంటూ గుంటూరు – నాగార్జున సాగర్ రూట్‌లో గుంటూరు నుంచి పిడుగురాళ్ల వరకు రోడ్డు డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా, లేక ఆర్ అండ్ బి శాఖ ద్వారా సత్తెనపల్లి దగ్గర నుంచి ఫోర్‌లైన్ రూట్‌గా మార్చమని ఒక ప్రత్యేకమైన దృష్టితో ఆలోచించవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని రిక్వెస్టు చేస్తున్నాను.

శ్రీ బి. కమలాకర్ రావు : అధ్యక్షా, ఈ రాజీవ్ రహదారి , హైదరాబాద్ – నుండి కరీం నగర్,రామగుండం వెళ్లే పరిస్థితి ఎలా వుంది? ఏ స్టేజ్‌లో వుందో తెలియజేయవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ సిహెచ్. సీతారాములు : సార్, ఇప్పుడు నార్కెట్‌పల్లి నుంచి అద్దంకి రూట్ నాలుగు రోడ్సు చేస్తామని అంటున్నారు. కాని దురదృష్టం ఏమిటంటే హైదరాబాద్ టు విజయవాడ, ఈ రోడ్డు విస్తరణ లేకపోవడం మూలంగా, ఎందుకంటే సార్ , అది లింక్ రోడ్డు అండీ. హైదరాబాదు నుండి విజయవాడ వెళ్లాలంటే మధ్యలో నార్కెట్‌పల్లి వుంది. మరి నార్కెట్‌పల్లి టు అద్దంకి నాలుగు రోడ్సు చేస్తామంటున్నారు, కాని హైదరాబాద్ టు విజయవాడ రోడ్ మధ్యలో ఆగిపోయిందండీ. దానితో వందలాది ప్రయాణీకులు చనిపోవడం జరుగుతోంది. ఈ విషయమై గత సమావేశంలో కూడా తమరి ద్వారా మంత్రి గారికి దృష్టికి తీసుకు వచ్చాము. బిఓటి ద్వారా చేస్తామంటున్నారు. ఇంతవరకూ ఆలూ లేదూ చూలూ లేదు. రోజూ మాత్రం వందల సంఖ్యలో ప్రయాణాలు జరుగూతున్నాయి. వందల సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయి. జనాలు చనిపోతున్నారు. దాని మీద ఎప్పుడూ చేస్తామని చెప్పరండి, ఆలోచిస్తాం . చూస్తాం అని తప్ప ఇంకో మాట రావడం లేదండి. దీని వల్ల చాలా నష్టం జరుగుతోంది. ఇక్కడ అనేక ఉద్యమాలు జరిగాయి. ఉద్యమాల సంగతి దేవుడెరుగు. ఇక్కడ ప్రాణాలు పోతున్నాయి సార్. కాబట్టి, దానీ మీద మంత్రి గారు స్పందించి ఎప్పటి వరకు ఈ పనిని పూర్తి చేస్తారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, ప్రధానంగా ప్రశ్న అన్నది గుంటూరు, నాగార్జున సాగర్‌లకు సంబంధించింది. దీనిలో మొదటిది దీనిని ఫోర్ లైన్ రోడ్డుగా మార్చే ప్రతిపాదన గురించి అడిగారు. లేదని చెప్పడం జరిగింది. కాని రూట్ లింక్ రోడ్సుకు సంబంధించి పూర్తిగా చర్యలు చేపడుతున్నాం . ఈ మధ్య రాష్ట్ర ప్రభుత్వం లాంగ్ టెర్మ్ పెర్ఫార్మెన్స్ మెయిన్టెనెన్సు అని , రోడ్లను శాశ్వత ప్రాతిపదికన 5 సంవత్సరాలు మెయిన్టెయిన్ చేసే విధంగా నూతన విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. టెండర్సు ప్రక్రియకూడా చేపట్టాము. దీనికింద హైదరాబాద్, నాగార్జునసాగర్, గుంటూరు రోడ్సుకు సంబంధించి టెండర్సును కూడా మొదటి దశలో రూ. 21 కోట్లతోను, రెండవ దశలో రూ. 9 కోట్లు ప్రతిపాదించడం జరిగింది. తర్వాత, హైదరాబాద్, నాగార్జున సాగర్, గుంటూరు వేను రూ. 30 కోట్లతో ప్రస్తుతం వున్న టూ లేన్ హైవే వుందో దానిని పూర్తి స్థాయిలో నిర్వహణకు తగు చర్యలు చేపడుతున్నామని మనవి జేస్తున్నాను.

రెండవది గౌ. సభ్యులు శ్రీనివాసు గారు గుంటూరు, పిడుగురాళ్ల రోడ్డుకు సంబంధించి మనవి చేశారు. వాస్తవంగా మన రాష్ట్రంలో వున్నటువంటి రోడ్లను హైవేలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రభుత్వం వుంది. దానితో 19 రోడ్లను గురించి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరిగింది. అయితే, కేంద్ర ప్రభుత్వం ఒకేతూరి 19 రోడ్లు తీసుకోవడం సాధ్యం కాదు. కాబట్టి పోర్టుకు కనెక్టు అయ్యే రోడ్లను గాని, లేదా టెంపుల్ సిటీలను కనెక్టు చేసే రోడ్సును గుర్తించి , ప్రత్యేకంగా వాటిని ప్రతిపాదించినట్లైతే మేం పరిశీలిస్తామని చెప్పడం జరిగింది. దానితో గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక స్పెషల్ ఇనిసియేషన్ తీసుకున్నారు. ఇంతవరకూ ఏకమొత్తంగా 2464 కిలో మీటర్ల లెంగ్త్ కల్గిన 5 రోడ్లను హైవేలుగా గుర్తించడానికి కేంద్ర ఉపరితల శాఖ దానిని ఆమోదించి , ఫైనాన్సు ఆమోదానికి కూడా పంపడం జరిగింది. Within a short period, we are expecting these five roads to be declared as National Highways. ఈ నేషనల్ హైవేలుగా గుర్తించబోయే రోడ్సు వివరాలు నేను తమకు తెలియజేస్తాను అధ్యక్షా. మొదటిది, హైదరాబాద్– శ్రీశైలం, దోర్నాల , ఆత్మకూర్, నంద్యాల విత్ ది లెంగ్త్ ఆఫ్ 354 కిలో మీటర్సు. గుంటూరును కనెక్టు చేసేటువంటి గుంటూరు, వినుకొండ, తోటపల్లి , నంద్యాల, బనగానపల్లి, తాడిపత్రి, ధర్మవరం , కోడూరు 530 కిలో మీటర్లు. అలాగే , ఆదిలాబాద్, ఉట్నూర్,ఖానాపూర్ ,కోరుట్ల, వేములవాడ , సిద్ధిపేట, జనగాం, సూర్యాపేట, అలాగే

మిర్యాలగూడా, పిడుగురాళ్ల , నర్సరావుపేట, ఓడ రేవు, దీనిలో మీరన్నట్లుగా కొంత మేర రోడ్డు ప్రతిపాదన కవరేజ్ అయ్యే అవకాశం వుంది. మొత్తం కాదండీ, కొంత మేర సమ్ పార్ట్ ఐ సే. గుంటూరు, పిడుగు రాళ్ల మధ్య దాచేపల్లి, పిడుగురాళ్ల మధ్య వున్న 29 కిలో మీటర్లు సాగర్‌రోడ్, గుంటూరులో కవర్ చేయడం జరుగుతోంది .

డా. రాయపాటి శ్రీనివాస్: అధ్యక్షా, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల మధ్య కనెక్టివిటీ లేదు.

శ్రీ టి. జీవన్ రెడ్డి: దానిని కూడా మేం స్టడీ చేస్తున్నాం . ఇప్పుడు నేను చెప్పేది ఈ ఐదు రోడ్సు గురించి మేం చేస్తున్నాం .

డా. రాయపాటి శ్రీనివాస్: అధ్యక్షా, 2007 వ సంవత్సరంలో సర్వే చేసినట్లుగా చెబుతున్నారు. దానికి సంబంధించి తెలిపారు. వారు ట్రాఫిక్ వాల్యూం చాలా ఎక్కువగా వుందని రిపోర్ట్స్ వచ్చాయని తెలుస్తున్నది.

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, మహదేవ్‌పూర్, చలకుర్తి, మాచర్ల, ఎర్రగొండపాలెం, తోటపల్లి, మార్కాపూర్ 640 కిలో మీటర్సు వస్తుంది. కాకినాడ, ద్వారపూడి, రాజమండ్రి, కొవ్వూరు, జంగారెడ్డి గూడెం, అశ్వారావుపేట, ఖమ్మం, సూర్యాపేట 300 కిలో మీటర్లు. మొత్తం 2464 కిలో మీటర్లు లెంగ్త్‌తో 5 రోడ్సును ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా చొరవ తీసుకోవడం మూలంగా కేంద్ర ప్రభుత్వం ఆమోదించడం జరిగింది. ఇదివరకు ఎప్పుడు ఇంతవరకూ ఇంత పెద్ద ఎత్తున ఎప్పుడూ కూడా కేంద్ర ప్రభుత్వం మనకు ఇంత పెద్ద ఎత్తున ఆమోదించలేదు. For the first time we are getting these five important roads with a length of 2464 kilometer. అలాగే మీరన్నట్లు, నార్కెట్‌పల్లి, అద్దంకి రోడ్డు పబ్లిక్ ప్రైయివేట్ ప్రాసిక్యూషన్ కింద ప్రీ క్వాలిఫికేషన్ టెండర్ ప్రక్రియ పూర్తి చేసుకోవడం జరిగింది. ఫైనల్ గా మనం టెండర్సు సెప్టెంబర్, అక్టోబర్‌లో పూర్తి చేసుకుని అగ్రిమెంటు చేసుకోబోతున్నాం . వెంటనే ఈ నార్కెట్‌పల్లి, అద్దంకి రోడ్ పనులను కూడా చేపట్టే అవకాశం వుందని మనవి జేస్తున్నాను.

గౌరవ సభ్యులు సీతారాములు గారు విజయవాడ, హైదరాబాదు రోడ్డు గురించి చెప్పారు. అవునండీ, ఎన్.హెచ్. 9 ఫోర్ వేకు సంబంధించి ప్రీ క్వాలిఫికేషన్ టెండర్ ప్రక్రియ పూర్తి చేసి 10 మంది బిడ్డర్సును గుర్తించడం జరిగింది. మనం సెప్టెంబర్‌లో ఫైనాన్షియల్ బిడ్‌కు పోతున్నాము. అక్టోబరులోపు అగ్రిమెంట్ అయిపోతుంది. వెంటనే మనం పనులు ఆరంభించే అవకాశం వుంది. వాస్తవంగా ఎన్‌హెచ్ 9 లో రాష్ట్ర ప్రభుత్వం చొరవ వల్ల ముందుకు వెళ్లి టెండర్ ప్రక్రియను పూర్తి చేయడం జరిగింది.

శ్రీ టి.జి.వి. కృష్ణా రెడ్డి : అధ్యక్షా, ఇంటర్ డిస్ట్రిక్ట్ కనెక్టివిటీకి నాలుగు లైన్సు రోడ్లు వేయాలనే పాలసీ డెసిషన్ ఏదైనా తీసుకున్నారా? తీసుకుంటే , గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల రోడ్డు ఆ స్కీం కిందకు వస్తుందా రాదా?

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులకు మనవి చేసేది, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల రోడ్సుకు సంబంధించి పరిశీలనలో వుంది. తప్పకుండా ఆ పని చేపట్టబడుతుందని కూడా తమకు మనవి జేస్తున్నాను.

## సామాజిక వర్గాలను బి.సి. లుగా గుర్తించుట

ప్రశ్న. 84(1691)

సర్వశ్రీ దాడి వీరభద్రరావు, మల్లుల లక్ష్మీ నారాయణ, శ్రీమతి మసాల పద్మజ

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి ః దయచేసి ఈక్రింది విషయాలను తెలియచేసెదరా:

అ) అదనంగా గుర్తించిన, వెనుకబడిన తరగతులుగా గుర్తించడం కోసం పరిశీలిస్తున్న సామాజిక గ్రూపుల వివరాలు ఏమిటి?

ఆ) వెనుకబడిన తరగతుల రిజర్వేషనును పెంచే ప్రతిపాదనలు ఏవైనా ఉన్నాయా?

ఇ) వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం ఫీజు రాయితీలను వర్తింపచేయడానికి, హాస్టళ్లను అభివృద్ధి పరచడానికి తీసుకున్న చర్య లేమిటి?

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి తరపున సాంఘిక సంక్షేమ శాఖామంత్రి ః (శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్)

అ) హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల కమీషను చేసిన సిఫారసుల ప్రకారం ఇటీవల వెనుకబడిన తరగతుల జాబితాలో 16 కులాలను చేర్చడమయినది.

ఆ) లేదండి.

ఇ) సాంఘిక సంక్షేమ శాఖతో సమానంగా శాచురేషను ప్రాతిపదికపై ప్రభుత్వ, విశ్వవిద్యాలయ, ప్రయివేటు ఎయిడెడ్, ప్రయివేటు అన్-ఎయిడెడ్ సంస్థలలో ప్రొఫెషనల్, నాన్ ప్రొఫెషనల్ కోర్సులను చదువుతున్న అర్హతగల ఎ కేటగిరి (కన్వీనరు కోటా) బి.సి. విద్యార్థులందరికీ 2008-09 సంవత్సరం నుండి ట్యూషను ఫీజు, స్పెషలు ఫీజు తిరిగి చెల్లింపు కోసం వెనుకబడిన తరగతుల సంక్షేమ (బి2) శాఖ 27.06.2008 తేదీ గల జి.ఓ.ఎం.ఎస్.నెం. 18, 26.08.2008 తేదీ గల జి.ఓ.ఎం.ఎస్.నెం. 50 లో ఉత్తర్వులు జారీ చేయడమయినది.

బి.సి.హాస్టలు బోర్డర్లకు కల్పిస్తున్న సౌకర్యాలను చూపే పట్టికను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఉ.10.30

శ్రీ దాడి వీరభద్ర రావుః అధ్యక్షా, ఇందులో అదనముగా వెనుకబడిన తరగతులుగా పరిగణించుటకై లేదా పరిశీలిస్తున్న సామాజిక వర్గాల వివరాలు ఏమని అడిగాము. వెనకబడిన తరగతులుగా ఇప్పుడున్న వాటికంటే, వేరే తరగతుల, వేరే కులాల వారిని, ఈ బి.సిల జాతుల క్రింద గుర్తించడానికి, మీరు ఏదైనా చర్యలు తీసుకుంటున్నారా? తీసుకున్నట్లయితే, ఆ వివరాలు చెప్పామన్నాను. కాని మంత్రిగారు చెప్పలేదు. అలానే, ఇప్పుడు వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లను, పెంచే ప్రతిపాదనలు ఏమైనా ఉన్నాయా? ఇంతకుముందే, అదనముగా కొన్ని కులాలను చేర్చారు, చేర్చిన తరువాత గతములో ఉన్న రిజర్వేషన్లలోనే, ఇవి సర్దుకోలసిన

పరిస్థితి ఏర్పడుతుంది. ఆ రకంగాకాకుండా, అదనముగా కొన్ని కులాలను చేర్చే ప్రతిపాదనలు చేస్తున్నారు. ఇంతకుముందే కొంతమందిని చేర్చారు. ఈ తరుణములో టోటల్‌గా ఉన్న బి.సిల తాలుకు రిజర్వేషన్లను పెంచడానికి, ప్రభుత్వం ఆలోచన చేస్తుందా? అదేవిధంగా, ఫీజ్‌లో రాయితీలు పెంచడానికి, వసతి గృహాలను అభివృద్ధిచేయడానికి, ఏవిధమైన చర్యలు తీసుకుంటున్నది? మంత్రిగారు కొన్ని విషయాలు చెప్పడం జరిగింది. అది సరిపోదండి, బి.సిలకు ఇస్తున్న ఫీజు, హాస్టల్స్, అదనముగా పెంచడానికి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ, పై ప్రశ్నకు సమాధనం పూర్తిగా రానందువల్ల, మరోసారి మంత్రిగారు క్లారిఫై చేయాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ః అధ్యక్షా, 1993వ సంవత్సరంలో ప్రభుత్వం బి.సి కమీషన్‌ను ఏర్పాటు చేసింది. అంటే ఈ కమీషన్ యొక్క ఫంక్షన్స్ ఏమిటంటే, to examine the claims of certain communities for inclusion or exclusion of B.C category అంటే ఎద్దైనా కులాల వారు ప్రభుత్వానికి, బి.సి కేటగిరి క్రింద తమను గుర్తించండని విన్నపములు పంపించినప్పుడు, ప్రభుత్వం ఆ రిప్రజేంటేషన్‌ను బి.సి కమీషన్‌కు రిఫర్ చేస్తుంది. బి.సి కమీషన్ వారు ఆ యొక్క కులస్తుల యొక్క సామాజిక, ఆర్థిక, విద్య విషయాలన్నీ పరిగణనలోనికి తీసుకొని, పరిశీలిస్తారు. పరిశీలన చేసి, ప్రభుత్వానికి రికమండ్ చేస్తే, then Government has taken a decision. ఈ సంవత్సరం మొత్తం 16 కులాలను బి.సి కమీషన్ సిఫార్సుల మేరకు ప్రభుత్వం బి.సి కేటగిరిలో చేర్చడం జరిగింది. బహుశా, గౌరవ సభ్యులకు ఆ కులాల జాబితాను సర్క్యులేట్ చేసి ఉంటారనుకొంటున్నాను. అవి చదవమంటే చదువుతానుః

1. Kunchiti Vakkaliga / Vakkaligara /Kunchitiga
2. Sadara /Sadaru
3. Aghamudian, Aghamudiar, Agamudivellalar and Agamudimudalliar (Inlcuding Thuluva Vellalas)
4. Beri Vysya /Beri Chetty
5. Lodh/Lodhi/Lodha
6. Pala-Ekari, Ekila, Vyakula, Ekiri, Nayanivaru, Palegaru, Tolagari, Kavali
7. Arava
8. Ayyaraka
9. Kurakula
10. Nagaralu
11. Pondara
12. Somanthula/Samantha/Sountia/Sauntia
13. Are Marathi, Maratha (Non Brahmins) Arakalies and Surabhi Natakalavallu
14. Boundili
15. Neeli
16. Rajannala, Rajannalu

ఈ పదహారు కులాలను కూడా as per the recommendations of the B.C Commission, బి.సిలుగా గుర్తించడం జరిగింది. ఇవి గాక ఇంకా ఉన్నాయి. ఈ సంవత్సరం మరో 20 కులాలు కూడా మమ్ములను బి.సిలుగా గుర్తించండని విన్నపములు సమర్పించారు. It is under the

examination of the B.C Commission. అదేవిధంగా, రిజర్వేషన్లను ఏమైనా పెంచుతారా? అని గౌరవ సభ్యులు అడిగారు. ఇది రాజ్యాంగం పరిధిలో ఉన్న విషయం. ఈ మధ్య సుప్రీంకోర్టు కూడా ఒక డెసిషన్ ఇచ్చింది. అన్ని రకాల రిజర్వేషన్లు కలిపి 50 శాతానికి మించకూడదని. మరి ఆ సుప్రీం కోర్టు యొక్క తీర్పును కూడా ఎగ్జామిన్ చేయవలసిన అవసరం ఉంది. రిజరేషన్లు పెంచాలంటే ఇక్కడ ఒక మాట చెబితే సరిపోదు. సుప్రీంకోర్టు యొక్క డెసిషన్ ప్రకారం అయితే, అన్నీ రకాల రిజర్వేషన్లు కలిపి 50 శాతానికి మించకూడదని ఉన్నది కాబట్టి, దీని మీద కాస్త ఎక్సర్‌సైజ్ చేయవలసిన అవసరం ఉంది. అందుచేత దయచేసి గౌరవ సభ్యులు ఈ విషయాన్ని గమనించాలని కోరుతున్నాను.

ఇక శాట్యురేషన్ బెసిస్ మీద, ఫీజ్ రియంబర్స్‌మెంట్ గురించి గౌరవ సభ్యులు అడిగారు. బి.సి విద్యార్థులందరికీ కూడా టోటల్ ఫీజ్ రియంబర్స్‌మెంట్ చేయాలని, బి.సి సంఘ నాయకులు మరియు బి.సి విద్యార్థులు అనేక సంవత్సరాల నుండి కోరుతున్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న వెనుకబడిన కులాల వారందరికీ కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ఒక గొప్ప వరం. ఇంతకుముందు చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా, నిజంగా ఈ రకమైన వెసులుబాటు, ఈ రకమైన సహాయం ఇదివరకు ఉండి ఉంటే, ఇంకా ఎంతోమంది బి.సి విద్యార్థులు అభివృద్ధిలోకి వచ్చి ఉండేవారు. నా వరకైతే, ఆ డబ్బులేక నేను పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయలేకపోయాను. ఆనాడు ఉన్న ప్రభుత్వం కూడా డెసిషన్ తీసుకొని, ఇటువంటి సౌలభ్యం కల్పించి ఉంటే, ఇంకా ఎంతోమంది విద్యార్థులు అభివృద్ధిలోకి వచ్చేవారు. నిజంగా భారత దేశంలో ఏ రాష్ట్రంలో ఇటువంటి శాట్యురేషన్ విధానం అమలు జరగడం లేదు. ఇటువంటి మహోన్నతమైన ఉపకారం మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు బి.సి విద్యార్థులందరికీ కూడా గొప్పవరం ప్రసాదించాడు. శాట్యురేషన్ బేసిస్‌లో, ఇందులో ఏ ఒక్కరిని కూడా మినహాయించే ప్రశ్నే లేదు. ప్రయివేటు కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు గాని, ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు గాని, ఏమి చదువుతున్నప్పటికి కూడా వాళ్లందరికీ శాట్యురేషన్ పద్ధతిలో, మా ప్రభుత్వం యొక్క విధానం, గౌరవ ముఖ్యమంత్రిగారి యొక్క ప్రత్యేకమైన సంకల్పమే ఈ శాట్యురేషన్ పద్ధతి. శాట్యురేషన్ పద్ధతిలో ప్రతి ఒక్కరికీ ఫీజ్ రియంబర్స్ చేస్తున్నాం. ఇంకా, అటువంటి విద్యార్థులు ఎక్కడైనా మిగిలిఉన్నట్లయితే, దయచేసి మా దృష్టికి తీసుకురండి. వెంటనే వారికి ఫీజ్ రియంబర్స్‌మెంట్ ఇప్పిస్తాం. ఏ కళాశాలైన ఆ విధంగా ఫీజ్ రియంబర్స్‌మెంట్ చేయకపోతే, వెంటనే తీవ్రమైన చర్యలు తీసుకుంటామని శాసన సభలో కూడా ముఖ్యమంత్రిగారు చెప్పారు. దాంట్లో ఏవిధమైన అనుమానం చెందవలసిన అవసరం లేదని గౌరవ సభ్యులందరికీ మనవిచేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్ర రావు: అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ, 20 కులాలను బి.సిలుగా చేర్చడానికి పరిశీలన చేస్తున్నాం అన్నారు. ఈ కాపు కులానికి చెందిన వారిని కూడా బి.సిలుగా చేర్చాలనే డిమాండ్ ఉంది, కాబట్టి, అది కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉందా? పరిశీలనలో ఉన్న 20 కులాలు ఏఏ కులాలో చెప్పవలసినదిగా మంత్రిగారిని తమరిద్వారా కోరుతున్నాను. తరువాత తమిళనాడులో, more than 50 percent reservation ఏవిధంగా ఉందో, దానిని కూడా ఎగ్జామిన్ చేసి, ఆ విధంగానే మన రాష్ట్రంలో ఉన్న బి.సిల రిజర్వేషన్లు పెంచడానికి ప్రయత్నం చేస్తారా?

MR.CHAIRMAN: You are putting a leading question, I want supplementary not leading question.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ఆ 20 కులాల పేర్లను కూడా చెబుతాను. అవి: 1) Atirasa 2) Gajula Balija 3) Kasikapudi 4) Sarollu 5) Siddula 6) Sikhilgar 7)Vannia/Vanniar 8) Budabunjala 9) Bukka Ayyavar 10) Gotrala 11) Gouda Setti 12) Issai Vellalar 13) Jaiswal 14) Kalinga Komati 15) Kurmi 16) Sikhs 17) Sistakaranam 18) Sondi, Sundi 19) a) Valluva Pandari b) Valluva Satani c) Valluva Dasari d) Valluvan Valluva d) Nayanar 20) Varala

ఈ 20 కులాలకు సంబంధించి బి.సి క మీషన్ యొక్క ఎంక్వాయిరీ పూర్తైయ్యింది, ఇంకా ప్రభుత్వానికి రిపోర్టు రాలేదు. ప్రస్తుతం బి.సి కమీషన్ ప్రభుత్వానికి పంపించిన నివేధిక మాత్రమే, బహుశా గౌరవ సభ్యులు అన్నట్లు కాపు కులస్తులు కూడా వారి విన్నపాన్ని బి.సి కమీషన్‌కి పంపించి ఉంటారు.

శ్రీ మల్లుల లక్ష్మీనారాయణ: అధ్యక్షా, బి.సి జాబితాలో చేర్చిన 16 కులాల పేర్లు చెప్పారు. అవి ఇంతకుముందు ఎస్సీ, ఎస్టీ, ఓసిలలో ఉన్నాయా? ఆ చేర్చిన కులాలను బి.సిలలో ఏ గ్రూపులో చేర్చారు? 'ఏ' లో చేర్చారా? 'బి' లో చేర్చారా? 'సి' లో చేర్చారా? 'డి' లో చేర్చారా? తరువాత ఈ రాష్ట్రంలో బి.సిలలో ఉన్న చెట్టి బలిజి కులాన్ని, బి.సిలుగా గుర్తించబడుతుంటే, ఖమ్మం జిల్లాలోని రెవెన్యూ అధికారులు మాత్రం చెట్టి బలిజి కులస్థులకి బి.సి సర్టిఫికెట్లు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు కాబట్టి, రాష్ట్ర వ్యాపంగా ఉన్న చెట్టి బలిజి కులస్థులు, జీవనోపాధి కొరకు ఏ జిల్లాకు వెళ్లనా సరే, ఆ జిల్లాలో చెట్టి బలిజి కులస్తులకు బి.సి సర్టిఫికెట్లు ఇచ్చే ఏర్పాట్లు చేసే ప్రతిపాధన ఏమైనా ఈ ప్రభుత్వం వద్ద ఉందా? అని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్: అధ్యక్షా, ఈ కాపు కులస్తులు ఇచ్చిన రిప్రజెంటేషను that representation has been forwarded to Indian Institute of Economics కి సర్వే చేయమని పంపించడం జరిగింది.

ఉ. 10.40

తర్వాత ఖమ్మం జిల్లాలో ఉన్న శట్టి బలిజ కులస్థుల గురించి గౌరవ సభ్యులు అడిగారు. ఖమ్మం జిల్లాలో కాదు, తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణ నుంచి వచ్చిన శట్టి బలిజ కులస్థులు మాత్రమే బి.సి(బి)గా గుర్తించబడి ప్రభుత్వ బి.సి జాబితాలో ఉన్నారు. వారు ఏ జిల్లాకు మైగ్రేట్ అయినప్పటికి కూడా వారిని కూడా బి.సి(బి) గానే గుర్తించమని already we circulated to all the District Collectors, వాళ్లకు పంపించాం, ప్రతి చోటా అమలు జరుగుతోంది. దయచేసి దాని కాపీ సభ్యులకు కావాలంటే పంపిస్తాం . ఈ విధంగా చేర్చిన పదహారు కులాలను కూడా A, B category అని అడిగారు . ప్రస్తుతం నా దగ్గర దానియొక్క పూర్తి సమాచారం లేదు . గౌరవ సభ్యులకు నేను circulate చేస్తాను.

**తూర్పు గోదావరి జిల్లాలో కలప అక్రమ రవాణా**

ప్రశ్న నెం.85 (1536) కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్

గౌరవనీయులైన అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) తూర్పు గోదావరి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల నుండి కలపను అక్రమంగా రవాణా చేస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా:

ఆ) తగిన అనుమతులు లేకుండా వంట చెరకును అక్రమంగా రవాణా చేస్తున్న విషయం కూడా వాస్తవమేనా:

ఇ) అయితే, ఈ అక్రమ రవాణాను అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

**అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి (శత్రుచర్ల విజయరామరాజు)**

అ) అవునండీ. తూర్పు గోదావరి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల నుండి కలప దొంగ రవాణాకు సంబంధించిన చెదురుమదురు సంఘటనలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయి. 1967, ఆంధ్ర ప్రదేశ్ అటవీ చట్టంలోని నిబంధనలు, ఆ చట్టం క్రింద చేసిన నియమావళి క్రింద అట్టి అన్ని కేసులలోనూ సత్వర చర్య చేపట్టడమయింది.

ఆ) పర్మిట్ లేకుండా వంట చెరకును అక్రమగా రవాణా చేస్తున్న కొన్ని సంఘటనలను కనుగొని, 1967, ఆంధ్ర ప్రదేశ్ అటవీ చట్టంలోని నిబంధనలు, ఆ చట్టం క్రింద చేసిన నియమావళి క్రింద చర్య తీసుకోవడమయింది.

ఇ) i) ఏజెన్సీ ప్రాంతం నుండి కలప/వంట చెరకు అక్రమ రవాణాను అరికట్టేందుకు వీలుగాను, 1970, ఆంధ్రప్రదేశ్ అటవీ ఉత్పత్తుల రవాణా నియమావళిని పాటించడానికి కూడా, ఇరవైనాలుగు గంటలూ పహారా, రక్షణ కోసం రామచంద్రాపురం, ఫోల్క్‌పేట, కొత్తపల్లి, పాపంపేట, ఏలేశ్వరం, గోకవరంల వద్ద శాశ్వత చెక్‌పోస్టులను నెలకొల్పడమయింది .

ii) పై చర్యలతోపాటుగా, కీలక ప్రాంతాలలోనూ, ఇతర వ్యూహాత్మక రూట్లలోనూ గస్తీ కోసం మోబైల్ టీమ్‌లను, టాస్క్‌ఫోర్సు టీమ్‌లను ఏర్పాటు చేయడమయింది.

iii) నియమిత సమయాలలో దశల వారీగా బీట్ ఇన్‌స్పెక్షన్లను నిర్వహించి తగిన చర్య చేపట్టడమయింది.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ః అధ్యక్షా, మంత్రిగారు చెప్పినట్లుగా కేవలం చెదురు మదురు సంఘటనలే కాకుండా కలపను అక్రమ రవాణా చేసేటటువంటి కార్యక్రమం నిరంతర ప్రక్రియగా కొనసాగే పరిస్థితులు ఇప్పుడు కనబడుతున్నాయి. ముఖ్యంగా తూర్పు గోదావరి జిల్లాలోని మారేడుమిల్లి మండలంలో ఉన్నటువంటి టేక్ మరియు రోజ్‌వుడ్‌కు సంబంధించిన కలపను అక్రమంగా తరలించే కార్యక్రమంలో ఈ మధ్య కాలంలో వెలుగులోకి వచ్చిన సంఘటనలు రెండు మూడు ఉన్నాయి అధ్యక్షా. ప్రధానంగా జరుగుతున్న అంశం ఏమిటంటే ఒకటి వారు చెప్పినట్లుగా ఫోర్స్‌పేట దగ్గర చెక్‌పోస్టులు ఉన్నాయి కాని ఆ చెక్‌పోస్టులను అధికారుల కళ్లు గప్పి తీసుకు వెళ్లడం అనేది ఒకటి, రెండవది అధికారులతో కుమ్మక్కై చేసే కార్యక్రమం ఇంకొకటి ఉంది. ముఖ్యంగా మన ప్రభుత్వం వన సంరక్షణ సమితుల ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించాలనే సదుద్దేశ్యంతో ముఖ్యంగా ఎక్కడైతే డీ-ఫారెస్టేషన్ జరిగిందో, ఎక్కడైతే ఈ రకమైన అక్రమ రవాణా జరిగిందో అటువంటి ప్రాంతాలలో తిరిగి అఫారెస్టేషన్ చేసే కార్యక్రమాన్ని పెద్ద యెత్తున్న చేపడుతున్న సందర్భం ఒక ప్రక్కన ఉండగా మరొకటి ఈ రకమైన స్మగ్లింగ్ వల్ల రాను రాను అడవులు అంతరించిపోతున్న సందర్భాలు మనం చూస్తున్నాం . Satellte imaging చూసినట్లైతే గతానికి ఇప్పటికీ చాలా తేడా ఉంది. ఆ యొక్క satellte imaging లో

ఉన్నటువంటి వాస్తవాలు మనం గమనించినట్లైతే ఒకటే నేను మంత్రిగార్కి మనవి చేసేది, దీన్ని పకడ్బందీగా చేయాల్సిన అవసరం ఉంది. మరో పక్కన వన సంరక్షణ సమితులను మనం ఏవైతే ఏర్పాటు చేశామో అవి definet కాకుండా వాటికి సరైన అధికారాలు ఇచ్చి ప్రజలు ప్రభుత్వం కలిసి అడవులను పరిరక్షించుకునే కార్యక్రమాన్ని మనం బృహత్తరంగా చేపట్టకపోతే కేవలం చెక్‌పోస్టుల వల్ల అధికారుల వల్ల మాత్రమే ఈ కార్యక్రమంలో మనం కలప అక్రమ రవాణాను నివారించలేం. ప్రజలను ఇందులో ఇన్‌వాల్వ్ చేసే కార్యక్రమాన్ని కూడా భారీ యెత్తున తీసుకోక పోయినట్లైతే మనం చాలా నష్టపోతామనే మాటను నేను మనవి చేస్తూ దీనికి పై స్థాయిలో మంచి ఉన్నప్పటికి కూడా క్షేత్ర స్థాయిలోకి వచ్చేసరికి అవన్నీ సరిగా అమలు చేసేందుకు మరింతగా కృషి చేయవలసిందిగా మంత్రిగారిని మీ ద్వారా కోరుకుంటున్నాను .

శ్రీ పి. నరసింహారెడ్డిః అధ్యక్షా, కడప జిల్లాలో ఎర్ర చందనం బాగా స్మగ్లింగ్ చేస్తున్నారు. దాని మీద చాలా కేసులు పెట్టారు. అదే విధంగా నెల్లూరు జిల్లాలో కూడా ఎర్ర చందనం స్మగ్లింగ్ చేస్తున్నారు . అయితే కడప జిల్లాలో పి.డి యాక్ట్ క్రింద తీసుకోవాలని చాలా రోజుల నుంచి పేపర్లలో వేస్తున్నారు . ఎవరైతే ఈ యొక్క చందనాన్ని అక్రమ రవాణా చేస్తున్నారో వాళ్ల మీద ఏమైనా యాక్షన్ తీసుకుంటారా? యాక్షన్ తీసుకుంటే ఎప్పటిలోగా తీసుకుంటారు ?

శ్రీ శత్రుచర్ల విజయరామరాజుః అధ్యక్షా, గౌరవ సభ్యులు దుర్గేష్ ప్రసాద్‌గారు ప్రశ్నకంటే సూచనలు అన్నీ మిక్స్ చేశారు . ఒకటి ఏమిటంటే వారు చెప్పినవాటికన్నింటికి నేను సమాధానం ఇస్తాను . స్యాటిలైట్ ఇమేజ్‌ల వల్ల రీసెంటు పిక్చర్స్ తెలుసుకుంటే ఆంధ్ర ప్రదేశ్‌లో అడవి అనేది బాగా విస్తరించింది . దానికి బాగా ఇమేజ్ ఉంది . అది మనం ఇచ్చింది కాదు సెంట్రల్ జియోగ్రాఫికల్ వారు ఇచ్చింది .

ఇక కలప దొంగ రవాణా అప్పుడప్పుడు జరుగుతోంది. వాటిని అరికట్టడానికి కూడా సత్వర చర్యలు తీసుకుంటున్నాం we have put number of check-posts also. అవసరమనుకుంటే ఇంకా చెక్ పోస్టులను మేం ఏర్పాటు చేస్తాం. ఇప్పటి వరకు ఈ యొక్క టేబుల్ చూస్తే దాదాపు రూ. 86,24,578 విలువైనటువంటి 472.4 క్యూబిక్ మీటర్సు కలపను కొంత అన్ డిటెక్టెడ్, కొంత O.R కేసులు పెట్టి మేము వాటిని తీసుకోవడం కూడా జరిగింది, నంబర్ ఆఫ్ వెహికిల్స్ కూడా మేం సీజ్ చేశాం. అలాగే ఎర్ర చందనానికి సంబంధించి చాలా చర్యలు కూడా మేం తీసుకుంటున్నాం, దీని తాలూకు వివరాలు నా దగ్గర లేవు కాని మేం అక్కడ కూడా చాలా చెక్ పోస్టులు పెట్టాం, వాచ్ టవర్స్ పెట్టాం, వాకీ టాకీలు ఇచ్చాం, మా రాజశేఖర్‌రెడ్డి గారి ప్రభుత్వం వచ్చినప్పుడు 800 పోస్టులు వేకెన్సీలు ఉంటే మేము already 500 postst fill-up చేశాం. ఇంకా అవసరమైన దగ్గర పోలీసు ఫోర్సు తాలూకు అసిస్టెన్సు కూడా తీసుకుంటున్నాం. అందుచేత గౌరవ సభ్యులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదు. ఈ రాష్ట్రంలో 8,666 వన సంరక్షణ సమితులు ఉన్నాయి. అవి కూడా ఈ యొక్క ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నాయి కనుక ఈ అటవీ సంపద అనేది తగ్గే ప్రశ్న రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వంలో జరగదని నేను ఈ సభకు తెలియజేస్తున్నాను.

**ప్రభుత్వబాలికల వసతి గృహాలలోని కార్మికులకు పారితోషికం**

ప్రశ్న నెం.86(1608) సర్వశ్రీ దాచూరి రామిరెడ్డి, బాలసుబ్రమణ్యం విటపు, ఎం.వి.ఎస్.శర్మ, డా. కె.నాగేశ్వర్.

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) చాలా కాలం నుండి ప్రభుత్వ బాలికల హాస్టళ్లలో ఏకీకృత వేతనంపై కూలీలుగా వ్యక్తులను నియమించిన విషయం వాస్తవమేనాః

ఆ) చిత్తూరు జిల్లాలో ముఖ్యంగా శ్రీకాళహస్తి హాస్టలులోని వారికి కనీస వేతనాలకన్నా చాలా తక్కువ పారితోషికాన్ని చెల్లిస్తున్న విషయం కూడా వాస్తవమేనా:

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ )**

అ) లేదండీ

అయితే, ఇద్దరు అంటే, పి.జయమ్మ, పి.సుగుణమ్మ అనేవారు వరుసగా నెలకు రూ.250/- లు, నెలకు రూ. 200/-ల చొప్పున తిరుపతి వద్ద గల బాలల యాచకుల సదనంలో నెలవారీ వేతనంపై పని చేస్తున్నారు .

ఆ) ఈ ఇద్దరు పనివారలలో శ్రీమతి పి.సుగుణమ్మ డెప్యూటేషన్‌పై శ్రీకాళహస్తిలోని ప్రభుత్వ బాలికల హాస్టలులో మహిళా వాచ్‌ఉమెన్‌గా పని చేస్తున్నది . ఆమెకు వేతనంగా నెలకు రూ. 200/- లను చెల్లించమవుతుంది .

ఇ) 3.7.2008 తేదీగల ఆర్థిక (పి.సి. II) శాఖ జి.ఓ.ఎం .ఎస్.నెం . 179 ను అనుసరించి వేతనాలను మంజూరు చేయాలని 1.9.2008 తేదీన చిత్తూరులోని డిప్యూటీ డైరెక్టరు (సాంఘిక సంక్షేమ) కు ఆదేశాలను జారీ చేయడమయింది .

శ్రీ దాచూరి రామిరెడ్డిః అధ్యక్షా, మంత్రిగారి సమాధానమే కొంచెం విచిత్రంగా ఉంది . సమాధానంలో లేదండీ అన్నారు మళ్లీ నెలకు రూ. 250/-, రూ. 200/- లతో ఇద్దరు పని చేస్తున్నారన్నారు . అంటే రోజుకు ఎన్ని రూపాయలలో వాళ్లు పని చేస్తున్నారు అనేది లెక్క వేసుకోవచ్చు . మినిమమ్ వేజ్ యాక్ట్ క్రింద కనీసం రోజుకు రూ. 80/- ఉండాలి . అంతే కాకుండా ఇంకా విచిత్రమైన విషయం ఏమిటంటే పి.సుగుణమ్మ అనే ఆమె 2001 సంవత్సరంలో రూ. 250/- తో అపాయింట్ చేశారు అధ్యక్షా . ఆమె నాకు ఈ జీతం చాలదు అందువల్ల నా జీతం పెంచండి అని అడిగితే 2004 సంవత్సరంలో రూ. 250/- నుంచి రూ. 200/- లకు తగ్గించారు . ఇప్పటికి కూడా రూ. 200/- లే ఇస్తున్నారు . ఆమె కోర్టుకు వెళితే మినిమం వేజ్ యాక్ట్ అమలు జరుపమని చెబితే ఈరోజు మేం ప్రశ్న వేసిన తర్వాత 1.9.2008 నుంచి దాన్ని అమలు జరుపమని చెప్పారు . మన ఫైనాన్స్ డిపార్టుమెంటు వారు 2006 లోనే ఒక జి.ఓ ను ఇచ్చారు . అది మంత్రి గారి దృష్టిలో ఉందో లేదో నాకు తెలియదు కాని దాంట్లో క్యాజువల్ లేబర్‌కు రూ. 50/-, కన్సాలిడేటెడ్ వాళ్లకు రూ. 1250/- , పార్ట్ టైం కంటింజెన్సీకి రూ. 780/- ఇవ్వమని 2006 లో ఫైనాన్స్ డిపార్టుమెంటు వారు ఒక ఉత్తర్వు కూడా ఇచ్చారు . మరి దాని ప్రకారం ఇచ్చినా కూడా వారికి జీతం ఎప్పుడో పెంచి ఉండాల్సి ఉండింది . ఇది బహుశా ఆ జిల్లాలోనే ఉందో లేక మేం అడుగలేదు కనుక ఉందో కాని తక్కిన జిల్లాల గురించి వారు చెప్పాలి. కాబట్టి ఇప్పుడైనా మెమో ప్రకారం పెంచమన్నారు, ఎంత పెంచమని దాంట్లో వ్రాశారో అది చెప్పలేదు కేవలం 3.7. 2008 జి. వో. ప్రకారం పెంచమన్నారు . ఆ జి.ఓ ప్రకారం ఎంత పెంచమన్నారు? అసలు మినిమమ్ వేజ్ యాక్ట్ అనే స్పృహ మీ డిపార్టుమెంటులో ఉందా లేదా అనేది చెప్పాలని కోరుకుంటున్నాను.

ఉ. 10.50

శ్రీ విటపు బాలసుబ్రమణ్యం: అధ్యక్షా, ఇదే విధంగా రాష్ట్రంలో సాంఘీక సంక్షేమ శాఖ నిర్వహిస్తున్న హాస్టళ్లలో బాలికల వసతి గృహాల్లో వాచ్‌మెన్‌లు ఎక్కువ మంది రిటైర్ కావడం జరిగింది. ఆ రిటైర్ అయిన వారి ఖాళీలు పూరించక పోవడం వల్ల, స్థానికంగా నెలకు రూ. 300/-, 400/-ల జీతానికి ఎవరంటే వారిని నియమించుకోవడం జరుగుతోంది. దీని వల్ల చాలా క్రొత్త సమస్యలు కూడా ఉత్పన్నమౌతున్నాయి. అట్లాగే కుక్, హెల్పర్ ల పోస్టులు కూడా రిటైర్‌మెంట్ అయిన ఖాళీల్లో పూరించడం లేదు. అందువల్ల తాత్కాలికంగా ఎవరంటే వారిని నియమంచుకొని, వాళ్లకు కూడా రెండు, రెండు వందల యాభై రూపాయల జీతం ఇస్తూ, కాలం గడపడం జరుగుతోంది. వసతి గృహాల్లో వండే భోజనం తింటూ వారు పనిచేయాల్సి వస్తుంది. దీనిపై సమగ్రంగా విచారించి, వసతి గృహాల్లో అవసరమైన కుక్, హెల్పర్, వాచ్‌మెన్‌లు, ఈ ముగ్గరికి సంబంధించి ఒక స్పష్టమైన విధానాన్ని ప్రకటించాల్సిందిగా గౌరవ మంత్రి గారిని మీ ద్వారా నేను కోరుతున్నాను.

శ్రీ యం.వి.యస్. శర్మ: అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని నేను అడుగుతున్నది ఏమిటంటే ప్రశ్న (అ) కు సంబంధించి "చాలా కాలం నుండి ప్రభుత్వ బాలికల హాస్టళ్లలో ఏకీకృత వేతనంపై కూలీలుగా వ్యక్తులను నియమించిన విషయం వాస్తవమేనా"? అన్న ప్రశ్నకు, గౌరవ మంత్రి గారు సమాధానం "లేదండి" అన్నారు, మరియు వారు ఇద్దరి పేర్లను, పి.జయమ్మ, పి.సుగుణమ్మ పేర్లను మాత్రమే సంభోదించారు. అంటే రాష్ట్రం మొత్తానికి వీరిద్దరేనా అనే అనుమానం వుంది. మొదటి ప్రశ్నకు మంత్రి గారి సమాధానం సమగ్రంగా లేదని నా అభిప్రాయం. దానిపై సమగ్రమైన సమాచారాన్ని గౌరవ మంత్రి గారి ద్వారా ఇప్పించవలిసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. ఇవాళ ఇవ్వడానికి కుదరకపోయిన పక్షంలో, మాకు లిఖిత పూర్వకంగా సమాధానాన్ని తరువాతైనా ఇప్పించాలని కోయతున్నాను. రెండవది ఏమిటంటే గౌరవ ముఖ్యమంత్రి గారు గత సమావేశాల్లో ఈ సభలోనే ఒక విషయం చెబుతూ, రాష్ట్రంలో కనీస వేతనం రోజుకు రూ.150/-లకు తక్కువ గాకుండా ఎవరికైనా జీతం ఇచ్చినట్లైతే, "it is crime" అని వారే చెప్పారు. ఇప్పుడు ఆ క్రిమినల్ పరిస్థితి అన్ని వసతి గృహాల్లోనూ వుంది. గౌరవ మంత్రి గారు ప్రభుత్వం తరఫున ఆ పరిస్థితిని నివారించడానికి, గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినటువంటి ఆ ఆదేశాలకు అనుగుణంగా వ్యవహారించడానికి సంక్షేమ శాఖ మంత్రిగా ఎటువంటి చర్యలు తీసుకుంటారో చెప్పవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పిల్లి సుబాష్ చంద్ర బోస్: అధ్యక్షా, 2001వ సంవత్సరంలో జరిగిన అపాయింట్‌మెంటే ఇరెగ్యులర్. ఏమిటంటే కార్యాలయంలో పనిచేస్తున్న సూపరింటెండెంట్ సంతకంతో నియామకపు ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. ఆ కాలంలో ఎవరూ దీనిని ఎందుకు పట్టించుకోలేదో నాకర్థం కావడం లేదు. అయినప్పటికీ కూడా, విషయం మా దృష్టికి రాగానే, దీనిపై జి.ఓ.యం.యస్.నెంబరు. 179, ఆర్థిక శాఖ, తేది. 3.7.2008న యిచ్చిన జి.ఓ. ప్రకారం క్యాజువల్ లేబర్‌కు రోజుకు రూ.80/-ల ప్రకారంగా ఇవ్వమని ఉత్తర్వులివ్వడం జరిగింది. ఆనాడు ఇరెగ్యులర్ ఉద్యోగ నియామకపు ఉత్తర్వులను అదే విధంగా ఇప్పటివరకు కూడా కొనసాగించారు. అయిననూ, ఆ విషయంలో ఉద్యోగిని తొలగించడం వంటి పనిని మా ప్రభుత్వం చేయలేదు. ఇటువంటి విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినటువంటి గౌరవ సభ్యులను ఈ సందర్భంగా నేను అభినందిస్తున్నాను. ఆ విషయంలో ఇప్పటికే ప్రభుత్వం ఉత్తర్వులివ్వడం జరిగింది. ఆర్థిక శాఖ ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం, ఇక నుండి తాత్కాలిక ఉద్యోగులకు రోజుకు రూ.80/-ల చొప్పున, రూ.2,400/- లు నెలకు జీతం

చెల్లించడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులందరికి కూడా మనవిచేస్తున్నాను, ఇక మిగిలా విషయాలు, ఎక్కడెక్కడైతే వసతి గృహాల్లో లేని కుక్స్, హెల్పర్స్, వాచ్‌మెన్‌ల విషయంలో, ఈ మధ్యనే గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఏమిటంటే, ఎక్కడెక్కడైతే వసతి గృహాలో సిబ్బంది కొరత వుందో, అక్కడ వున్నటువంటి డ్వాక్రా మహిళా స్వయం శక్తి సహాయ సంఘాలకు ఆ విధులను అప్పజెప్పేందుకు నిర్ణయమైంది. ఎవరైతే వసతి గృహాల్లో విద్యార్థులకు వంట చేసిపెట్టేందుకు ఆసక్తి చూపుతారో అటువంటి మహిళా గ్రూపులకు పనిని అప్పజెప్పడం జరుగుతోంది. గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్నటువంటి ఈ నిర్ణయం వలన, ఇది చాలా చక్కగా అమలవుతోంది. ఇదివరకైతే, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని అవలంభించడం జరిగింది. ఆ విధానం వలన ఎవరో మధ్య వర్తి ద్వారా తెలియని వ్యక్తులు రావడం, అతనికి కూడా కొంత లబ్ధి చేకూరడం, వచ్చిన వాళ్లు వాళ్ల ద్వారా పనిచేయడం వంటి విధానం సబబు కాదు, ఎవరైతే ఆసక్తి చూపి, చక్కగా పనిచేయడానికి ముందుకొస్తారో, వారికే ప్రతిఫలమంతా అందాలనే ఈ డ్వాక్రా స్వయం శక్తి సంఘాలకు ఇచ్చే విధానాన్ని మొదలుపెట్టామని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి: అధ్యక్షా, మంత్రి గారు చెప్పినటువంటి ఉత్తర్వులు రాష్ట్రంలోని అన్ని వసతి గృహాలకు వర్తిస్తుందా?

శ్రీ పిల్లి సుబాష్ చంద్ర బోస్: సార్, ఖచ్చితంగా, వసతి గృహాల్లో వున్న ఖాళీలన్నింటిలో, దరఖాస్తు చేసినటువంటి డ్వాక్రా మహిళా స్వయం శక్తి గ్రూపులకు ఇవ్వడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అందులో ఏ విధమైన సందేహం సభ్యులకు అక్కర్లేదు. అందుకు ఒక పాలసీని కూడా తీసుకురాబోతున్నాం.

శ్రీ విటపు బాలసుబ్రమణ్యం: సార్, డ్వాక్రా మహిళా గ్రూపులకు రెమ్యునరేషన్ ఇస్తారా?

శ్రీ పిల్లి సుబాష్ చంద్ర బోస్: సార్, ఖచ్చితంగా రెమ్యూనరేషన్ రోజుకు రూ.80/-ల చొప్పున, నెలకు రూ. 2,400/-ల వేతనం ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ చేరుపల్లి సీతారాములు: సార్, సిబ్బందికి జీతాలు సరిగా అందక పోవడం వలన, హాస్టళ్లకు ఇచ్చినటువంటి నిధుల్లో , విద్యార్థులకు చెందాల్సిన భోజనాల్లో , సగం సిబ్బందే భోంచేస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్: అన్ని విషయాలు మంత్రి గారు చెప్పడం జరిగింది. దయచేసి కూర్చొండి శ్రీ చేరుపల్లి సీతారాములు గారు.

Question No. 87 (1666) Smt. Revu Rathna Kumari is not present. It is deemed to have been answered.

**AMENITIES FOR SOCIAL WELFARE HOSTELS**

Q No. 87 (1666) Smt. Revu Ratna Kumari,

Will the Minister for Social Welfare be pleased to state:

a) whether it is a fact that the students from Primary to Post-Graduate Classes in the Social Welfare Hostels are sleeping on the floor?

b) if so, whether there is any proposal to provide cots for them?

c) the time by which it will be provided; and

d) whether any budgetary provision has been made for this purpose?

MINISTER FOR SOCIAL WELFARE (SRI PILLI SUBASH CHANDRA BOSE).

a) Yes Sir,

b) At present there is no such proposal.

c) Does not arise.

d) No Sir.

* * *

Q.No.88 (1891)

MR. CHAIRMAN: Question No. 88 (1891), the Question is withdrawn by the Member.

Question No. 88 (1682) by Sri Ponguleti Sudhakar Reddy garu regarding reimbursement fee to B.C. students.

**బి.సి. విద్యార్థులకు ఫీజు రీ ఇంబర్స్ మెంట్**

ప్రశ్న నెంబరు. 89 (1682) శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి,

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని బి.సి. విద్యార్థులకు ప్రభుత్వం ఫీజును రీ ఇంబర్స్ చేయాలని ఉద్దేశిస్తున్న మాట నిజమేనా?

ఆ) అయితే, ప్రయోజనం పొందే విద్యార్థుల సంఖ్య ఎంత?

ఇ) కేటాయించిన మొత్తమెంత?

ఈ) బి.సి. విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకున్న సమగ్ర చర్యలు ఏమిటి?

వెనుకబడిన తరగతుల శాఖ సంక్షేమ మంత్రి గారి తరఫున సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి గారి సమాధానం (శ్రీ పిల్లి సుబాష్ చంద్ర బోస్)

అ) అవునండి.

ఆ) 2008-09 సంవత్సరం నుండి అర్హులైన వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు సాచ్చురేషన్ ప్రాతిపదికన పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పుల మంజూరు, బోధనా రుసుము, ప్రత్యేక రుసుమును రీఇంబర్స్ చేయడానికి ప్రభుత్వం అంగీకరించింది. అందుచేత, అడ్మిషన్లు పూర్తయిన తరువాత, దరఖాస్తులు అందిన మీదట ప్రయోజనం పొందే బి.సి. విద్యార్థుల సంఖ్య తెలుస్తుంది.

ఇ) 2008-09 సంవత్సరానికి బోధనారుసుము రీఇంబర్స్‌మెంట్ నిమిత్తం రూ. 16,140.00 లక్షల మొత్తాన్ని సమకూర్చడమయింది.

ఈ) 2008-09 సంవత్సరం నుండి అర్హులైన బి.సి. విద్యార్థులకు సాచ్యురేషన్ ప్రాతిపదికన పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పుల మంజూరు, బోధనా రుసుము, ప్రత్యేక రుసుము రీఇంబర్స్‌మెంట్ చేస్తూ ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది. దరిమిలా, బి.సి. విద్యార్థులకు స్కాలర్‌షిప్పుల మంజూరు, ఇతర విద్యాపరమైన ప్రయోజనాల కోసం రూ. 1.00 లక్ష వరకు ఆదాయ గరిష్ట పరిమితిని కూడా ప్రభుత్వం పెంచింది.

* * *

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, సంక్షేమ ముఖ్యమంత్రిగా డా.వైఎస్. రాజశేఖరరెడ్డి గారు రాష్ట్రంలో దరిదాపు పది లక్షల మంది బి.సి. విద్యార్థులకు లాభం చేకూర్చే ఈ కార్యక్రమం చేయడం ముదావహం. (సభలో చప్పట్లు) ఈ సభ ద్వారా వారికి అభినందనలు చెబుతూ, రెండు, మూడు సప్లిమెంటరీస్ మంత్రి గారి దృష్టికి తీసుకు వచ్చేదేమిటంటే, అర్బన్ ఏరియాలో చదువుకునే బి.సి. విద్యార్థులు చాలా సంతోషంగా, ఇంటర్‌నెట్ సౌకర్యం వున్నదగ్గర ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ సౌకర్యాన్ని పొందుతున్నారు. అదే విధంగా రూరల్ ఏరియాలో వారి కొరకు ఏమి చర్యలు తీసుకుంటున్నారు? వీరికి ఫీజు రీఇంబర్స్‌మెంట్ సౌకర్యం చేసుకోవడంలో కొంత ఇంటర్‌నెట్ సౌకర్యం లేని దగ్గర, వాళ్లకు ఇబ్బందులు వున్నచోట ప్రభుత్వం తగు చర్యలు ఏ విధంగా తీసుకుంటుది అనేది మొదటిది తరువాత రెండవది, నిన్నో, మొన్నో 'సాక్షి' దినపత్రికలో వచ్చిన ఒక కథనం ప్రకారం, గౌరవ ముఖ్యమంత్రి ఇప్పటికే, రెండవ త్రైమాసిక బడ్జెట్ నిధుల విషయంలో ఉత్తర్వులు ఇచ్చారు. కొన్ని నిబంధనల మేరకు వసతి గృహాలకు నిధులు చేరే విషయంలో కొంత వ్యవధి వచ్చింది. అందునిమిత్తమై, దరిదాపు రూ. 150.00 కోట్లు విడుదలకు గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశాలిచ్చినందుకు సభ తరఫున సంతోషాన్ని వ్యక్త పరుస్తున్నాను. దాని మీద తగు చర్యలు తీసుకోవాలి ఎందుకంటే ప్రభుత్వం లక్ష్యం విద్యార్థుల సంక్షేమం కాబట్టి, Economically Backward Classes (EBC)లో రిలేటెడ్ స్టూడెంట్స్ వున్నారు. అగ్రవర్ణాల్లో కూడా పేదవాళ్లు కూలీ పని చేసుకుంటున్న పరిస్థితి వుంది కాబట్టి, వారి సౌకర్యార్థం, రాష్ట్రప్రభుత్వం అగ్రవర్ణాల్లో వుండి ఆర్థికంగా వెనుకబడినటువంటి విద్యార్థుల సౌకర్యార్థం ఇచ్చింది ఎప్పటి నుండి ప్రభుత్వం అమలు చేస్తుందనేది చెప్పవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. ఏది ఏమైనా, భారత దేశ చరిత్రలో, ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం చాలా ఉపయోగకరంగా వుంది. గత ప్రభుత్వ కాలంలో, సంక్షేమ శాఖలో వంద కోట్ల రూపాయల స్కాం జరిగిన చరిత్రను కూడా మనం చూశాం. ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నాం. కానీ, ఈరోజున ఏ యూనివర్శిటీ క్యాంపస్‌కు వెళ్లినా, విద్యార్థులు గౌరవ ముఖ్యమంత్రి గారిని దేవుడిగా పొగుడుతున్నారు. ఈరోజు విద్యార్థి లోకం అంతా కూడా కోడై కూస్తుంది. ఒక సంక్షేమ ముఖ్యమంత్రిగా వారు నిజమైన సామాజిక న్యాయానికి ఉపయోగపడుతున్న నేపథ్యంలో, మరొకసారి వారికి అభినందనలు తెలియజేస్తూ, నేనిచ్చిన రెండు, మూడు సంప్లిమెంటరీస్‌కు గౌరవ మంత్రివర్యుల నుండి సమాధానం మీ ద్వారా వస్తుందని ఆశిస్తున్నాను.

ఉ. 11. 00

శ్రీ పి. సుభాష్‌చంద్రబోస్ : బిసి విద్యార్థులందరికీ ముఖ్యమంత్రిగారు ఒక వరం ఇచ్చారు. I also hail from the Backward Class Community. మా కోరికను ఇంత గొప్పగా తీర్చిన గౌరవ ముఖ్యమంత్రిగారికి ఈ సభ ద్వారా ధన్యవాదాలు తెలిపే సదవకాశం కల్పించినందుకు గౌరవ సభ్యులు శ్రీ సుధాకర్‌రెడ్డిగారికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారి ప్రగాఢమైనటువంటి కోరికే ఈ శాట్యురేషన్. స్కాలర్‌షిప్స్ విషయంలో మిడిల్‌మెన్ ఉండకూడదనేది మా ఉద్దేశం. కాలేజి అడ్మినిస్ట్రేషన్‌గానీ, మేనేజిమెంటుకు గానీ ఏ ఒక్కరికీ ఇందులో సంబంధం ఉండకూడదు. ప్రభుత్వం ఇచ్చే సహాయం డైరెక్ట్‌గా విద్యార్థికి చేరాలని 'ఆన్‌లైన్' సిస్టమ్‌ను ఇంట్రడ్యూస్ చేశాము. ఆ మధ్య సాఫ్ట్‌వేర్ డిస్ట్రబెన్స్‌వల్ల కొంత జాప్యం జరిగిన మాట వాస్తవము. గ్రామీణ ప్రాంతాలలో చాలా వరకు సాఫ్ట్‌వేర్‌ను వినియోగించుకుంటున్నారు. ఈ సంవత్సరం రెన్యూవల్ స్కాలర్‌షిప్ హోల్డర్స్‌కు అవసరమైతే పాత పద్ధతిలోనే చేయాలని, ఫ్రెషర్స్‌కు మాత్రం సాఫ్ట్‌వేర్ ద్వారా అలా చేస్తే కొంత లోడ్ తగ్గుతుందనే ఆలోచన చేయడం జరుగుతోంది. ఇవి ప్రతివారికి చెందాలనే ఆలోచనతో ఈప్రభుత్వం ఉన్నది, ఇందులో ఏ విధమైన సందేహం లేదు. ఇక గౌరవ సభ్యులు అడిగిన మూడవ ప్రశ్న – అగ్రవర్ణాలలో ఉన్న పేద విద్యార్థులకు ఫీజు రీఇంబర్స్ చేయడం విషయానికి వస్తే, అది గౌరవ ముఖ్యమంత్రిగారి వద్ద పరిశీలనలో ఉంది. త్వరలో దానిపై ఒక నిర్ణయం తీసుకోవలసి ఉన్నది. బీసీ విద్యార్థుల విషయంలో ఏ విద్యార్థి నుండి కంప్లైంట్ వచ్చినా దానిమీద వెంటనే కలెక్టరుతో మాట్లాడి ఏ కళాశాల అయితే ప్రభుత్వ ఉత్తర్వులను అనుమతించదో వారిమీద వెంటనే తగిన చర్య తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా గౌరవ సభ్యులందరికీ మనవి చేస్తున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, నేను మీ ద్వారా మంత్రిగారికి ఒక చిన్న ప్రశ్న అడగదల్చుకున్నాను. నేను బీసీ కమిటీలో మెంబరును కాబట్టి జీవో 18 విడుదల చెయ్యకముందు ఎస్.కె. యూనివర్శిటీలో బీసీ విద్యార్థులనుండి ఫీజలు వసూలు చేశారు. మరి వాటిని రీఫండ్ చేసే అవకాశమిచ్చారా?

శ్రీ బి. మోహనరెడ్డి : అధ్యక్షా, ఇటువంటి సౌకర్యాలను ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు కూడా వర్తింపచేయడానికి ఏమైనా ఉత్తర్వులు జారీ చేశారా? అని తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

MR. CHAIRMAN : It is under examination అని చెప్పారు కదా.

శ్రీ పి. సుభాష్‌చంద్రబోస్ : గౌరవ సుబ్బారెడ్డి గారు చెప్పినట్లు వాళ్లందరికీ రీఫండ్ చేసే ఏర్పాట్లు చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. అగ్రవర్ణాలలో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకొరకు ఇప్పటికే ఈ సంవత్సరం బడ్జెట్‌లో రు. 30 కోట్లు విడుదల చేయడం జరిగింది.

శ్రీ పాతూరి సుధాకర్‌రెడ్డి : ముఖ్యమంత్రిగారి ఆదేశాలకు అనుగుణంగా శాట్యురేటెడ్‌గా స్కాలర్‌షిప్స్ ఇస్తున్నామని గౌరవ మంత్రిగారు చెప్పారు. కానీ మాకు తెలిసిన సమాచారం మేరకు ఉన్నత పాఠశాలలో ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ అనేటువంటివి ఎస్సీలకు, ఎస్టీలకు, బీసీలకు చెల్లించబడడం లేదు. ప్రత్యేకంగా మా రంగారెడ్డి జిల్లాలో గత సంవత్సరం నుండి ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్స్ వీరికి చెల్లించే అవకాశం ఉన్నదా? లేదా? అనేది స్పష్టపరచవలసిందిగా కోరుతున్నారు.

Sri P.Subhash Chandra Bose : The proposal is under consideration of the Government Sir.

**ఐ. ఐ. ఐ. టి. ఫౌండేషన్ సీట్ల భర్తీ**

ప్రశ్న నెం . 90(1712)

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు,

గౌరవనీయులైన ఇన్ఫర్మేషన్ టెక్నాలజి, కమ్యూనికేషన్ల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) ఐఐఐటి ఫౌండేషన్ కోర్సులోని సీట్లను 10 వ తరగతి మెరిట్ విద్యార్థులతో భర్తీ చేసిన విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, సీట్లను భర్తీ చేసేందుకు అనుసరిస్తున్న మార్గదర్శకాలేమిటి ;

ఇ) అందుకోసం రూల్ ఆఫ్ రిజర్వేషనును అమలు చేయడమవుతుందా ;

ఈ)అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన ఇన్ఫర్మేషన్ టెక్నాలజి, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి : (శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి )

అ)అవునండీ.

ఆ) ఐఐఐటిల కోసం అడ్మిషన్లకు సంబంధించిన ప్రమాణాలను సభాసమక్షంలో ఉంచడమయింది.

**(అనుబంధం)**

ఇ ) అవునండీ.

ఈ) ఎస్‌సి – 15 శాతం, ఎస్‌టి -6 శాతం, బిసి –ఎ – 7 శాతం, బిసి –బి– 10 శాతం, బిసి - సి -1 శాతం, బిసి –డి – 7 శాతం, బిసి - ఇ – 4 శాతం, వికలాంగులు -3 శాతం. అంతేకాకుండా ప్రతి కేటగిరిలో మహిళల కోసం 33 శాతం సీట్లను రిజర్వు చేయడమయింది.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : గౌరవ ముఖ్యమంత్రిగారు పేదవాడికి వైద్య సదుపాయాలను 'ఆరోగ్యశ్రీ' పథకం ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చారు. అదే విధంగా పేద గ్రామీణ విద్యార్థులకు అందుబాటులో లేని టెక్నికల్ విద్యను ఐఐఐటిల ద్వారా తీసుకువచ్చారు. ఇది "Grading on Curve" ద్వారా సీట్లను నింపడమనే విధానం విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఇంకా అవగాహనకు రాలేదు. అందుకని అన్ని ఉన్నతపాఠశాలలకు ఈ విధానంపై అవగాహన కల్పిచడం కోసం ఒక బుక్‌లెటను పంపించవలసిందిగా కోరుకుంటూ రిజర్వేషన్ కోటాలో ఎన్‌సిసి, స్పోర్ట్సుకు గానీ, ఎక్స్‌సర్వీస్‌మెన్‌కు గానీ రిజర్వేషన్ కల్పించలేదు.

అంతేకాకుండా రూరల్ ఏరియాలకు, అర్బన్ ఏరియాలకు స్పష్టమైన తేడా ఉండడం లేదు. ఎందుకంటే మేజర్ పంచాయితీలలో ప్రైవేటు పాఠశాలలోని విద్యార్థులకు ఎక్కువ సీట్లు రావడం, అక్కడ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు తక్కువ సీట్లు రావడం జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లోని పేదవిద్యార్థులకు ఐఐఐటిలనేవి ముఖ్యమంత్రిగారు ఇచ్చిన సదవకాశం. దీన్ని సరైన విధంగా మనం ఉపయోగించుకోగలగాలి. ఈ రోజు ఆర్‌టిసిలో, రైల్వేలలో అన్నింటిలో వాళ్ల వాళ్ల పిల్లలకు రిజర్వేషన్ ఉంది. కానీ ఉపాధ్యాయ వర్గాలలోని పిల్లలకు మాత్రం ఐఐఐటిలలో రిజర్వేషన్ లేదు. కాబట్టి ఉపాధ్యాయ వర్గాలలోని పిల్లలకు కూడా ఐఐఐటిలలో రిజర్వేషన్ కల్పించవలసిందిగా కోరుకుంటున్నాము.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, హరిజన పిల్లలు వెళ్లినప్పుడు మెస్ ఛార్జీలకు గాను రు.25వేలఇస్తేనే గానీ చేర్చుకోమని చెబుతున్నారు. వాటికి రీఇంబర్స్‌మెంట్ ఇవ్వడం లేదు కాబట్టి దానిని తొలగించే ప్రయత్నం చేయమని కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు బ్రహ్మాండమైన ఆలోచనచేసి గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులకు ఐఐఐటి పెట్టడం జరిగింది. అయితే ఆయా జిల్లాలలో మంచి ర్యాంకు వచ్చిన విద్యార్థి చేరకుంటే రెండవ విద్యార్థికి అవకాశం ఇవ్వడంలో తప్పులేదు కదా. ఆవిధంగా ఇవ్వడానికి రూలు సవరించవలసిందిగా కోరుతున్నాను. మిత్రులు చెప్పినట్లుగా ఉపాధ్యాయుల పిల్లలకు ఎందులోనూ రిజర్వేషన్ లేదు. ఆర్‌టిసిలో పనిచేసే ఉద్యోగుల పిల్లలకు ఆ సంస్థలో రిజర్వేషన్ ఉంటుంది. అలాగే ప్రతి సంస్థలోనూ ఉంది. అదే విధంగా ఉపాధ్యాయుల పిల్లలకుకూడా విద్యాసంస్థలలో కొంత కోటా ఇస్తే రాజశేఖరరెడ్డిగారు చరిత్రలో నిలిచిపోతారు.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, రిజర్వేషన్ గ్రేడింగ్ ఆన్ ది కర్వ్ అనేది ఇన్ఫర్మేషన్ క్రింది స్థాయికి చేరడం లేదు.

ఉ. 11.10

కాలేజిలు స్టార్టు చేశారు మరి లెక్చరర్సుకు మెంటర్సు అనే పదం పెట్టారు, అవి పూర్తి అయినవా? లేదా? ఒక విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి వెళ్లాల్సిన అవసరం వుంది . ప్రఖ్యాతిగాంచినటువంటి బాసర పైన కిలో మీటరు దూరంలో ఒక ఆల్క్‌హాల్ ఫ్యాక్టరీ పెట్టినారు. బిసి కమిటి తరుపున రాత్రి 7 గంటలకు వెళ్లినప్పుడు మేము పరిశీలించడం జరిగింది. ఆ ప్రాంతమంతా విపరీతంగా దుర్గంధంతో వుంది. మహారాష్ట్ర సరిహద్దులో ఉన్నప్పటికి కూడా మన రాష్ట్ర ప్రజాప్రతినిధులు కొంతమంది దానిని పెట్టినారని అక్కడ సమాచారం ఇచ్చారు. అక్కడ పిల్లలు చాలా బాధపడుతున్నారు. అక్కడ మెంటర్సు, అందరు చెప్పారు. గోదావరి జలాలతో కలుస్తావుంది. మహారాష్ట్ర ప్రభుత్వం సహాయం తీసుకొని అక్కడ చర్య తీసుకోవాలని, పిల్లలయొక్క ఆరోగ్యాన్ని కాపాడేటటువంటి ఆలోచన చేయాలని కోరుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్య: అధ్యక్షా, కరవ్ గురించి చాలా అపోహలు ఉన్నాయి. ఎందుకంటే గ్రేడింగ్ చాలా మోడ్రన్ టెక్నిక్ అది. చాలామంది అర్థం కాకపోవడంవల్ల అపోహలకు కారణం అవుతుంది. దాని పైన మీరు కరపత్రం తీస్తే చాలా బాగుంటుంది అలాంటి అభిప్రాయం మీకు ఏమైనా వుందా?

శ్రీ సి.సీతారాములు:అధ్యక్షా, ఈ ట్రిబుల్ ఐటికి సంబంధించి ప్రారభంలో ఫ్రీ అని ప్రచారం జరిగింది. ఇప్పుడు మొదటి నెల 23, 160 రూపాయలు వసూలుచేస్తున్నారు. మేము అనేది అసలు ఫ్రీ అవకాశం వుందా? లేదా? వుంటే ఫీజ్ యొక్క సిస్టమ్ ఏమిటి? ఎస్.సి., ఎస్.టి. బి.సి.లకు సంబంధించిన ఫీజ్ ఏమైనది. దాని విధి విధానాలు తెలియచేస్తే కన్‌ఫ్యూజన్ వుండదు, లేకపోతే కన్‌ఫ్యూజన్ ఉన్నది. సాధారణమైనటువంటి గ్రామీణ పేదలు ప్రారంభంలోనే 23 వేల రూపాయలు కట్టి జాయిన్ కావడం అనేది చాలా కష్టం . మంచి అవకాశం ఫీజ్ కూడా లేకుండా వుంటే బాగుంటుంది తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఆర్. దామోదరరెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినట్లు ఈ ట్రిబుల్ ఐటి అడ్మిషన్సు అయితే గ్రేడింగ్ ఆన్ కరవ్ విధానాన్ని మేము అమలుపరుస్తున్నాము. ఎస్ఎస్‌సి బోర్డులో మెరిట్ వచ్చిన ప్రతియొక్క విద్యార్థికి గ్రేడింగ్ ఆన్ కరవ్ పద్ధతి ద్వారా వాళ్లకు ఇన్విటేషన్‌తోబాటు అప్లికేషన్, ప్రాస్పెక్టస్ పంపిస్తాము. ప్రాస్పెక్టస్‌లో గ్రేడింగ్ ఏ విధంగా మనం చేస్తాము దానితోబాటు పూర్తి వివరాలు వుంటాయి. గౌరవ సభ్యులు చెప్పినట్లు కరపత్రం కంటే ఎక్కువ ప్రాస్పెక్టులో ఉన్నాయి. అన్ని సబ్జెక్ట్సులో, ఒకే సబ్జక్టు కాకుండా మొత్తం మార్కులు కాకుండా గ్రేడింగ్ ఆన్ కరవ్ విధానంలోనే సెలక్టు చేస్తున్నాము. అది ఆల్‌రెడి ప్రాస్పెక్టస్ ద్వారా విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు తెలియపర్చినాము. ఇదివరకు చట్టాన్ని చేసుకొనేటప్పుడు 100కి నూరు శాతం గ్రామీణ ప్రాంతాలలో చదువుకున్న విద్యార్థులకు ఇవ్వాలని అనుకున్నాము. దాని తరువాత కాంపిటీషన్ ఉండాలనే ఆలోచనతో మన రాష్ట్రంలో 85 శాతం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 15 శాతం ఓపెన్ కాంపిటేషన్‌లో సెలక్టు చేయడం జరిగింది. ప్రతి ఇన్‌స్ట్యూషన్‌లో 2వేల మందిని తీసుకుంటారు. రాష్ట్రంలో 3 ఇన్‌స్ట్యూషన్సులో 6 వేల మందిని తీసుకుంటారు. అందులో 5,100 మందిని గ్రామీణ ప్రాంతంలో చదువుకున్న విద్యార్థులు, 900 మందిని ఈ విధంగా తీసుకుంటారు. జాతీయ స్థాయిలో భిన్నత్వం కొరకు రెండు వేలకుఅదనంగా ప్రతి ఇన్‌స్ట్యూషన్‌లో 100 మంది విద్యార్థులను తీసుకుంటాము. దీంట్లో అడ్మిషన్సు గ్రేడింగ్ ఆన్‌ద కరవ్ బేసెస్‌లో తీసుకుంటాము. అది 15 శాతంలో కూడా అదే వుంటుంది. నేషన్‌వైడ్ మనం తీసుకుంటున్న 300 మంది అభ్యర్థులను తీసుకొనే వాటికి అది సిబిఎస్ఇ సిలబస్, ఐసిఎస్ సిలబస్ ద్వారా తీసుకోవడం జరుగుతుంది. ఇది 6 సంవత్సరాల కోర్సు, మొదటి 2 సంవత్సరాలు 6 వేల రూపాయలు చొప్పున ఫీజ్. అదే విధంగా బోర్డింగ్ అండ్ లాడ్జింగ్ కలిపి 30 వేల రూపాయలు అవుతున్నాయి. అయితే ఎస్.సి.,ఎస్.టి.,బి.సి., విద్యార్థులకు ఫీజ్ పూర్తిగా మాఫీ అవుతుంది. అదే విధంగా ఈ బోర్డింగ్ అండ్ లాడ్జింగ్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే హాస్టల్ మెస్‌చార్జీస్ మినహాయించి మిగిలినది విద్యార్థులు కట్టుకోవలసిన అవసరం వున్నది. విద్యార్థి కట్టుకోలేని పరిస్థితులలో ఎస్.బి.హెచ్. ద్వారా వారికి రుణ సదుపాయం కూడా కల్పిస్తున్నాము. 6 సంవత్సరాలలో ప్రభుత్వం సంవత్సరానికి 6,840 రూపాయలు ఇస్తుంది. బ్యాలెన్సు ఎమౌంట్ 23, 160 రూపాయలు ప్రభుత్వమే బ్యాంకు ద్వారా రుణం సదుపాయం కల్పిస్తుంది. 2 సంవత్సరాలలో ప్రతి సంవత్సరం 6 వేల రూపాయలు కాని 10 వేల రూపాయలు కాని ఫీజ్ మాత్రం ప్రభుత్వం భరిస్తుందని చెప్పి గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఎస్.సి., ఎస్.టి., బి.సి. కేటగిరీస్‌కు సంబంధించిన విద్యార్థులు అదర్ ఫీజ్ వాళ్లే కట్టుకోవలసివుంటుంది, బ్యాంక్ ద్వారా రుణ సదుపాయం కూడా వారికి కల్పిస్తున్నాము. ఇప్పటివరకు కౌన్సిలింగ్‌కు వచ్చిన అందరికి కూడా సీట్లు ఇవ్వబడ్డాయి. దీంట్లో ఫీజ్ కట్టలేదని చెప్పి ఎవర్ని రిజక్టు చేయలేదు. అందర్ని అడ్మిట్ చేసుకోవడం జరిగింది అందరికి కూడా బ్యాంక్ ద్వారా అప్పు ఇప్పిస్తున్నాము.

శ్రీ పి.సుధాకరరెడ్డి: అధ్యక్షా, కరవ్ గురించి మాకు అర్థం కావడంలేదు. ఎట్లా అడ్మిషన్సు జరుగుతున్నాయి.

శ్రీ ఆర్ దామోదరరెడ్డి: అధ్యక్షా, వారు చెప్పిన ఆల్కహాల్ ఫ్యాక్టరి మన రాష్ట్ర సరిహద్దులో వున్నది మహారాష్ట్ర ప్రభుత్వానికి తెలియపరుస్తాము. స్పోర్ట్సు కోటా గురించి వచ్చే విద్యా సంవత్సరం నుంచి మేము ఆలోచిస్తాము. గ్రేడింగ్ ఆన్ ద కరవ్ గురించి గౌరవ సభ్యులు అడిగినారు. ప్రతి స్కూల్‌లో కూడా సబ్జెక్టులో దీనిని గ్రేడింగ్ ఆన్ ద కరవ్ సర్ స్కూల్‌ని యూనిట్‌గా తీసుకుంటాము. సెలక్షన్ ఆఫ్ ద క్యాండిడేట్ మండలాన్ని యూనిట్‌గా తీసుకుంటాము. ప్రతి స్కూల్లో ఒక సబ్జెక్టులో అత్యధిక మార్కులు సాధించిన3 శాతం, ప్రతి సబ్జెక్టులో 3 శాతం విద్యార్థులకు A ప్లస్ గ్రేడ్ ఇస్తున్నాము. A ప్లస్ గ్రేడ్ అంటే 4 పాయింట్సు వుంటున్నాయి. 10 శాతం విద్యార్థులకు A మైనస్ అంటే 2 పాయింట్సు వుంటున్నాయి. అదే విధంగా A గ్రేడ్‌కు 3 పాయింట్సు ఉంటాయి. 30 శాతం విద్యార్థులకు B గ్రేడ్ ఇస్తున్నాము. B గ్రేడ్ అంటే ఒక పాయింటు అవుతుంది. సపోజ్ మ్యాథమ్యాటిక్స్‌లో A ప్లస్ వచ్చింది అనుకోండి 100 మంది విద్యార్థులకు అనుకుంటే 3 శాతం దానిలో ముగ్గురు విద్యార్థులు. సైన్సులో A వచ్చింది అనుకోండి A అంటే 3 మార్కులు వస్తాయి అవి అన్ని కాలిక్లేట్ చేస్తాము. అది 7 శాతం ఇస్తాము, 10 శాతం ఇస్తాము. A మైనస్‌కు ఇస్తాము. B గ్రేడ్‌కు 30 శాతం ఇస్తాము. పాయింట్సు అన్నీ కూడిన తరువాత మెరిట్ ఎవరు వుంటారో ఆ స్కూలు నుంచి తీసుకోవడం జరుగుతుంది. తరువాత సెలక్షన్ ఆఫ్ ద క్యాండిడేట్ మండల స్థాయి నుంచి తీసుకోవడం జరుగుతుంది.

ఉ.11.20

సైన్సులో 'ఎ' వచ్చింది అనుకోండి 'ఎ' అంటే 3 మార్కులు వస్తాయి. అవన్నీ కాలిక్యులేట్ చేస్తాం . అది పది శాతం వస్తుంది. 7 శాతం ఇస్తాం . పది శాతం 'ఎ' మైనస్‌కు ఇస్తాం . బి శాతానికి 30 శాతం ఇస్తాం . ఈ మార్కులు, ఈ పాయింట్స్ అన్నీ కూడిన తర్వాత ఎవరైతే మెరిట్ వుంటారో ఆ స్కూలు నుంచి తీసుకోవడం జరుగుతుంది. తర్వాత యూనిట్ సెలక్షన్ ఆఫ్ ది కాండిడేట్స్ మండల స్థాయిలో తీసుకోవడం జరుగుతుంది. ఈ విధంగా గ్రేడ్ ఆన్ ది కర్వ్ పద్ధతిలో సెలక్టు చేయడం జరుగుతుంది.

శ్రీమతి సిహెచ్. గంగా భవాని : అధ్యక్షా, ట్రిపుల్ ఐ టిని ప్రవేశ పెట్టినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ, దానిలో మహిళలకు 33 శాతం ఇచ్చినందుకు కూడా అభినందిస్తున్నాను. ముఖ్యంగా దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామీణ విద్యార్థుల కొరకు దట్ టూ ఇంటర్మీడియట్ స్థాయిలోనే నానో టెక్నాలజీ పెట్టినందుకు అది చాలా అభినందనీయము. ఇది చాలా విజయవంతం అవుతుంది. ఇది సక్సెస్ అయితే మాత్రం దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా వుంటుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఐఐటిని బిట్స్ కు దీటుగా గ్రామీణ విద్యార్థులకు కూడా ఇది ఎంతో ఉపయోగంగా వుంటుంది. దీనిని ప్రవేశ పెట్టినందుకు ముఖ్యమంత్రి గారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

MR. CHAIRMAN : There are two announcements. Let them read first.

## ప్రకటనలు

I) 06.09.2008 వరకు కార్యక్రమ పట్టికలలో చేర్చబడిన నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు మొదలగు వాటి గురించి

I am to announce to the House that as per the practice in vogue, the answers for 85 Starred Questions, 5 Unstarred Questions and 12 Short Notice Questions which were not included in the lists till 6-9-2008 are placed on the Table of the House.

They will form part of the Proceedings.

II) సమాధానాలు రాని నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు మొదలగు వాటి విషయంలో మంత్రులు వాటిని గౌరవ సభ్యులకు పంపుట గురించి

I am also to announce to the House that In respect of the Starred, Unstarred and Short Notice Questions and Notices under Rule-70 and 311 admitted and communicated to the Departments for which answers have not been received, the Ministers concerned are directed to furnish replies directly to the Members.

**MR. CHAIRMAN : All Papers listed under Item-2 of the Agenda are deemed to have been laid on the Table of the House.**

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1) A copy of GO Ms.No.307, PR & RD (RD.II) Department, dt. 12-8-2008, namely AP Employment Guarantee Fund Rules, 2008, made under Section-21 (1) of NREG Act, 2005 and published as rules supplement Part-VII Extraordinary AP Gazette No.74, dt.21-8-2008.

2) A copy of GO Ms, No, 317, PR & RD (RD.II) Department, Dt.22-8-2008, namely AP Employment Guarantee Fund, Social Audit Rules, 2008 made under Section-4 of NREG Act, 2005 and published as rules supplement Part-VII Extraordinary AP Gazette No.4, dt.26-8-2008.

3) A copy of the 45$^{th}$ Annual Report of theAndhra Pradesh Industrial Development Corporation Limited for the year 2005-2006, in compliance with Section-619 (2) of the Companies Act, 1956.

4) A copy in each of the 37$^{th}$ and 38$^{th}$ Industries Development Corporation Limited for the years 2005-2006 and 2006-2007 in pursuance of Section 619-A(2) of the Companies Act, 1956.

5) A copy of the Statutes published in Part-I Extraordinary AP Gazette, dt. 31-7-2008 issued under Sub-section (1) of Section-55 of AP Horticultural University Act, 2007 (Act No.30 of 2007), as required under Section 55 (6) of the said Act.

6) A copy in each of the Annual Accounts of the Andhra Pradesh Khadi and Village and Industries Board, Khadi and Crafts and Khadi Gramodyog Maha Vidyalaya for the years 1995-1996, 1996-1997, 1997-1998, in compliance with Section-22 (2) of Andhra Pradesh Khadi and Village Industries Board Act, 1958.

- - -

**MR. CHAIRMAN : All reports listed under Item No.III of the Agenda, including Supplementary Agenda are deemed to have been presented to the House.**

<u>కమిటీ నివేదికల సమర్పణ</u>

1) A copy of the First Report of the Committee on Wild Life, and Environment protecton.

2) A copy of the Fourth Report of the Committee on Estimates for the years 2006-2007 pertaining to Agriculture Department.

3) A copy of the Fifth Report of the Committee on Estimates for the years 2006-2008 pertaining to Home Department.

MR. CHAIRMAN : Now, the House is adjourned for Tea-Break for 15 minutes.

**(The House then adjourned for Tea-Break at 11-27 AM for Tea-Break for 15 minutes.)**

12.00 noon

**(The House Re-assembled at 12.02 p.m.with the Hon'ble Chairman in the Chair)**

<u>ప్రకటన</u>

కొందరు గౌరవ సభ్యుల ఆరెస్టు మరియు విడుదల గురించి

MR.CHAIRMAN: "I am to announce to the House that Sri Chukka Ramaiah, Sri Dachuri Rami Reddy, Sri Vitapu Balasubrahmanyam and Sri K.George Victor, Members of Legislative Council along with others were arrested at 2.00 P.M. on 04.09.2008 in Crime No. 308/2008 udner Section 151 Cr.P.C. of Gandhinagar P.S., while they organized a Dharna at Indira park and tried to proceed towards A.P. Legislative Assembly. Later, they were released on bail on the same day.

## ప్రత్యేక ప్రస్తావనలు

శ్రీ బి. చెంగల్ రాయుడు :- అధ్యక్షా, తిరుపతిలోని 'స్విమ్స్' ఆసుపత్రిలో బెడ్స్ కొరత ఉంది. వచ్చిన పేషంట్స్‌ని కుర్చీల్లో, స్ట్రెచ్చర్స్‌పై ట్రీట్‌మెంట్ చేస్తున్నారు. అక్కడ సరైన బెడ్స్ ప్రొవైడ్ చేయడానికి తగు సూచనలను ప్రభుత్వానికి ఇవ్వాలని కోరుతున్నాను. అక్కడే ఉన్న ప్రసూతి ఆసుపత్రిలో, ఇద్దరు కాన్పు అయిన వార్ని ఒకే బెడ్‌పై పడుకోబెడుతున్నారు. వారితో వారి పిల్లలు, మొత్తం నలుగురు ఒకే బెడ్‌పై పడుకొంటున్నారు. ఇక్కడ బెడ్స్ ప్రొవైడ్ చేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీమతి మజ్జి శారద :అధ్యక్షా, వంశధారా ప్రాజెక్టుని ఇచ్ఛాపురం వరకు పొడిగించే ప్రతిపాదన గత 20 సంవత్సరాల క్రితం నుండి ఉంది. దీని విషయమై మా ప్రాంత ఎమ్.ఎల్.ఏ.లు శాసనసభలో ప్రస్తావించడం జరిగింది. మేజర్ ఇరిగేషన్ మంత్రి గారు సమగ్రమైన సర్వే జరిపించి యాక్షన్ తీసుకొంటామని చెప్పడం జరిగింది. కానీ నేటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ప్రజల అభిప్రాయాలు తీసుకొని ప్రైవేటుగా సర్వే చేయించే అవకాశం ఉందని చెప్పారు. మెలియాపుట్, చాపర్ మీదుగా, కొట్టా బ్యారాజ్ మీదుగా వేరే ఛానల్ తీస్తే, దాన్ని మహేంద్రతనయ నదికి కలిపితే ఇచ్ఛాపురం వరకు పొడిగించడానికి వీలౌతుందని చెప్పడం జరిగింది. ఆ విధంగా సర్వే జరిపించి వంశధారా ప్రాజెక్టుని ఇచ్ఛాపురం వరకు పొడిగించే పనులను ఎక్స్‌పిడైట్ చేయాలని మంత్రి గార్ని కోరుతున్నాను. ఇది ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెపుతున్నాను. దామోదర్ సాగర్ అని 2000-2002వ సంవత్సరంలో కట్టడం జరిగింది. ఇది మినీ రిజర్వాయర్. దీని ద్వారా 1500 ఎకరాలు ఇరిగేషన్‌కి అనువుగా ఉంటుందని ఎస్.సి. చెప్పారు.

మిస్టర్ ఛైర్మన్ : మీరు సబ్జక్ట్‌పై మెన్షన్ చేయండి.

శ్రీమతి మజ్జి శారద : ఒక గ్రామానికి ఇరిగేషన్ ప్రొవైడ్ చేస్తున్నారు. సంకుజౌడు, అసర్లచెరువు, చింతల చెరువు దీంట్లో ఉన్నాయి. వీటిని ఛానలైజ్ చేస్తే అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది. కానీ ఇంతవరకు యాక్షన్ తీసుకోలేదు. మంత్రి గారు యాక్షన్‌ని ఎక్స్‌పిడైట్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ బి. రాధాకృష్ణయ్య : అధ్యక్షా, నెల్లూరు జిల్లా ఎంతో ప్రాముఖ్యం కల జిల్లా. ముఖ్యమంత్రిగారి చొరవతో నెల్లూరు జిల్లా పేరుని ' పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా' గా మార్చారు. పొట్టి శ్రీ రాములు గారు ఆంధ్ర ప్రదేశ్ ప్రజల కోసం త్యాగాలు చేసి అశువులు బాశారు. ' పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా' గా పేరు మార్పు కాబడినప్పటికీ శాసనమండలి, ఇతర చోట్ల కూడా నెల్లూరు జిల్లా గానే కాగితాల్లో రావడం జరుగుతోంది. జిల్లా పేరు ఎప్పుడో మారింది. కావునా ' పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా' గా పిలవబడేట్లు చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ పి.వి. రంగారావు : అధ్యక్షా, అనేస్‌నిన్ అనే ఆంగ్ల తత్వవేత్త 'Throw your dreams into space like a kite and it may bring a new friend new society a new life and a new treasure trove' అన్నాడు.

మిస్టర్ ఛైర్మన్ : మీ కొటేషన్, మీరు ఏ సబ్జక్ట్ వైపు ప్రొసీడ్ అవుతారో అర్థం కావడం లేదు.

శ్రీ పి.వి.రంగారావు : అధ్యక్షా, ఉపోద్ఘాతమే అందంగా ఉండాలి తప్ప వెంటనే సబ్జక్ట్‌లోకి వెళ్లి పోతే అందులో అందం లేదు.

మిస్టర్ ఛైర్మన్ : అందం అనేక రకాలు. వేషంలో భాషలో అందం ఉంటుంది. మీకు వేషం ఉంది, భాష ఉంది.

మ.12.10

డా. పి.వి. రంగా రావు: అధ్యక్షా, థాంక్యూ ఫర్ ది కాంప్లిమెంట్. అధ్యక్షా, ఒక ప్రత్యేకమైన ఆలోచన చాలా కాలంగా నా మనసులో మెదులుతూ వుంది. మనం అనేక రంగాలలో వందల వేల కోట్ల రూపాయలను ఖర్చు పెడుతున్నాం . ఇప్పుడు మా ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్స్ మినిష్టరు గారు ఇక్కడే వున్నారు. వారి దృష్టికి ప్రత్యేకంగా ఈ విషయం తీసుకు వద్దాం అనుకున్నాను. రాష్ట్రంలో దాదాపు 23 వేల గ్రామాలున్నాయి. టాపిక్ మెన్షన్ చేస్తాను. అలా మెన్షన్ చేయడంలో అది చివర చేస్తే బాగుంటుంది. నా ఆలోచన ఏమిటంటే , 23 వేల గ్రామాలలో ప్రతీ గ్రామానికీ కనీసం ఒక 10 లేక 15 మంది కళాకారులున్నారు. ఆ కళాకారుల సర్వీసెస్ మనం ఉపయోగించుకుంటే, ప్రతి రోజూ ఆ గ్రామంలో ఒక మూడు గంటల పాటు మొత్తం ఆ గ్రామానికి సంబంధించిన సమస్యలు శాంతియుతంగా పరిష్కారం కావాలన్నా, మత సామరస్యం వెల్లివిరియాలన్నా, శాంతి సౌభాగ్యాలు అక్కడ పరిఢవిల్లాలన్నా, ఆనందం ప్రతి మనిషిలో పూయాలన్నా, ఈ కార్యక్రమాల వల్ల చాలా గొప్ప సామాజిక ఉపయోగం జరుగుతుందని నేను భావిస్తాను.

' సంతృప్త్యా సదృశీసంకత్ నైవాసీ జగతీతలే. ' అంటే అధ్యక్షా, ఈ ప్రపంచంలో సంతృప్తి అన్నది వుంటే ఇంక ప్రపంచంలో సాధించాల్సింది ఏదీ అవసరం లేదు. మనం డబ్బు సాధిస్తే సంతృప్తి కలుగుతుందా? అధికారం సంపాదిస్తే సంతృప్తి కలుగుతుందా అంటే, దాని వెంట మనం ఎండమావుల్లో పరిగెడుతున్నాం . నా ఉద్దేశ్యంలో మా వినోద శాఖా మంత్రి గారు చాలా చక్కగా కొన్ని వేల కోట్ల రూపాయలు, ఎటర్‌టెయిన్ టాక్సు నుంచి వస్తుంది కనుక దాని ద్వారా వచ్చే దాన్ని ఈ 2 లక్షల 50 వేల కళాకారుల సేవలను వినియోగించుకుని సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసి , కనీసం 10 శాతం బడ్జెటు వారికి కేటాయిస్తే, ఆరోగ్యానికి ఖర్చు పెట్టే డబ్బులో అంత ఖర్చు పెట్టవలసిన అవసరం వుండదు. శాంతిభద్రతల కోసం ఖర్చు పెట్టే దానికి తుపాకులు, పోలీసుస్టేషన్సు, పోలీసులు, బాంబులకు గాని, వెహికల్సుకు ఖర్చు పెట్టవలసిన అవసరం తగ్గిపోతుంది. మానసిక ప్రశాంతత ప్రతి మనిషిలో ఇచ్చే అవకాశం ఏర్పడుతుంది. కాబట్టి ఇది ఒక చారిత్రాత్మకమైన ఆలోచనగా భావించి , ఇది వినోద శాఖ కనుక ఇది కూడా వినోదించే అంశంగా కాకుండా సీరియస్‌గా ఆలోచించాలి. ఏ విధంగా చేయాలో చూడండి. మనందరి దృష్టి సమాజంలో వున్న ప్రతి వ్యక్తికి ఆనందాన్ని కల్గించడం . సంతోషాన్ని కల్గించడం . కనుక 10 శాతం అయినా సాంస్కృతిక శాఖకు బడ్జెట్ మనం కేటాయిస్తే, శాంతి భద్రతల కోసం, ఆరోగ్యం కోసం మనం ఖర్చు చేసే డబ్బును మనం ఆదా చేసిన వారం అవుతామని భావిస్తూ, ఈ ప్రత్యేకమైన ఆలోచనను దయచేసి మంత్రి గారు సీరియస్‌గా కన్సిడర్ చేయాలని మంత్రి గారిని అభ్యర్థిస్తున్నాను.

శ్రీ గిడుగు రుద్రరాజు: అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లాలో ఎదుర్లంక ప్రాంతంలో, అటు యానాం, ఎదుర్లంకకు సంబంధించి ఒక బ్రిడ్జి వుంది. అది నేషనల్ హైవేలో వుంది. గతంలో అంటే కాంగ్రెసు పార్టీ అధికా

రంలోకి రాకముందు ఆ బ్రిడ్జిని ఉపయోగించడంలో 70 రూపాయలు ఒక వెహికలుకు వసూలు చేసే వారు. జక్కం పూడి రామ మోహన రావు గారు ఆర్ అండ్ బి మినిష్టరు అయిన తర్వాత జిల్లాలోని అందరు శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులు అందరూ రిప్రెజెంటేషన్ ఇచ్చిన తర్వాత దానిని వెంటనే రూ. 30 రూపాయలకు చేయడం జరిగింది అధ్యక్షా. అయితే, మళ్లీ రీసెంట్‌గా రెండు మూడు నెలల క్రితం మళ్లీ 70 రూపాయలకు పెంచుతూ ఆర్డరు ఇచ్చినట్లుగా వుంది. సామాన్య ప్రజానీకం మిడిల్ క్లాస్ జనాలందరూ ఈ రోజు కాకినాడ , యానాం బ్రిడ్జిని వాడుకునేవారున్నారు. మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరేది, వెంటనే చర్యలు తీసుకుని సామాన్య ప్రజానీకానికి అందుబాటులోకి వచ్చే విధంగా వెహికల్సుకు వసూలు చేసే మొత్తాన్ని తగ్గించవల సిందిగా కోరుతున్నాను. గతంలో లాగా రూ. 30 కాకపోయినా కనీసం రూ. 40 అయినా చేసే విధంగా చూడమని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, రైతాంగ సమస్యలను చర్చించడానికి అవకాశం ఇవ్వవల సిందిగా కోరుతున్నాను. ఈ సారి వ్యవసాయ శాఖా మంత్రి గారు మన హౌస్‌కే రాలేదు. మధ్యలో ఒకసారి వచ్చి వెళ్లినట్లున్నది. కాని మరి ఈ రోజు ఎరువులకు సంబంధించి ఇంత పెద్ద ఆందోళన జరుగుతూ వుంటే , మంత్రులకు సంబంధించిన జిల్లాలలోనే ............ సార్ ఇక్కడకు మంత్రి గారు రాలేదు. సభ తరపున ఈ చర్చ జరగలేదు. మేం చెప్పేది వినలేదు. మంత్రులకు సంబంధించిన జిల్లాలలో కూడా దాడులు జరుగుతున్నాయి. రైతులు ఆందోళనకు గురి అవుతున్నారు. ముఖ్యమైన అంశం మీద చర్చించకపోతే ఎలా అధ్యక్షా?

శ్రీ పొగాకు యాదగిరి : అధ్యక్షా, మంత్రి గారిని సభకు పిలిపించండి.

(అంతరాయం )

శ్రీ బి. చెంగల్రాయుడు : అధ్యక్షా, అగ్రికల్చర్ మినిష్టరు గారు ఇక్కడ హౌస్ లోకి రాలేదని యాద గిరి గారు బెంగ పెట్టుకుని వున్నారు. ఆయన రెండు మూడు సార్లు ఈ హౌస్‌కు వచ్చి పోయారు.

మిస్టర్ ఛైర్మన్ : యాదగిరి ఈ రోజు సంగతి అడుగుతున్నారు.

శ్రీ బి . చెంగల్రాయుడు : ఈ రోజు సంగతా? ఆయన బెంగ పెట్టుకుని వున్నారు.

<u>ప్రభుత్వ బిల్లులు</u>

**MR.CHAIRMAN: Now the Minister for Commercial Taxes will move the Bill on behalf of Minister for Excise and Prohibition.**

I) 2008, ఆంధ్ర ప్రదేశ్ అబ్కారి (సవరణ) బిల్లు

(శాసన సభ ఆమోదించిన విధంగా)

SRI KONATHALA RAMAKRISHNA ON BEHALF OF MINISTER FOR EXISE AND PROHIBITION (MINISTER FOR COMMERCIAL TAXES): Sir, I beg to move:

"That the Andhra Pradesh Excise (Amendment) Bill, 2008 be taken into consideration".

MR.CHAIRMAN: Motion moved. Now sailent features of the Bill.

SRI HAFIZ PEER SHABBIR AHMED: Chairman Sir! A Mosque by name Masjid-e-Omar Farooq (r.a.) was demolished to make way for the runway at Rajiv Gandhi International Airport at Shamshabad. It was assured by Government that the said Mosque would be rebuilt as early as possible. But so far the reconstruction work has not yet been started. As the Haj pilgrims are scheduled to depart for Saudia Arabia in the month of November 2008, I request that the said Masjid be reconstructed as early as possible.

శ్రీ కొణతాల రామకృష్ణ: అధ్యక్షా, మన రాష్ట్రంలో వున్నటువంటి ఎక్సైజ్ చట్టం క్రింద ముఖ్యమైనటు వంటి మొలాసిస్ రవాణా, దిగుమతి, ఎగుమతికి సంబంధించి ఒక నిర్దేశించిన నియంత్రణను తీసుకు రావా లన్న ఉద్దేశ్యంతో 72 – డి లో జూలై 31 వ తేదీన గౌరవ గవర్నరు గారు ఆదేశాలు జారిచేయడమైనది. ఈ రోజు ఈ బిల్లు ద్వారా చట్టంలో మార్పు తీసుకు రావడానికి కావలసినటువంటి ఏర్పాటుకు గౌరవ సభ అనుమ తికి తీసుకు రావడం జరిగింది అధ్యక్షా.

మ12.20

ఇందులో ముఖ్యమైన విషయం, గతములో ఎక్సైజ్ యాక్ట్-68లో ఈ మార్పు తీసుకురావడానికి కారణం, గతంలో మొలాసెస్ మీద ఉన్న ఎక్సైజ్ కంట్రోల్ కి సంబంధించి, మొలాసెస్ కంట్రోల్ ఆర్డర్ అని 1961లో తీసుకురావడం జరిగింది. తదుపరి 1993లో సవరణ చేసి, నియంత్రణ ఏమి లేకుండా చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. కాని ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో దేశంలో మొలాసెస్ కొరత తీవ్రంగా ఉంది, చెరుకు ఉత్పత్తి చేసేటువంటి రాష్ట్రాలలో ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాలతోబాటు మన రాష్ట్రంలో కూడా ఎక్కువగా ఉత్పత్తి జరుగుతుంది. మన రాష్ట్రంలో ఉన్నటువంటి ఉత్పత్తి....

(సభ్యులు శ్రీ ఎ.రేవంత్ రెడ్డి, మరియు శ్రీ పుగాకు యాదగిరి నుండి సభకు అంతరాయం)

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి: బిల్లును చర్చలేకుండా ఆమోదిస్తాం అధ్యక్షా, మాకేమి అభ్యంతరం లేదు, వ్యవసాయం మీద చర్చ కావాలి.

MR.CHAIRMAN: You are wasting time, you are not serious about it, Please take your seat.

(సభ్యులు శ్రీ పుగాకు యాదగిరి వ్యవసాయం మీద చర్చ జరగాలి...వ్యవసాయం మీద చర్చ జరగాలి.. అని స్లోగన్స్ చేస్తూ.. పోడియం దగ్గరకు వచ్చి, వెల్‌లో కూర్చున్నారు.)

MR.CHAIRMAN: Every time you are obstructing the Proceedings of the House, I am not allowing, Please take your seat.

(అంతరాయం)

శ్రీ కొణతాల రామకృష్ణ: అధ్యక్షా, బిజినెస్ అడ్వైజరీ కమిటీలో అన్ని పార్టీలు ఆమోదించిన మేరకు ఎజెండా రూపొందించడం జరిగింది. ఆ ఎజండాను అమలు జరపాల్సిన బాధ్యత గౌరవ సభ్యుల మీద ఉంది.

(అంతరాయం)

మిష్టర్ ఛైర్మన్: మీరు ఇక్కడ సభ జరగకుండా చేయాలనే ఉద్దేశంతో వస్తే ఎలా? I am going according to the agenda. It will come today. Why are you sitting in the well? అంటే మీరు సభకు అంతరాయం కలిగించడానికి వచ్చారా? బిల్లు అయిపోయిన తరువాత ఆ అంశం చర్చకు వస్తుంది. It is not good, Please go to your seat.

(అంతరాయం)

శ్రీ పుగాకు యాదగిరిః వ్యవసాయం మీద చర్చ జరగాలి.

మిష్టర్ ఛైర్మన్ః మిష్టర్ రేవంత్ రెడ్డి, టైం వేస్ట్ చేస్తున్నావు.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డిః అధ్యక్షా, మాకేమి అభ్యంతరం లేదు, బిల్లును చర్చలేకుండా ఆమోదిస్తాం, మాకు వ్యవసాయం మీద చర్చ కావాలి.

మిష్టర్ ఛైర్మన్ః నీవు ఆమోదిస్తే సరిపోతుందా, మిగిలిన సభ్యులందరూ ఒప్పుకోవాలి కాదా, Is it the pleasure of the House? Is it only the pleasure of one or two individuals, ఒక బిల్లు వస్తే, ఆ బిల్లు మీద చర్చ జరిగిందా లేదా అని రాష్ట్రంలో ఉన్న ప్రజలు చూస్తారు. It is the subject to the Judicial scrutiny. గనుక బిల్లు మీద చర్చ జరగాలి, సభ్యులు ఆమోదించాలి. సభ జరుగుతున్నప్పుడు మధ్యలో మాట్లాడడానికి మీకు ఎవరు పర్మిషన్ ఇచ్చారు. Please take your seat. It will come after the bill is passed. Why do you waste the time? If it is not coming today, Mr.P.Yadagiri and Mr.A.Revant Reddy are responsible.

శ్రీ కొణతాల రామకృష్ణః అధ్యక్షా, దేశంలో ఉన్న పరిస్థితులలో, మన రాష్ట్రంలో కూడా మొలాసెస్ మనకు కావలసిన మేరకు సుమారు అయిదు లక్షలు ఎవైల్యబుల్‌గా ఉంటుందని అనుకున్నాం. కాని ఇంకా రెండు లక్షల టన్నులు అదనముగా కావలసిన అవసరం ఉన్నది. కాని ఈ యాడాది పంటల పరిస్థితి చూస్తే, కేవలం మూడున్నర లక్షల మాత్రమే, ఎవైల్యబుల్‌గా వచ్చే అవకాశం కనిపిస్తుంది. ఇటువంటి కంట్రోల్ ఆర్డర్ తీసుకురాని పక్షంలో, ఈ రాష్ట్రంలో ఉన్న డొమెస్టిక్ ఇండస్ట్రీలు, ఫార్మా ఇండస్ట్రీలు, ఆల్కహాల్ ఇండస్ట్రీలు, కెమికల్ యూనిట్స్, క్యాటిల్ ఫీడ్‌కి సంబంధించినవి, ఇవన్నీ కూడా ఇబ్బంది పడే పరిస్థితులు ఏర్పడతాయి.

అంతేకాకుండా, ఎటువంటి నియంత్రణా లేకపోవడం వల్ల, ఈ రాష్ట్రం నుంచి, ప్రక్క రాష్ట్రాలైన ఓరిస్సా, వెస్ట్ బెంగాల్, మరియు విదేశాలకు కూడా ఎగుమతులు భారీ ఎత్తున జరుగుతూ వుండడం వల్ల, మనకు రా-మెటీరియల్ కొరత ఏర్పడి, పరిశ్రమలు కుంటుపడే ప్రమాద పరిస్థితి ఏర్పడింది. అందువల్ల,

ఈ సవరణ తప్పనిసరిగా తీసుకురావలసిన పరిస్థితులు ఏర్పడినాయి. ఈ సవరణ ద్వారా రాష్ట్రంలో ఉన్న ఆల్కహాలు, కెమికల్ ఇండస్ట్రీలు, క్యాటిల్ ఫీడ్ మొదలగు వాటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా, చేయాలనే ఆలోచనతో ఈ నియంత్రణను తీసుకురావడం జరిగింది. ఈ గౌరవ సభ ముందు తమరి ద్వారా గౌరవ సభ్యులందరినీ కూడా వీటిని అంగీకరించాల్సిందిగా కోరుతున్నాను. గతంలో ఈ నియంత్రణ లేకపోవడం వల్ల అనేకులు ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు తీసుకు వెళ్లడం వల్ల, న్యాయస్థానాలలో కూడా న్యాయం జరగని పరిస్థితులలో చట్టంలో ఈ రకంగా నియంత్రణ చేసే అవకాశం ఉంది కాబట్టి, అవకాశాన్ని ఉపయోగించి, తీసుకురావడం జరిగిందని, తమరి ద్వారా గౌరవ సభ్యులందరినీ కూడా ఈ సవరణ బిల్లును ఆమోదించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ బి.చెంగల్ రాయుడు: అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును సమర్థిస్తున్నాను, ఈ రాష్ట్రంలో చెరుకు పండించడం తగ్గి పోతున్నది. చెరుకు పంటను మొట్టమొదటిసారిగా చక్కెర, బెల్లం తీసుకునే ఉద్దేశంతో పండించినప్పటికీ, చెరుకు, బెల్లం ద్వారా రైతుకు ఆదాయం వచ్చినప్పటికీ, పరిశ్రమకు మాత్రం, ఈ మొలాసెస్ ద్వారానే మంచి ఆదాయం వస్తున్న విషయం మనకందరికీ తెలుసు. ఈ మొలాసెస్ మీద చాలా ఇండస్ట్రీలు అధారపడి ఉన్నాయి. డిస్టిలరీసు, ఇండస్ట్రీస్ స్పిరిట్, క్రోమ్ ఇండస్ట్రీ, క్యాటిల్ ఫీడ్ ఇండస్ట్రీస్ ఇవన్నీ కూడా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న రైతాంగానికి బాగా ఉపయోగపడుతున్నప్పటికీ, పొరుగు రాష్ట్రాలలో ఈ మొలాసెస్ దొరకని పరిస్థితులలో, మన రాష్ట్రానికి వచ్చి, ఇక్కడ ఉన్న మొలాసెస్ అంతా తీసుకువెళ్లడం వల్ల, ఇక్కడ ఇండస్ట్రీస్ కుంటుపడే అవకాశాలు కనబడుతున్నాయి. కాబట్టి, ఈ సమయంలో ఇలాంటి చట్టాన్ని తీసుకువచ్చి, ఈ ఇండస్ట్రీలను పడిపోకుండా, కుంటుపడకుండా మంచి చర్య తీసుకున్నందుకు గౌరవ మంత్రివర్యులను తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదిపత్యం వహిస్తున్న డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారిని అభినందిస్తూ, సదరు చర్యల వలన ఇక్కడ ఉన్న ఈ పరిశ్రమలు కుంటుపడకుండా ఉండేందుకు ఉపయోగపడతాయని పూర్తిగా విశ్వసిస్తూ నేను ఈ బిల్లును బలపరుస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, మంత్రి గారు వివరణ ఇవ్వడం జరిగింది. ఈ మొలాసెస్ పైన ఇదివరకు నియంత్రణ లేదు. దీనిని నియంత్రణలోనికి తీసుకురావడం అవసరమని మేము భావిస్తున్నాం. అందుకనే, ఈ బిల్లును నేను బలపరుస్తున్నాను. అయితే, అదేసందర్భంలో మంత్రిగారు మాట్లాడినప్పుడు చెరుకు అయిదు లక్షల టన్నులు రావాలనుకున్నాం, కాని మూడున్నర లక్షలు మాత్రమే వస్తుందని తెలియజేసారు, దీనికి కారణం ఏమిటి? దీనికి కారణం, చెరుకు రైతులకు మద్దతు ధర లేకపోవడం, వాళ్లకు తగిన ప్రోత్సాహం లేకపోవడం, చెరుకు పండించే రైతులు చెరుకు పంటకు స్వస్తి చెప్పి, వేరే పంటలు పండించే పరిస్థితిలోకి వెళ్లిపోతున్నారు.

మ . 12.30

ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించి చెరుకు రైతులను తగిన విధంగా ప్రోత్సహిస్తే ఉత్పత్తి వస్తుంది. అసలు ఆ మద్దతు ధర ఉండదు, వాళ్లకు ఆ యొక్క ప్రోత్సాహం ఉండదు . మనకు మాత్రం మొలాసిస్ కావాలి, ఎట్లా సాధ్యమౌతుంది . అసలు రోగం ఒక దగ్గర ఉంటే మందు ఒక దగ్గర పెడుతున్నాం అధ్యక్షా . అందుకని ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించాలని నేను కోరుతున్నాను . ఉదాహరణకు మెదక్ జిల్లాలో పోయిన సారి కొన్ని కోట్ల రూపాయలు రైతులకు ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వకుండా చాలా కాలయాపన చేస్తే పెద్ద

ఆందోళన జరిగింది . దానిని ఎవరూ పట్టించుకునేవారు లేరు, దాని గురించి ఎంతో పెద్ద ఆందోళన చేయాల్సిన పరిస్థితి వచ్చింది . అంటే చెరుకు రైతులు వారు పండించిన చెరుకును అమ్ముకుని డబ్బులు ఇవ్వమంటే డబ్బులు కూడా సకాలంలో ఇవ్వనటువంటి పరిస్థితి వస్తే అసలు రైతులకు ఏ విధమైన ప్రోత్సాహం దొరుకుతుంది అధ్యక్షా? అందుకని చెరుకు రైతులకు తగిన ప్రోత్సాహాన్ని ఇవ్వాలి . తగిన ఉత్పత్తులు వచ్చే రకమైన చర్యలు ప్రభుత్వం చేపట్టవలసిన అవసరం ఉన్నది . ఆ విధమైనవి భవిష్యత్తులో యజమానులు రైతాంగానికి ఇబ్బంది లేకుండా తగిన విధంగా సహకరించే విధమైన చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవాలని తద్వారా తగిన విధమైన మొలాసిస్ గాని తగిన ఎంకరేజ్‌మెంటు గాని రావాలంటే రైతంగానికి తగిన న్యాయం జరగాలి . ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అధ్యక్షా, రాష్ట్రంలో మొలాసిస్ ప్రమాణాన్ని నియంత్రించడం కోసం ఎగుమతులు దిగుమతులు ఇతర రాష్ట్రాలకు అమ్ముకోవడం కోసం అలాగే ఇతర దేశాలకు కూడా ఈ రాష్ట్రం నుంచి రవాణా చేసుకోవడం కోసం ఉండేటటువంటి పరిస్థితులు నియంత్రించి దీన్ని రాష్ట్రంలోనే ఎక్కువ భాగం రాష్ట్ర ప్రజానీకానికి, రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధికి ఉపయోగపడే విధంగా చేస్తున్నటువంటి ఈ అమెండుమెంటు బిల్లును, తెచ్చే రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి చర్యలను తప్పనిసరిగా మీ ద్వారా అభినందించకుండా ఉండలేకపోతున్నాను . ఈ మొలాసిస్ నియంత్రణ 1961 చట్టాన్ని రద్దు చేసిన నాటి నుంచి రాష్ట్రంలో ఈ మొలాసిస్ రవాణా మీద సరైన నియంత్రణ లేకపోవడం వల్ల రాష్ట్రంలో ఈ మొలాసిస్ వ్యాపారం చేసుకునే ట్రేడర్స్ కాని మిగతా రాష్ట్రాల వారు కాని వివిధ రాష్ట్రాలలో ఉపయోగించుకోవడం కోసం, ట్రాన్స్‌పోర్టేషన్ కోసం ప్రభుత్వానికి అర్జీలు పెట్టుకోవడం, ప్రభుత్వాలు వాటిని నియంత్రించడం కోసం కొన్ని చర్యలు తీసుకుంటుంటే కొంత మంది వ్యాపారస్థులు హైకోర్టుకు కూడా వెళ్లడం జరిగింది . ఆ సందర్భంలో హైకోర్టు వారు కొన్ని సూచనలు రాష్ట్ర ప్రభుత్వానికి చేయడం జరిగింది . కొన్ని రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ అమెండుమెంటు ద్వారా లెజిస్లేషన్ ద్వారా తీసుకువచ్చినట్లైతే హైకోర్టుకు గాని మిగతా వారికి గాని ఎటువంటి అభ్యంతరాలు ఉండవని చెప్పి రాష్ట్ర ప్రభుత్వానికి సూచనల ద్వారా మరియు వారి జడ్జిమెంట్ల ద్వారా తెలియజేయడం జరిగింది . రోజు రోజుకు తక్కువవుతున్న మొలాసిస్ ప్రొడక్షన్ మన రాష్ట్రంలోనే కాదు, అత్యధిక శాతం ఉత్పత్తి చేస్తున్నటువంటి షుగర్ ఇండస్ట్రీస్ ఉన్న మహారాష్ట్రలో గాని వెస్ట్ బెంగాల్‌లో గాని ఉత్తర ప్రదేశ్‌లో గాని మిగతా రాష్ట్రాలలో కూడా, సంవత్సరానికి సంవత్సరానికి దిగజారుతూ వస్తోంది, estimate 25% every year దిగజారుతూ వస్తోంది . ఇటువంటి పరిస్థితులలో భవిష్యత్తులో కూడా ఈ రాష్ట్రాలు ఆంధ్ర ప్రదేశ్‌లో ఉత్పత్తి అయ్యే మొలాసిస్ మీద దృష్టి పెట్టి ఇక్కడి నుంచి ఎక్కువ భాగం వాళ్లు దిగుమతి చేసుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తారనే అవకాశం ఉంది కాబట్టి దాన్ని దృష్టిలో పెట్టుకొని మన రాష్ట్ర ప్రభుత్వం రవాణాను నియంత్రించి తద్వారా ఇక్కడ వచ్చే మొలాసిస్‌ను ఈ రాష్ట్రంలో ఉండే పరిశ్రమలకు అందరికీ కూడా ఎక్కువ భాగం ఉపయోగపడే విధంగా చేయడం కోసం ఉపయోగపడే అమెండ్‌మెంటు బిల్లు ఇది. అంతే కాకుండా Indian made foreign liquor ఈరోజు రాష్ట్రంలో మొత్తం ఉత్పత్తి అయ్యేది అంతా కూడా APBCL ద్వారానే ఈ రాష్ట్రంలో సరఫరా చేయబడుతోంది . ఇదంతా రాష్ట్ర ప్రభుత్వం నియంత్రణలోనే ఉన్నది కాబట్టి మొలాసిస్ ఏదైతే అవసరం ఉందో విదేశీ మద్యాన్ని తయారు చేయడం కోసం మన రాష్ట్ర ప్రభుత్వం తగిన రీతిలో వాళ్లకు సప్లై చేయని పరిస్థితులలో ఉంటే Indian made liquor రేట్లు కూడా విపరీతంగా పెరిగిపోయే అవకాశం ఉంది . దాన్ని దృష్టిలో పెట్టుకొని కూడా IMFL ను తక్కువ ధరలకే ఇవ్వడం కోసం దీన్ని నియంత్రణ చేయవలసిన అవసరం తప్పనిసరిగా ఉన్నది. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ఈ యొక్క చిన్న బిల్లును ప్రవేశపెట్టింది, ఈయొక్క బిల్లు మొత్తం కూడా రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆర్థిక పరిస్థితిని, రాష్ట్రంలో ఉండే మొత్తం ప్రజానీకానికి ఉపయోగపడే

విధంగా, పనికొచ్చే విధంగా తీసుకొస్తుంది కాబట్టి సభ ఏకగ్రీవంగా దీన్ని ఆమోదించాలని కోరుతూ, దీన్ని సమర్థిస్తూ, ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఈ బిల్లును తీసుకువచ్చిన మంత్రివర్యులను అందరినీ కూడా అభినందిస్తూ దీన్ని స్వాగతిస్తున్నాను .

శ్రీ ఎం.వి.యస్.శర్మః అధ్యక్షా, మంత్రిగారిని ఒక సూచన లేదా క్లారిఫికేషన్ అడుగుతున్నాను . మొలాసిస్ డిమాండ్ ఎప్పుడైతే పెరిగిందో అప్పుడు మన రాష్ట్రం మీద పడి కొనుక్కునే వారు బాగా పెరిగారు . ఈ టైంలో నియంత్రణ చేయడం చాలా అవసరం , ఈ బిల్లును మేము సమర్థిస్తున్నాం . అయితే అదే సమయంలో కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ ఏవైతే ఉన్నాయో, రాష్ట్రంలో ప్రైవేట్ షుగర్ ఫ్యాక్టరీస్ కూడా ఉన్నాయి. మొలాసిస్‌ను మన కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ నుంచి ప్రైవేట్ షుగర్ ఫ్యాక్టరీస్ తీసుకుని ఎక్కువ ధరలకు వాళ్లు అమ్ముకుని ఆ యొక్క ప్రయోజనాలు వాళ్లకు వచ్చే పరిస్థితి ఉంది . ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నియంత్రించడానికి పూనుకుంది కాబట్టి మన సహకార చక్కెర ఫ్యాక్టరీల ద్వారా ఉత్పత్తి అయ్యే మొలాసిస్ తాలూకు మార్కెట్ రేటు హైరేటు వచ్చేటట్లు అది మొత్తం తిరిగి సహకార చక్కెర ఫ్యాక్టరీలను బలోపేతం చేయడానికి తిరిగి డైవర్టు చేసేటట్లు ప్రభుత్వం స్పష్టమైన పాలసీ డైరెక్షన్ తీసుకోవాలని తమరి ద్వారా నేను కోరుతున్నాను .

శ్రీ టి.జి.వి.క్రిష్ణారెడ్డిః అధ్యక్షా, ఈ బిల్లు తీసుకురావడంలో కొంత జాప్యం జరిగినప్పటికీ ప్రభుత్వం ముందస్తు చర్యగా ప్రస్తుతం మొలాసిస్ ఉత్పత్తి పడిపోతున్నటువంటి తరుణంలో ఈ చర్య తీసుకోవడం చాలా ముదావహం . తమిళనాడు, పంజాబు, మహరాష్ట్ర , ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాలు, వాళ్ల రాష్ట్రాల నుంచి మొలాసిస్ బయటికి పోకుండా తగిన చర్యలు ఇప్పటికే చేపట్టారు . మన రాష్ట్రంలో ప్రస్తుతం ఎక్కువ స్థాయిలో రసాయనిక ఫ్యాక్టరీలను ప్రతిపాదించే సమయంలో మనకు ఎక్కువగా మొలాసిస్ స్పిరిట్ కావలసి ఉంటుంది కాబట్టి ఈ చర్యను సభా పూర్వకంగా నేను సమర్థిస్తూ తర్వాత మిగతా రాష్ట్రాల నుంచి కూడా ఏదైనా దిగుమతి చేసుకునే సదవకాశం ఉంటే పరిశీలించమని కోరుతున్నాను. ఎందుకంటే కోళ్ల పరిశ్రమలో ఉన్నటువంటి దాణ ఉత్పత్తులు కానివ్వండి, క్యాటిల్ ఫీల్డ్ కానివ్వండి వీటన్నింటికి కూడా మొలాసిస్ అనే ముడి పదార్థం ముఖ్యమైంది రసాయనిక ఫ్యాక్టరీలలోనే కాకుండా వీటిలో కూడా ఎక్కువగా ఉత్పత్తి చేయడం అవసరం, దాని దృష్ట్యా మన రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న మొలాసిస్ బయటికి పోకుండా చర్యలు తీసుకోవడమే కాకుండా మిగతా రాష్ట్రాలలో ఏవైతే రాష్ట్రాల నుంచి మనం తీసుకోగలమో ఆయా రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకునే విధంగా కూడా చూసినట్లైతే క్యాటిల్ ఫీల్డ్ తక్కువ ధరకు అమ్మడానికి అవకాశం ఉంటుంది . ఎందుకంటే మొలాసిస్ ఉత్పత్తి తగ్గేకొద్ది ధరలు పెరుగుతాయి . ఈ యొక్క ధరలు పెరిగే అవకాశం తగ్గించాలంటే వేరే రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవడమే కాకుండా మన రాష్ట్రంలో నుంచి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి కాకుండా చూడటం కోసం ఈ చట్టం ద్వారా మనం తెచ్చేటటువంటి పద్ధతిని అవలంభిస్తూ వేరే రాష్ట్రాల ద్వారా కూడా ఇంకా దిగుమతి చేసుకునే అవకాశాల్ని చూస్తూ మరి సభ్యులు శర్మగారు చేసిన సూచనను సహకార చక్కెర ఫ్యాక్టరీలో ఉన్న మొలాసిస్ ఉత్పత్తిని మనమే తీసుకునే విధంగా ఎక్కువ ధరలో తీసుకునే విధంగా చేసినట్లైతే దానికి కొంత సబ్సిడీ ఇచ్చి కూడా వేరే ఫ్యాక్టరీలకు, క్యాటిల్ ఫీల్డ్‌కు కూడా సప్లై చేసే ఆలోచనను మంత్రివర్యులు చేయవలసిందిగా కోరుతూ మరి ఈ చట్టానికి అమెండుమెంటు తీసుకు వచ్చినందుకు ప్రభుత్వాన్ని, మంత్రిగారిని అభినందిస్తూ నేను దీన్ని సంపూర్ణంగా సమర్థిస్తున్నాను .

మ. 12.40

శ్రీ కొణతాల రామకృష్ణ : అధ్యక్షా, గౌరవ సభ్యులంతా కూడా ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నందుకు నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా సుగర్‌కేన్ పంటకు సంబందించినటువంటి మినిమమ్ ప్రైస్ విషయంలో, కో ఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీల్లో వున్నటువంటి మొలాసిస్ ద్వారా వారికి లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలనేటటువంటి ముఖ్య అంశాలను వారు వెలిబుచ్చడం జరిగింది. రాష్ట్రానికి గత యేడాది నుండి, మన దేశంలోనే కాదు, ప్రపంచ వ్యాప్తంగా పంచదార ధర విపరీతంగా తగ్గిపోయినటువంటి పరిస్థితులేర్పడినాయి. దీని వల్ల పూర్తిగా సుగర్ ఫ్యాక్టరీలు ఇబ్బందులు పడే పరిస్థితుల్లో, చెరుకు రైతుకు అసలు మినిమమ్ ప్రైస్ కూడా ఇవ్వలేనటువంటి పరిస్థితుల్లో చాలా ఫ్యాక్టరీలున్నాయి. గత యేడాది, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఒక నిర్ణయం తీసుకుని, చెరుకు క్రషింగ్ చేయడానికి కూడా ఫ్యాక్టరీలు ముందుకు రాక, మూసివేసే పరిస్థితుల్లో, నష్టాలున్నాయని చెప్పి, వారు ఆఖరి చెరుకు గడ వరకు క్రషింగ్ చేయాలి, అవసరమైతే ఇంకా రెండు మాసాల గడువు అదనంగా పొడగించమని చెప్పి, ఆదేశాలివ్వడమే కాకుండా, ఏదైతే అగ్రిమెంట్ కాని చెరుకు వుందో, ఆ అగ్రిమెంటు కాని చెరుకుకు టన్నుకు వంద రూపాయల చొప్పున ఈ ప్రభుత్వం ఇస్తుందని వారందరికి కూడా ప్రైవేటు గాని, కో ఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీలు గాని, వారందరికి వర్తించేటట్టు ఆదేశాలు జారీ చేసి, అందు నిమిత్తమై సుమారు రూ. 62.00 కోట్లు గత యేడాది, ప్రభుత్వం చెరుకు పంట రైతులను ఆదుకోవడానికి కావల్సినటువంటి చర్యలన్నీ కూడా, ఎక్కడా వదలకుండా తీసుకోవడం జరిగింది. అదే గతంలోచూస్తే, ఇటువంటి పరిస్థితి ఎదురైనప్పుడు, ఫ్యాక్టరీలనే అమ్మి వేశారు. గత ప్రభుత్వ పరిస్థితి సభ్యులందరికీ తెలుసు. చాలా కో ఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీలను అమ్మివేసినటువంటి పరిస్థితి వుంది. మేమైతే, అటువంటి చర్యలకు పూనుకొనలేదు. కో ఆపరేటివ్ వ్యవస్థను నిలబెట్టాలనే ఉద్దేశంతో, అప్పుడు మూసివేసినటువంటి చెరుకు పరిశ్రమలు కో ఆపరేటివ్ సెక్టార్స్‌ను కూడా తెరపించి, వాళ్లకు కావల్సిన వనరులను సమకూర్చి, అవి తెరిపించే ఏర్పాటు చేయడం కూడా జరిగింది. ఎందుకంటే కో ఆపరేటివ్ వ్యవస్థను సజీవంగా వుంచి బలపేతం చేయాలనే ఒక ముఖ్యమైనటువంటి మౌలిక సూత్రంతో ఈ ప్రభుత్వం పనిచేస్తుందని నేను మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం కూడా ఇదే పరిస్థితి వుంది. చెరుకు రైతులకు గిట్టుబాటు ధర లేక పేమెంట్స్ రానటువంటి పరిస్థితి వుంది. మొన్ననే సమావేశం ఏర్పాటు చేసి, ప్రైవేట్ ఫ్యాక్టరీలకు పేమెంట్ ఇవ్వాలనేటటువంటి ఆదేశాలివ్వడం జరిగింది. ప్రభుత్వ పరంగా వున్నటువంటి కో ఆపరేటివ్ సుగర్స్ ఫ్యాక్టరీలు ఏవైతే వున్నాయో, వీటికి సంబంధించి కూడా ఈ ఏడాది సుమారు రూ.62.00 కోట్ల రూపాయల బకాయిలు వున్నాయి. వాటిని కూడా చెల్లించడానికి కావల్సినటువంటి ఏర్పాటును ప్రభుత్వం చేసింది. వాటికి కావల్సినటువంటి డబ్బును ప్రభుత్వం వివిధ రకాలుగా ఏర్పాటు చేసి, రెండు వాయిదాల్లో వారికి పూర్తి చెల్లింపుకు కావల్సినటువంటి డబ్బును ఇచ్చేందుకు గౌరవ ముఖ్యమంత్రి గారు ఇటీవలే నిర్వహించిన సమావేశంలో నిర్ణయం తీసుకుని, వెంటనే ఆదేశాలు కూడా జారీ చేయడం జరిగింది. అంతేగాకుండా, చెరుకు కో ఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీలకు సంబంధించి ఇప్పుడే, గౌరవ సభ్యులు, శ్రీ యం.వి.యస్.శర్మ గారు మాట్లాడుతూ, ఆ విషయమై, చెరుకు ఫ్యాక్టరీల్లో మొలాసిస్ ఉత్పత్తి అవుతుందో, ఈ రకమైన నియంత్రణ వల్ల వారికి ధరలు తగ్గిపోకుండా, ఎవరూ కొనుక్కునే ప్రయత్నం ఏమి చేయకుండా, వీటిని ప్రొటెక్టు చేయాలనే ఏదైతే సూచనను వారు చేశారో, ఈ సూచనను గతంలో మంత్రి వర్గ సమావేశంలో చర్చకు వచ్చినప్పుడే, కో ఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీలకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా, వాటికి కావల్సిన చ ర్యలు తీసుకోవాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ విషయాన్ని, రూల్స్‌లో నోటిఫికే షన్ అయ్యేటప్పుడు తగు చర్యలు కూడా వీటిని దృష్టిలో పెట్టుకుని తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మీ ద్వారా నేను

తెలియజేస్తున్నాను. దీనితో పాటు ఈ ప్రభుత్వ నిర్ణయం ఏమిటంటే, కో ఆపరేటివ్ ఫ్యాక్టరీలు బలోపేతం కావడానికి కో జనరేషన్ కూడా కూడా ప్రతి కో ఆపరేటివ్ ఫ్యాక్టరీలో ప్రవేశపెట్టాలని, అంతే గాకుండా ఈ డిస్టిలరీస్ కూడా కో ఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీలకు వుండాలని, అందుగురించే ఈరోజున ప్రైవేట్ చక్కెర పరిశ్రమలు ఇటువంటి పంచదార ధర తగ్గిపోయినా, వారికి లాభాలు వచ్చి రైతులకు ఇబ్బంది లేకుండా చేయగల్గే పరిస్థితులున్నాయి. కో ఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీల కన్న, ప్రైవేటు ఫ్యాక్టరీలు చూస్తే, చాలా బాగా లాభాల బాటలో నడుస్తున్నాయి. వాటి విషయంలో ఇదొక కారణం. అందువల్ల, అన్నిట్లో కూడా డిస్టిలరీస్ పెట్టాలనే ఆలోచనలో ప్రభుత్వం వుంది. త్వరలో వాటికి కావల్సినటువంటి తగిన ఏర్పాట్లు కూడా చేయడానికి, వాటిని ఆధునీకరించి కో జనరేషన్‌ను పెట్టే ఏర్పాట్లు కూడా అన్నీ జరుగుతున్నాయని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తూ, మరొకసారి, ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమెదించినందుకు మీ ద్వారా గౌరవ సభ్యులకు నా అభినందనలు తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: Now, the Question is :

'' The Andhra Pradesh Excise (Amendment) Bill, 2008" be taken into Consideration.

(Pause)

The motion was adopted and the Bill was Considered.

MR. CHAIRMAN: Now, I will put the clauses to vote.

There are no amendments to Clauses-2 and 3, Clause-1, Enacting Formula and Long Title and they are before the House.

Now, the question is:

"That Clauses-2 and 3, Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses-2 and 3, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

MR. CHAIRMAN : Now, I will request the Minister to move the Bill for Passing.

SRI KONATHALA RAMAKRISHNA: Sir, I beg to move :

"That the Andhra Pradesh Excise (Amendment) Bill, 2008 be Passed."

MR. CHAIRMAN: Motion moved. Now, the question is :

"That the Andhra Pradesh Excise (Amendment) Bill, 2008 be Passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

## 2. 2008, ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ (సవరణ) బిల్లు
(శాసన సభ ఆమోదించిన విధంగా)

SRI VANAMA VENKATESWARA RAO (MINISTER FOR VAIDYA VIDHANA PARISHAD) : Sir, I beg to move :

'' The Andhra Pradesh Vaidya Vidhana Parishad (Amendment) Bill, 2008 be taken into Consideration."

MR. CHAIRMAN : Motion moved. Now, discussion on the Bill. I will ask the Minister to explain the salient features of the Bill.

శ్రీ వనమా వెంకటేశ్వరరావు : అధ్యక్షా, లోగడ వైద్య విధాన పరిషత్ అనేది ఒక ప్రత్యేక పరిస్థితుల్లో ఉద్భవించింది. 1986 వ సంవత్సరంలో ఇందు నిమిత్తం ఒక చట్టాన్ని చేయడం జరిగింది. ఆనాడు, ఏరియా హాస్పిటల్స్‌ను 30 పడకల నుంచి 350 పడకలకు పెంచి వాటిని బలోపేతం చేయాలని, వైద్య సేవలు పేద ప్రజలకు అందుబాటులో వుండాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా జిల్లా హాస్పిటల్స్ గాని, డివిజినల్ హాస్పిటల్స్ గాని, ఇందాక నేను చెప్పినట్లుగా, 30 beded to 350 beded గా పెంచే విషయంలో గాని, అన్ని విధాలైనటువంటి వైద్య సేవలు పేదవారికి అందించాలనే ఉద్దేశంతో ఆనాడు ప్రత్యేక పరిస్థితులో 1986 వ సంవత్సరంలో ఒక చట్టం చేసి ఆమోదించడం జరిగింది. దీని ముఖ్య ఉద్దేశమేమిటంటే, మొదట బిల్లును ఆమోదించిన తరువాత 1.3.1987 నుండి వైద్య విధాన పరిషత్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటి వరకు 142 హాస్పిటల్స్‌తో ప్రారంభించబడినటువంటి ఈ వైద్య విధాన పరిషత్, ఈనాడు 233 హాస్పిటల్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందిస్తోంది. ఈ చట్టం ప్రకారమైతే ఆ విధంగా చేయడం జరిగింది కానీ, ఉద్యోగుల సర్వీసు నిబంధనలు ఏర్పడక పోవడం, పెన్షన్‌లకు సంబంధించిన సందేహాలు మొదలైనటువంటివి తీరకపోవడం, పరిపాలనాపరమైన పరిస్థితుల వలన విలీన ప్రక్రియలో తీవ్ర జాప్యం జరిగింది. వైద్య విధాన పరిషత్‌లో మొత్తం పనిచేస్తున్నటువంటి సిబ్బందిలో, 90% మంది ఉద్యోగులు వైద్య శాఖ నుండి డిప్యుటేషన్ పద్ధతిలో వచ్చినటువంటి వారే. అందువల్ల, ఈ చట్టంలోని నిబంధనల ప్రకారం వారిని పరిషత్‌లో విలీనం చేయడానికి వీలు పడలేదు. అంతేగాక, వారి మాతృ శాఖలో డిప్యుటేషన్ పై పరిషత్‌లో పనిచేస్తున్నటువంటి ఉద్యోగులను తిరిగి చేర్చుకునేందుకు వీలు లేనందున, వారిని తిరిగి పంపించేందుకు ఏర్పడని పరిస్థితి ఎదురైంది. ఈ పరిస్థితుల్లో ఖాళీ పోస్టుల్లో సిబ్బందిని నియమించుకునే అవకాశం ఏర్పడలేదు. వీలైనంత త్వరలో ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ స్థాయిని పెంచే తక్షణ ఆవశ్యకత వుంది. ఎందుకంటే, దీని వల్ల ఇంకా క్రొత్త, క్రొత్త పోస్టులు రావడం కోసం గాని, ఇంకా దీన్ని అభివృద్ధి చేసుకునేందుకు కాని ప్రత్యేక వీలు కల్గుతుంది. అందువల్ల ప్రత్యేక పరిస్థితుల్లో ఈ బిల్లును ఆనాడు చేయడం వలన ఆరోగ్య శాఖ డైరెక్టరు కార్యాలయం నుండి ఈ వైద్య విధాన పరిషత్‌కు డిప్యుటేషన్ పద్ధతిపై వచ్చినటువంటి ఉద్యోగులందరూ విలీనం కానున్నారు. ఇప్పుడు చెప్పినటువంటి కారణాల వల్ల, ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. ఉద్యోగస్థులకు ఈ బిల్లు వలన చాలా ప్రయోజనం కల్గుతుంది. వారికి పెన్షన్ సౌకర్యం, సర్వీసు నిబంధనలు మొదలైన వాటిని సాకారం చేయడం కొరకు ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. దీని వల్ల వైద్య విధాన పరిషత్‌ను ఇప్పుడు వున్న దాని కంటే ఇంకా బలోపేతం చేయడానికి అవకాశం వుంటుందని చెప్పి గౌరవ సభ్యులకు తెలియజేస్తూ, ఈ బిల్లును ఆమోదించవలసిందిగా మీ ద్వారా నేను గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

డా. కోల రాజ్యలక్ష్మి: అధ్యక్షా, ఈనాడు ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ 29 చట్టాన్ని, దాన్ని సవరించడానికి చేసే ఈ బిల్లుపై మాట్లాడడానికి నాకు అవకాశం కల్పించినందుకు మీకు నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఇందాక గౌరవ మంత్రి గారు చెప్పినట్టుగా, ఈ చట్టం 1986వ సంవత్సరంలో వచ్చినప్పుడు రాష్ట్రంలోని అన్ని హాస్పిటల్స్ 350 బెడెడ్ హాస్పిటల్స్‌గా నిర్మించడమే కాకుండా, వాటికి కావలిసిన భవనాలు, వసతులు కల్పించడం కోసం, ఇంకా అన్ని విధాలుగా చేయడం జరిగింది. ఐతే, ముఖ్యోద్దేశం ప్రకారం మంచి వైద్య సదుపాయాలు, జిల్లా, తాలుకాల్లో వుండే హాస్పిటల్స్‌లో కల్పించాలనే ఉద్దేశంతో చేసిన ఈ చట్టానికి ప్రత్యేకంగా ఏ విధమైన సర్వీసు రూల్స్‌ను ప్రవేశపెట్టే విషయంలో ఆనాటి ప్రభుత్వం ఆలోచించలేదు.

మ.12.50

1986 వ సంవత్సరంలో తయారు చేసిన చట్టాన్ని గురించి 2000 వరకు ఆలోచించినవారు లేరు. 2000 వ సంవత్సరం నాటికి సర్వీస్ రూల్స్ చెయ్యాలి అన్న అభిప్రాయం ఉన్నా, 2003 వ సంవత్సరం వరకు చెయ్యలేదు. 1986లో ఆయా హాస్పిటల్స్‌లో పనిచేస్తున్నవారందరూ ఏపివివిపి కి డెప్యూటేషన్ మీద వచ్చినట్లుగా పరిగణనలోకి తీసుకోవడం జరిగింది. ఆ చట్టంలో కూడా ఎవరు అక్కడ పనిచేస్తున్నారో వారివరకే వర్తించింది. 1986 తరువాత వచ్చిన వాళ్లు తిరిగి ఏపివివిపి కి రావడానికి అవకాశం లేకుండా పోయింది. అందువల్ల అక్కడ వచ్చిన వాళ్ల అభీష్టం మేరకు వారికి 2003 లో ప్రభుత్వం ఒక మెమో ఇచ్చింది. అయినా కూడా అది వెలుగు చూడలేదు. దాదాపు ఇరవై సంవత్సరాలు వైద్యులు గానీ, మిగతా సిబ్బందిగానీ ఏ విధమైన సర్వీసు రూల్సు లేకుండా ఏపివివిపి లో ఉన్నారు. ఈమధ్య కాలంలో ఏపివివిపికి డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ జరగలేదు. కాబట్టి మెడికల్ సర్వీసెస్‌లో ఉండి ఏపివివిపి కి వచ్చినవాళ్లే ఇందులో ఉండడం జరిగింది. అందుకని ఇక్కడ చాలా పోస్టులు ఖాళీలుగా ఉన్నాయి. 2006 నుండి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత అనేక మౌలిక సదుపాయాలు చేసుకోవడానికి అవకాశం వచ్చింది. DFID నుండి దాదాపు రు. 5వేల కోట్లు, ఆర్‌సిహెచ్ - 2 గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి తొమ్మిదివేల కోట్లు, సమప్ సెంటర్లు రావడం జరిగింది. ఏరియా హాస్పిటల్స్‌లోనూ, తాలూకా హాస్పిటల్స్‌లోనూ, వైద్య సదుపాయాలు గణనీయంగా పెరగడం వల్ల ఇంతకు మునుపు రానివారు కూడా ఆయా హాస్పిటల్స్‌లో పనిచేయడానికి ఇష్ట పడుతున్నారు. పాత పరికరాలను తీసివేసి సి.టి. స్కాన్‌లను, బ్లడ్ బ్యాంకులను కూడా ఏర్పాటు చేసి అన్ని విధాలుగా మెరుగుగా చేస్తున్నందువల్ల కొంతమంది ఇక్కడకు రావడానికి ఇష్టపడుతున్నారు. ఈవిధంగా దాదాపు 5 వేల మంది ఏపివివిపి లో విలీనమయ్యారు. కానీ, ఇంకా మూడు వేల మంది వారి విల్లింగ్‌నెస్ ఇవ్వలేదు. ఇదిగాక, దాదాపు రెండు వేల మందిని డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ చెయ్యడం జరిగింది. దాదాపు 10,500 మంది స్టాఫ్‌లో డైరెక్ట్‌గా ఏపివివిపి కింద రిక్రూట్‌చేసుకున్నవాళ్లు కేవలం 2000 మంది మాత్రమే. ఇష్టం ఉన్నవారిని మెడికల్ సర్వీసెస్ నుండి గానీ, మెడికల్ ఎడ్యుకేషన్ నుండి గానీ ఇక్కడకు తీసుకోవాలన్న ఉద్దేశ్యంతో వైద్య సంఘాలతో చర్చించి వారికి ఇంకొక అవకాశమివ్వాలన్న ఉద్దేశ్యంతో ఇంకొక మెమో ఇవ్వడం జరిగింది. కానీ, చట్ట పరిధిలో ఒకేసారి తీసుకోవాలన్న నిబంధన ఉన్నందువల్ల, న్యాయపరమైన చిక్కులు ఉన్నందువల్ల దీనిని అధిగమించడానికి వారికి మరొక అవకాశమివ్వడానికి ఈ చట్టం రూపొందించబడింది. ఈ చట్టం వచ్చిన తరువాత కూడా చాలా మందికి సందేహాలు ఉన్నాయి. ఆర్డినెన్స్ రాకముందు, వచ్చిన తరువాత కూడా ఉద్యోగసంఘాలు యాజిటేట్ చేస్తున్నాయి. దానికి కారణమేమిటంటే సర్వీసు రూల్సు ఇంతవరకు ప్రత్యేకించి వ్రాయలేదు. మనం సర్వీసు రూల్సు గనక వ్రాసుకుంటే ఆ అపోహలన్నీ తొలగిపోతాయి. వారం రోజుల క్రితం కూడా వైద్య సిబ్బంది స్ట్రైక్ నోటీసు ఇచ్చారు. కానీ, అవి లేకుండా చూసుకోవాలి. అల్‌రెడీ కొంత మంది ఏపివివిపి లో ఉన్నారు. కొంతమంది డెప్యుటేషన్ మీద వచ్చారు. తరువాత కొంతమందిని తీసుకోబోతున్నాము.

వీరి సీనియారిటీ ఎక్కడ ఉంటుంది. అనేది మనం ఆలోచించి, వైద్య సంఘాలతో చర్చించి సర్వీసు రూల్సు గనక చేయగలిగినట్లైతే మనం వేరే చోట ఉన్న నిష్ణాతులైన వైద్యులను ఇక్కడకు రప్పించి వారి అనుభవాలను క్రోడీకరించి ఈ హాస్పిటల్స్ మరింత సమర్థవంతంగా పనిచేయించగలుగుతాము. అందువల్ల ఈ బిల్లును నేను మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాను. ఇరవై సంవత్సరాలుగా చేయని పనిని ఈ ప్రభుత్వం వారు చేస్తున్నందుకు నేను అభినందిస్తూ , ఇందులో ఉన్న చిన్న చిన్న అవాంతరాలను కూడా అధిగమిస్తూ సాగిపోవాలని కోరుకుంటున్నాను.

(అధికార పక్షం నుండి హర్షధ్వానాలు వ్యక్తమయ్యాయి)

శ్రీ పాతూరి సుధాకరరెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్న హాస్పిటల్స్ అన్నీ కలిపి వైద్యవిధాన పరిషత్ గా 1986 వ సంవత్సరంలో రూపకల్పన జరిగింది. ఆనాటినుండి హెల్త్ డిపార్టుమెంట్‌లో ఉన్న సిబ్బంది డెప్యుటేషన్‌లో పనిచేస్తున్నారు. డిప్యుటేషన్‌లో పనిచేయడం వల్ల ఈ శాఖలో ప్రమోషన్ రాకుండా పోయింది. అటు వైద్యవిధాన పరిషత్‌లో విలీనం కాకపోవడం వల్ల అక్కడ సీనియారిటీ రాకుండా పోయింది. విలీనం చెయ్యడానికి ఈ బిల్లు ప్రవేశపెడుతున్నాము కాబట్టి, ఎటువంటి లీగల్ కాంప్లికేషన్స్ రాకుండా ఉండాలనే సంకల్పంతో ఈ బిల్లు రావడం సంతోషకరం . అయితే ఇందులో మాకు కొన్ని సందేహాలు ఉన్నాయి. కొంత మంది ఈమధ్య డైరెక్ట్‌గా రిక్రూట్ కావడం జరిగింది. ఇప్పుడు వీళ్లందరినీ విలీనం చెయ్యడం వల్ల సీనియారిటీ ఎక్కడనుండి పరిగణనలోకి వస్తుంది ? జాయిన్ అయినప్పటినుండి వస్తుందా? లేక విలీనం అయినప్పటినుండి పరిగణనలోకి వస్తుందా? విద్యాసంస్థలలో అయితే ఎయిడెడ్ విద్యాసంస్థలలో నుండి ప్రభుత్వ యాజమాన్యంలోకి విలీనం అయినప్పుడు 50 శాతం సర్వీసు మాత్రమే పరిగణనలోకి వస్తుంది. కాబట్టి అటువంటి నిబంధనలు ఏమన్నా రూపకల్పన జరిగే అవకాశముంటుందా? అలా కాకుండా వారి సర్వీసుకు ప్రొటెక్షన్ ఉండేటట్లుగా చేసిన ట్లైతే ఉద్యోగస్తులకు లాభసాటిగా ఉంటుంది. ఫర్దర్‌గా ప్రమోషన్లలో నాణ్యమైన వారు లభించే అవకాశం ఉంటుంది. ఆ విధంగా ఉండేటుట్లు బిల్లులో సవరణ చేయవలసిందిగా కోరుతూ ఈ బిల్లును సమర్థిస్తున్నాము.

డా. రాయపాటి శ్రీనివాస్ : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి డా. వై.యస్. రాజశేఖరరెడ్డి గారు మెడికల్ హెల్త్‌కు సంబంధించినటువంటి సౌకర్యాలను రాష్ట్ర ప్రజలకు అందించడంలో భాగంగా చేపట్టినటువంటి అనేక కార్యక్రమాలలో ప్రస్తుతం ప్రవేశపెట్టినటువంటి బిల్లు ఒకటి. ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ లో ఇరవై సంవత్సరాలకు పైగా అనేకమంది డెప్యుటేషన్ మీద పనిచేస్తున్నప్పటికీ ఇందులో విలీనం కాలేదు. సర్వీసు రూల్స్ కూడా వారికి వర్తించని పరిస్థితులలో ఈ నాడు ఈ బిల్లు ద్వారా వారికి ఆప్షన్ ఇస్తూ ఏపివివిపి లో కంటిన్యూ అవదల్చుకుంటే అవమని చెప్పడం జరిగింది.

మ. 1.00

ఒర్జినల్‌గా వాళ్లు అందరు కూడా డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ క్రింద అపాయింటుమెంటు అయిన వారు ఉన్నారు. కాబట్టి వారు ఇక్కడ కొనసాగాలా లేదా బ్యాక్ వెళ్లాలా అటువంటి ఆప్షన్ ఇస్తూ దీనికి సంబంధించి ఈ మధ్య కాలంలో రిక్రూట్‌మెంటు కొంత చేశారు. మెడికల్ ఎడ్యుకేషన్‌లో, వెద్య విధాన పరిషత్తు లో, ప్రయిమరీ హెల్త్ సెంటర్సులో ఎంతమందని రిక్రూట్ చేస్తున్నా కూడా ఇంకా అనేక ఖాళీలు ఉంటున్నటువంటి పరిస్థితులలో సర్వీస్ రెగ్యులేషన్ అందరికి వచ్చే విధంగా అన్ని పోస్టులు కూడా భర్తీ చేసే విధంగా వైద్య విధాన పరిషత్తు స్ట్రెంథన్ చేసే విధంగా ఈ కార్యక్రమం ఉపయోగ పడుతుందని మంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి ఈ బిల్లును సమర్దిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పోచంరెడ్డి సుబ్బారెడ్డి: అధ్యక్షా, 1986 నుంచి 2008 వరకు, అంటే 22 సంవత్సరాలకు డెప్యూటేషన్ మీద ఉన్న ఉద్యోగులకు న్యాయం చేకూర్చాలని, వారి సర్వీసులను రెగ్యులర్ సర్వీసులుగా గుర్తించేటట్లు చేయాలని, ప్రవేశపెట్టిన వైద్య విధాన పరిషత్తు బిల్లుకు నేను సంపూర్ణంగా మద్దతు తెలియచేస్తున్నాను. ఇందులో హెల్త్ వర్కర్సు ఈ పరిధిలోకి వస్తారా? రారా ?అనే ఒక వివరణ మంత్రిగారు మీ ద్వారా ఇవ్వాలని కోరుతున్నాను. దీంట్లో కాంట్రాక్ట్ క్రింద పనిచేసే వాళ్లను ఇంతకుముందు డైరక్టు రిక్రూట్‌మెంటు చేసిన విషయం వచ్చింది. కాంట్రాక్టు క్రింద పనిచేసే వాళ్లు ఉన్నారు, ఔటుసోర్సింగ్ ద్వారా పనిచేసే వాళ్లు వున్నారు. డెప్యూటేషన్ మీద వాళ్లను మనం విలీనం చేసుకున్నప్పుడు అంటే ఆరోగ్యశాఖలో పనిచేస్తున్నప్పుడు కూడా వాళ్లు వైద్య విధాన పరిషత్తులోకి డెప్యూటేషన్‌లో పనిచేస్తున్నపుడు నాకు ఉన్న అనుమానం ఏమంటే ఉద్యోగ సంఘాలతో చర్చించిన తరువాత ఈ బిల్లు ప్రవేశపెడుతున్నారా? దీని తరువాత ఉద్యోగ సంఘాలతో చర్చిస్తారా అనే విషయాన్ని మంత్రిగారు చెప్పాలిసినటువంటి అవసరం వుంది . డెప్యూటేషన్ మీద పనిచేసినా ,కాంట్రాక్టు కింద పనిచేసిన వాళ్లను రెగ్యులర్ చేసుకోవలన్నా మొత్తం సర్వీసును పరిగణలోకి తీసుకున్నప్పుడు మాత్రమే వాళ్లకి న్యాయం జరగుతుందని మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఆసుపత్రులలో పనిచేసే వాళ్లను డెప్యూటేషన్ మీద ఉన్న వాళ్లు కాబట్టి వాళ్ల జాయినింగ్ డేట్‌నే సీనియారిటిగా తీసుకొనే పద్దతిలో వారితో చర్చలు జరిపి ఉద్యోగులకు మేలు చేకూర్చే పద్దతిలో ఈ బిల్లును నేను సంపూర్ణంగా మద్దతు ప్రకటిస్తున్నాను.

శ్రీ ఎం .వి.ఎస్.శర్మ: అధ్యక్షా, ఈ బిల్లును సమర్దిస్తూ రెండు వివరణలను మంత్రిగారిని కోరుతున్నాను. మొదటిది వైద్య సర్వీసులను మొత్తం ఈ చట్టం తరువాత వైద్య విధాన పరిషత్తు సర్వీసెస్ పేరుగా, మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ పేరుగా మారిన పరిస్థితి వస్తుంది. ఇప్పుడు విద్యాశాఖలో రకరకాల సర్వీస్‌ల్లోకి ఉపాధ్యాయులు అందరు మారినందువల్ల కోర్టు కేసులు, వివాదాలు అక్కడ పెరిగినాయి. ఇక్కడ కూడ అటువంటి ప్రమాదం వచ్చే అవకాశం వుందనేది నా అభిప్రాయం . దానిని నివారించడానికి సర్వీస్ రూల్సు ఫ్రేమ్ చేసినవి కామన్‌గా వుండే విధంగా ఉండాలని నేను కోరుతున్నాను. వైద్య విధాన పరిషత్తులోకి కాంట్రాక్టు పద్దతిన తీసుకున్న ఉద్యోగులు ఇంటర్వ్యూ , టెస్టు అన్నీ పూర్తి చేసిన తరువాత వాళ్లకి ఇప్పుడు రెగ్యులరైజ్ చేయకుండా కాంట్రాక్టు పద్దతిన కొనసాగిస్తున్నారు రిక్రూట్‌మెంటు విధానానికి ఆదర్శ ఎంప్లాయిర్‌గా ఉండవలసిన ప్రభుత్వం అనుసరించాల్సిన పద్దతి అది కాదు. వాళ్లు అందరిని రెగ్యులర్ చేసి ఈ బిల్లు తరువాత వారి కాన్ఫిడెన్సు పెరగాలి. ఇందులోవున్న దాని ప్రకారం అసోషియేషన్సుతో చర్చించి అనుభవాలు తీసుకొనే వాళ్లు చేసినట్లు వుంది. అలాగే మళ్లా, మళ్లా ఆప్షన్సు ఇచ్చే దానికి కూడా ఈ చట్టం అవకాశం ఇస్తుంది. ఒక ఫ్లెక్సిబుల్టి అట్టి పెట్టుకున్నారు అది మంచిదే. రెండు కుటుంబాలుగా డివైడ్ చేసే ప్రక్రియ ,అది భవిషత్తులో ఎటువంటి లీగల్ కాంప్లికేషన్సు రాకుండా వుండే విధంగా తగిన జాగ్రర్తలతోటి ఉద్యోగులకు మేలు చేయాలని వాళ్లందరిని రెగ్యులరైజ్ చేసే దానికి, దీనితోబాటు తగిన నిర్ణయాలు చేయాలని నేను కోరుతున్నాను.

శ్రీ సి.సీతారాములు: అధ్యక్షా, ఈ బిల్లును సమర్దిస్తూనే కొన్ని విషయాలు మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఇందులో ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్‌లో పనిచేయుటకు ఇష్టపడుచున్నట్టి ఉద్యోగుల నుండి వారి సేవలను ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్‌లో విలీనం చేయుటకై వారి అభీష్టమును కోరవచ్చును అని వున్నది. అభీష్టమును కోరవచ్చును అంటే వాళ్ల కోరిక మేరకు అని అర్దం . పెద్దలు మాట్లాడినటువంటి

దాంట్లో ఈ బిల్లును ఆధారం చేసుకొని అందరిని అబ్జార్బు చేసుకోవచ్చునని అర్థం వస్తున్నది. అంటే మీరు అభీష్టం అని ఈ బిల్లులో ప్రవేశపెట్టారు . ఇంకో అభిప్రాయం ఏమంటే అసలు ఎంతమంది వున్నారు ఇట్లాంటి వాళ్లు , ఆ సంఖ్య కూడా అర్థం కావాలి. నాకు తెలిసిన సమాచారం ప్రకారం 10, 12 వేల మంది వున్నారని, కొద్దిమంది వ్యక్తుల విషయం కాదు ఇది. కొన్ని వేల మంది ఉద్యోగులు డెప్యూటేషన్ మీద పనిచేస్తున్నట్టు చెబుతున్నారు. అసలు ఎన్ని వేల మంది డెప్యూటేషన్ మీద పనిచేస్తున్నారు వాటియొక్క వివరాలు తెలియచేయడం మంచిదని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అనుమానాలు నివృత్తి కావాలంటే సహజంగా వాళ్ల సంఘాలతో, వాళ్ల నాయకత్వంతో ద్వారా చర్చిస్తే, వాళ్ల అభిప్రాయలు తెలియచేయటానికి అవకాశం వుంటుంది. మరి వాళ్లతో చర్చించారా, డెమోక్రెటిక్‌గా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. కాని ఆదేశాలు ఇచ్చుకుంటూ పోతే ఆంధోళనలు బయట జరుగుతాయి. అందుకని ఆంధోళనలకు , అనుమానాలకు అవకాశం లేకుండా తగు విధమైన న్యాయం చేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను. వీటితోబాటు పెద్దలు రాజ్యలక్ష్మిగారు చెప్పారు 1986 చట్టంలో ఈ అంశాలు అన్నీటితోబాటు వైద్య విధాన పరిషత్ సంబంధించిన ఆసుపత్రులు, దానియొక్క పర్యవేక్షణ, దానియొక్క అభివృద్ధి , దీనికి సంబంధించి అంశాలు కూడా ఉన్నాయి అని, కాని ఆసుపత్రులు మాత్రం చాలా దారుణంగా వున్నాయి, ప్రభుత్వం దాని మీద కూడా దృష్టి పెట్టాలి. నేను ఈ మధ్య భువనగిరి ఆసుపత్రికి వెళ్లాను, అసలు డాక్టర్సు ఎవరు వుండడం లేదు అక్కడ, కొన్ని పోస్టులు ఖాళీగా వున్నాయి, అక్కడ వున్నవాళ్లు, వుండరు. అంతా హైద్రాబాదులో వుంటున్నారు. ఏ చిన్న వైద్యానికి పోయినా కూడా హైద్రాబాదు పొమ్మని రాసి పంపిస్తున్నారు. అది సుమారు 150 పడకల ఆసుపత్రి, బెడ్సు ఖాళిగా వుంటాయి, డాక్టర్సు ఎవరు వుండరు, మూత్ర శాలలు, బాత్‌రూమ్‌లు, లెట్రిన్సు ,చాలా దౌర్భాగ్యంగా వున్నాయి. చిన్న చిన్న విషయాల్లో కూడా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవడం లేదు. నేను భువనగిరి ఆసుపత్రి విజిట్ చేసి వైద్య విధాన పరిషత్తు కమీషనర్‌గారికి లెటరు వ్రాస్తే, నా లెటరు బేస్ చేసుకొని, వారు కూడా విజిట్‌చేసి వచ్చారు. నాకు లెటరు వ్రాసినారు, మీరు చూచి వచ్చిన విషయాలుఅన్ని వాస్తవం మేము చర్యలు తీసుకుంటామని లెటరు వ్రాసినారు తప్ప, చర్యలు మాత్రము లేవు. అందుకని ప్రజలకు ఆసుపత్రుల మీద కూడా విశ్వాసం కల్పించాలి, విశ్వాసం కల్పించకపోతే న్యాయం జరగదు. అదే విధంగా నెల్లూరు జిల్లా గూడూరు ఏరియా ఆసుపత్రి వున్నది. ఆ సూపరింటెండెంటు అవినీతి పరుడని, అనేక అక్రమాలు చేశాడని, పెద్దఎత్తున ఆంధోళనలు జరుగుతున్నాయి. ఆయన మీద యాక్షన్ తీసుకొమని ప్రభుత్వానికి నేను కూడా లెటరు ఇచ్చాను. చేసిన తప్పులు నిర్ధారణ అయినాయి, కాని ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. నేను కోరేది ఏమంటే ప్రభుత్వం బిల్లులను ప్రవేశ పెట్టేటప్పుడు ఆసుపత్రులలో వున్నటువంటి ఇబ్బందులను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకురావలని ఉద్దేశ్యంతోటి ఈ విషయాలను తమరి దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఈ లోపాన్ని కూడా సవరిస్తే మంచిది, బిల్లులో వున్నటువంటి లోపాలని కూడా సవరించి తగిన విధంగా వ్యవహరించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

మ. 1.10

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : ఈ రోజు ప్రవేశపెట్టిన బిల్లులో రెండు మూడు సందేహాలు తీర్చవల సిందిగా కోరుతున్నాను. ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్తులో మొత్తం వుండే హాస్పిటల్స్ అన్నింటిలో ప్రస్తుతం ఎన్ని పోస్టులు వున్నాయి? ఎంతమంది డెప్యుటేషన్స్ మీద కొనసాగుతున్నారు? మాకు తెలిసి దాదాపు 50 శాతం ఖాళీలు వున్నాయని పత్రికలు మరియు ప్రతి ఒక్కరూ కూడా చెబుతున్నారు. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ నుంచి ఎంత మంది ఇక్కడ కొనసాగుతున్నారు? అది ఒకటి చెప్పాలి.

అలాగే, డెప్యుటేషన్సు ఎబ్జార్బ్ చేసేప్పుడు నెక్స్ట్ ఇంక్రిమెంట్ ఇచ్చి పేరెంట్ డిపార్ట్‌మెంట్‌లో వచ్చే శాలరీలో గాని, ప్రమోషన్ గాని, ఇంక్రిమెంట్ గాని ఏదైనా బెనిఫిట్ ఇచ్చి ఎబ్జార్బ్ చేయబోతున్నారా?

మూడవది, ఈ డెప్యుటేషన్ సందర్భంలో వున్నటువంటి ప్రాబ్లెమ్స్ ఏమిటి అన్నది మనకంటే, ఉద్యోగ సంఘాల ప్రతినిధులకు ఖచ్చితంగా తెలుసు. ఆ ఇబ్బందులు ఏమిటి అన్నది, ఎంత సర్వీసు కౌంట్ చేస్తారు? ఏ విధంగా చేయాలి అన్న విషయాలు వారికి బాగా తెలుసు. మరి వారితో డిస్కస్ చేసి, ఈ బిల్లు ప్రవేశపెట్టారా? ఒక వేళ డిస్కస్ చేయకుండా ప్రవేశపెట్టి వుంటే, ఇది ఇంత అర్జెంట్‌గా చేయవలసిన అవసరం లేదు. తొందరలో ఎలాగూ పెడతాం కాబట్టి దీనిని సెలక్టు కమిటీకి పంపించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వనమా వెంకటేశ్వర రావు : అధ్యక్షా, మొత్తం మీద సభ్యులంతా కూడా ఈ బిల్లును సమర్థించి నందుకు నేను వారిని అభినందిస్తున్నాను. శ్రీమతి రాజ్య లక్ష్మి గారు చెప్పారు, వారు చెప్పిన విషయాన్నే చాలా మంది సభ్యులు కూడా మాట్లాడటం జరిగింది. ప్రస్తుతం ఎపివిపిలో మొత్తం సంఖ్య 13 వేల మంది. అందులో డెప్యుటేషన్స్ మీద వచ్చిన వారు 8 వేల మంది. పరిషత్తు అపాయింట్ చేసింది 3 వేల మందిని. 50 శాతం కాదండీ, 2 వేలు మాత్రమే పోస్టులు ఖాళీ వున్నాయి. ఆ రెండు వేలనూ కూడా తొందరలోనే భర్తీ చేయ డానికి ప్రయత్నం చేస్తున్నాం. ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా చొరవ తీసుకుని డాక్టర్సుకు, వైద్య సిబ్బందికీ శాలరీలు పెంచే విషయం పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది. అందువల్ల మీకు ఇందులో ఏ సందే హమూ అక్కరలేదు.

అంతేగాకుండా, రాజ్యలక్ష్మి గారు చెప్పారు. ప్రస్తుతం ఎపివిపిలో డెప్యుటేషన్సులో వచ్చిన వారిని, వచ్చినప్పుడున్న ఒరిజినల్ సీనియారిటీ ప్రకారమే నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది, వారికి అన్యాయం జరిగే ప్రసక్తి లేదు.

ఇకపోతే, భువనగిరి హాస్పిటల్ మీద ఎమ్మెల్సీ గారు చెప్పారు. దాని మీద తగు చర్య తీసుకో వడం జరుగుతుంది. సిబ్బంది మీద చర్య తీసుకోవడం జరుగుతుంది. పర్యవేక్షణ ఇంకా పెంచే ఆలోచన కూడా వుందని మనవి చేస్తున్నాను. సభ్యులందరూ చెప్పారు, ఈ బిల్లు విషయం మీద ఏమీ అనుమానం అక్కర లేదు. ఈ బిల్లు ద్వారా ఉద్యోగస్తులకు, వైద్య సిబ్బందికి, వైద్య విధాన పరిషత్తులో పనిచేసే వారందరికీ న్యాయం జరుగుతుంది, అన్ని విధాలుగా మేలు జరుగుతుంది అనే వుద్దేశ్యంతో ఈ కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశ పెట్టడం జరిగింది.

కాబట్టి గౌరవ సభ్యులందరినీ ఈ బిల్లును ఆమోదించ వలసిందిగా కోరుతున్నాను.

MR.CHAIRMAN: Now the question is:

"That the Andhra Pradesh Vaidya Vidhana Parishad (Amendment) Bill, 2008 (As passed by the A.P. Legislative Assembly) be taken into consideration"

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES 2, 3, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

MR.CHAIRMAN: There are no amendments to Clauses 2, 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

Now the Question is:

"That Clauses 2, 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

The motion was adopted and Clauses 2, 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI VANAMA VENKATESHWARA RAO: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Vaidya Vidhana Parishad (Amendment) Bill, 2008 (As passed by the A.P. Legislative Assembly) be passed"

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Vaidya Vidhana Parishad (Amendment) Bill, 2008 (As passed by the A.P. Legislative Assembly) be passed"

(Pause)

The motion was adopted and the Bill was passed.

**లఘు చర్చ**

వ్యవసాయం దానికి సంబంధించిన సమస్యల గురించి

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, ఎవరు రెస్పాన్సిబిలిటీ తీసుకుంటారు?

శ్రీ జి. చిన్నారెడ్డి (గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి) : నేను నోట్ చేసుకుని మంత్రి గారికి పంపిస్తాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, షార్ట్ డిస్కషన్, లేక 311 ఏదైనా సరే ఒకసారి తమరి ఆమోదంతో యాక్సెప్ట్ అయి ఎజెండాలోకి వచ్చిన తర్వాత when we are asked to speak they should reply immediately. ఏదో రాసుకుని వారికి పంపించి, వారు ఎప్పుడో మాకు రిప్లై పంపించడమో లేక మళ్లీ సెషన్ లో ఆన్సర్ చేయడం అనేది న్యాయం కాదు. సార్, మిమ్మల్ని చూసి మేం చాలా ఓపికగా వున్నాం. పొద్దున కూడా హౌస్ చాలా టెన్షన్‌లోకి వెడుతూ వుంటే ఈ అంశం చర్చించాలని బి.ఎ.సి. డిస్కషన్‌లో మేము పదేపదే చెప్పడం జరిగింది. శాసన సభలోనే కాదు, ఇక్కడ ఈ హౌస్‌లో కూడా చర్చించాలని. After great deleberations మేమంతా కలసి యాక్సెప్ట్ చేశాం. వారికి పని వుండవచ్చు. మేము కాదనడం లేదు. మొన్న మేము అడిగాము. ఏదో ఒక రోజు అని అడిగాము. మొన్న అడిగాము, నిన్న అడిగాము, ఈ రోజు అడిగాము, ప్రతి రోజూ మీటింగ్ ఏర్పాటు చేసుకుంటే, అదే ప్రయారిటీ అయితే He must give chance to others who will answer it ? సీనియర్ మెంబర్ ఎవరికో ఎంట్రస్ట్ చేసి, మీ అనుమతితో వారు ఆన్సర్ చేయవచ్చు. ఇది క్యాబినెట్ కంబైండ్ రెస్పాన్సిబిలిటీ. లేకపోతే మేము చీఫ్ మినిస్టరు గారిని పొద్దున అడిగేవాళ్లం. సార్, ఇది కొంచెం బాధాకరం. ఇది హౌస్‌ని డీగ్రేడ్ చేయడం. డిస్కషను మేము ప్రారంభించాం అనుకోండి, ఈ హౌస్ యొక్క గౌరవం వుండదండీ, ఇట్లా డిస్కస్ చేస్తే. మీరు ఆన్సర్ చేయించాలి సార్. లేకపోతే, He must be pulled up.

SRI G. CHINNA REDDY : We will note down and answer.

శ్రీ పొగాకు యాదగిరి : అధ్యక్షా, మొట్టమొదటగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎందు కంటే అసలు ఈ అంశాన్ని ఈ రోజు తీసుకుంటారో లేదోనని నాకు అపనమ్మకం వుండేది. కాబట్టి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ నాడు రాష్ట్రంలో వ్యవసాయం విషయానికి వస్తే, ముఖ్యంగా ఎరువుల కొరత ఏర్పడింది. రోజూ చూస్తున్నాము. నిన్న కూడా స్వయంగా ముఖ్యమంత్రి గారి జిల్లా కడపలో, స్వయానా అగ్రికల్చర్ మినిస్టర్ సొంత జిల్లా అనంతపురంలో ఏ విధమైన ఆందోళనలు జరిగాయో తెలుసు. ఏ విధంగా ఎరువులు దాచిపెడితే గోదాములలోకి వెళ్లి రైతాంగం తీసుకు వచ్చారో బయట చూశాము. రాష్ట్ర వ్యాప్తంగా కూడా రైలు రోకో, రాస్తా రోకోలు చేశారు. ఎరువులు సరిగ్గా సీజనులో అందడం లేదు.

అధ్యక్షా మీకు తెలుసు. ఈ వ్యవసాయ రంగంలో ముఖ్యంగా ఖరీఫ్ సీజను, రబీ సీజను వుంటాయి. ఖరీఫ్ సీజను జూన్ మాసంలో ప్రారంభం అవుతుంది. 4 లేక 5 మాసాల వ్యత్యాసంతో ఖరీఫ్ , రబీ సీజనులు పూర్తి అవుతాయి. మన అంచనాల ప్రకారం ఈ రాష్ట్రంలో దాదాపు 34 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు ఖరీఫ్ సీజనులో, ఒక 40 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు రబీ సీజనులో అవసరం వుంది. దాదాపు ఒక 69 లేక 70 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు మనకు కావలసి వుంది. వీళ్ల దగ్గర సరైన అంచనాలు కూడా లేవు. ఏ సీజనులో ఎంత ఇవ్వాలి? ఏ సీజనుకు ఎంత తెప్పించాలి? అది ఏ విధంగా పంపిణీ చేయాలని కూడా ఒక నిర్దిష్ట మైన ప్రణాళిక వీరికి లేదని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఎరువుల పంపిణీ వ్యవస్థలో చాలా లోపాలున్నాయి. రఘు వీరా రెడ్డి గారు ఎరువుల బ్రహ్మాండంగా వున్నాయి, ఎక్కడా ఎరువుల కొరత లేదని అంటారు. ఆ రోజు నుంచి మొన్నటి వరకు కూడా అదే విధంగా అన్నారు. కాకపోతే ,చిన్నా రెడ్డి గారు, ఆనం రామ నారాయణ రెడ్డి గారు , వారంతా కల్పించుకుని లేదు లేదు ఎరువుల కొరత వుందని ఒప్పుకున్న తర్వాత, అప్పుడు కాస్త దారికి వచ్చింది. అయితే, ఈ విధంగా అసత్య ప్రకటనలు చేస్తూ, రైతులను గందరగోళంలో ముంచెత్తుతున్నారు అధ్యక్షా. మూడు మాసాల నుంచి ఉద్య మాలు జరుగుతున్నాయి. ఇప్పటి వరకూ ఈ రాష్ట్రంలో కేవలం 23 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు మాత్రమే సరఫరా చేయడం జరిగింది. గత సంవత్సరం కూడా 2007-08 లో కూడా 10 లక్షల మెట్రిక్ టన్నుల ఎరు వులు మనకు షార్టేజ్ అయ్యాయి. అప్పుడు మనం రైతులకు అందించ లేకపోయాము. అందుకే పంటల దిగు బడి కూడా తగ్గిపోయింది. ఈ సంవత్సరం కూడా ఇంకా మనం అలాంటి పరిస్థితులు చూడబోతున్నాము.

మ.1.20

అందుకే, పంటల దిగుబడి కూడా తగ్గిపోయింది. ఈ సంవత్సరం ఇంకా ఇటువంటి పరిస్థితుల్నే చూడబోతున్నాము. రైతు సంఘాల తరఫున నిన్న అఖిలపక్ష సభ్యులం గవర్నర్ గార్ని కలిశాము. ఆయన వెంటనే స్పందించి, కేంద్ర మంత్రి శ్రీ రామ్‌విలాస్ పాశ్వాన్ గార్కి ఫోన్ చేశారు. ఆయన మద్రాస్‌లో ఉన్న కార ణంగా, సంబంధిత కార్యదర్శిని తగు ఏర్పాట్లు చేయమని చెప్పడం జరిగింది. రాష్ట్రంలో వ్యవసాయశాఖ ఏవి ధంగా పనిచేస్తోందో అందరికి తెలుసు. ఒక్కొక్కరు ఒక్కో రకమైన ప్రకటనలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు ఒక రకంగా చెపితే, వ్యవసాయ మంత్రి మరో రకంగా చెపుతున్నారు.

(అంతరాయం)

ఢిల్లీలో పాశ్వాన్‌గారు, 'ఎరువుల కొరత పై రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టమైన అవగాహన ఉందా, ఉంటే ఎరువుల కొరతపై పరస్పర విరుద్ధమైన సమాచారాన్ని ఎందుకు ఇస్తున్నట్లు' అని అన్నారు. రాష్ట్రంలో ఎరువుల కొరత ఉన్నట్లు ముఖ్యమంత్రి గారు భావిస్తే, ఇటువంటిది ఏమీ లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి గారు అంటారు. కార్యదర్శి గారి దొకమాట, మంత్రిగారిది ఒకమాట, ముఖ్యమంత్రి గారిది మరో మాటగా ఉందని కూడా పాశ్వాన్ గారు చెప్పారు. అసలు వీరికి అంచనాలే తెలియదని, వారు వారి బాధ్యత నిర్వహించాలని అంటున్నారు. రాష్ట్రానికి ఒక లక్షా 15వేల డి.ఎ.పి. అవసరం ఉంటే, ఒక లక్షా 23వేల 900 మెట్రిక్ టన్నులు పంపించారు. ఎమ్.ఓ.పి. 75 వేలమెట్రిక్ టన్నుల అవసరం ఉంటే, లక్షా 95వేల 200లమెట్రిక్ టన్నులు పంపించారు. ఎన్.సి.కె..3 లక్షల 18వేల మెట్రిక్ టన్నులు అవసరం ఉంటే 3,18,800 మెట్రిక్ టన్నులు పంపించారు. యూరియా నాలుగు లక్షల మెట్రిక్ టన్నులు అవసరం ఉంటే, 4లక్షల20వేలమెట్రిక్ టన్నులు పంపించారు. ఇవన్నీ ఏమయ్యాయో అర్థం కావడం లేదు. ఏ బ్లాక్ మార్కెట్‌కి తరలించబడ్డాయి, ఏ దళారుల దగ్గరకు పోయాయి, ఏ గోదాముల్లో ఉన్నాయని అడుగుతున్నాను.

(అంతరాయం)

శ్రీ టి. జీవన్ రెడ్డి (రోడ్లు భవనాల శాఖ మంత్రి) : అధ్యక్షా, ఒకవైపు రాష్ట్రంలో ఎరువుల కొరత ఉంది, రైతాంగానికి సక్రమంగా అందించలేకపోతున్నారని వారు ఆరోపణ చేస్తూనే, మరో వైపు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అధికంగా ఎరువులు కేంద్రం నుండి మన రాష్ట్రానికి పంపిణీ కావడం జరిగిందని తెలిపారు. మన రాష్ట్రంలో పండే పంటని దృష్టిలో పెట్టుకొని కేంద్రానికి ఎరువుల నిమిత్తం రిక్విజిషన్ పంపితే, దానికి అనుగుణంగా కేంద్రం ఎరువుల పంపిణీ చేస్తుంది. మనం రిక్విజిషన్ ఇవ్వకపోతే కేంద్ర ప్రభుత్వం పంపించదు. డా. రాజశేఖరరెడ్డి గారు వ్యవసాయ ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని పని చేస్తున్నారు. ఉదాహరణకు అదిలాబాద్ జిల్లానే తీసుకొంటే, అక్కడ సోయాబీన్ అధికంగా పెడుతాము. దీనికి మనం రాయితీ కల్పించి... యాదగిరి రెడ్డి మీరు అధికారంలో ఉన్నప్పుడు అక్కడ సోయాబీన్ విస్తీర్ణం ఎంత ? ఈ రోజు అదిలాబాద్‌లో ......

(అంతరాయం)

అదిలాబాద్ జిల్లాలో నాలుగు సంవత్సరాల క్రితం కాటన్ విస్తీర్ణం ఎంత? ఇప్పుడు ఎంత అన్నది చూడండి. ఈనాడు వ్యవసాయ విస్తీర్ణత పెరిగింది. గత సంవత్సరం కంటే, ప్రస్తుత సంవత్సరంలో ఎరువుల వాడకం పెరగడంతో ఈ సంవత్సరం ఎక్కువగా అవసరం ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం well in advance project చేసి ఈ సంవత్సరం ఐదు వందల కోట్ల రూపాయలు మార్క్‌ఫెడ్‌కి అప్పుగా ఇచ్చి దానిచే కొనిపించింది. గతంలో ఎప్పుడు ఇట్లా చేయలేదు. We have plan of action. డీలర్స్ బ్లాక్ చేసే అవకాశం ఉంటుందని, సింగిల్ విండో సొసైటిల ద్వారా, వ్యవసాయ మార్కెట్ల ద్వారా పంపిణీ చేసి....

(అంతరాయం)

యాదగిరి గారు బ్లాంకెట్‌గా ఆరోపణ చేయడం ఎంతవరకు సమంజసమని అడగుతున్నాను. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎరువుల పంపిణీ ఎక్కువగా జరిగిందని యాదగిరి గారే అంటున్నారు. అందుకే నేను క్లారిఫై చేస్తున్నాను. ఆరోపణలుచేసేప్పుడు వాస్తవ దృక్పథంతో మాట్లాడితే బాగుంటుంది. గత ఎన్.డి.ఏ. ప్రభుత్వ హయాంలో మీరు 12వేల కోట్లు మీరు ఎరువులపై రాయితీ కల్పిస్తే, నేడు యు.పి.ఏ. ప్రభుత్వం లక్షా30వేల కోట్ల రాయితీ కల్పిస్తోందని అంటున్నాను. ఎరువుల తయారీలో ప్రధాన ముడిసరుకు పెట్రోలియం. రైతాంగాన్ని ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో, పెట్రోలియం ధరలు పెరుగుతున్నా, ఎరువుల ధరలు తగ్గించే విధంగా ప్రభుత్వం పనిచేస్తోంది. కేవలం ప్రభుత్వం పై ఆరోపణలు చేయాలన్న ఉద్దేశ్యంతోనే వీరు మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

శ్రీ పి. యాదగిరి : అధ్యక్షా, దాదాపు 69లక్షల మెట్రిక్‌టన్నుల ఎరువులు కావాల్సి ఉండగా, కేవలం 23 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను మాత్రమే సరఫరా చేయడం జరిగింది. మిగిలిన ఎరువులను ఎప్పుడు సరఫరా చేస్తారు. ఎన్ని రోజుల్లో తెప్పిస్తారు. అసలు సరకు ఎంత వచ్చింది. ఈ రాష్ట్రంలో, లక్షల బస్తాల ఎరువులు గోదాముల్లో నుండి ప్రజలు తీయిస్తున్నారు. ఇవి ఎక్కడివి. రైతులు ఎరువులు లేక బాధపడుతున్నారు. రైతాంతం ఎరువుల కోసం ఉద్యమాలు చేస్తుంటే వారిపై మీరు లాఠీ ఛార్జీ చేయిస్తున్నారు. మహిళా రైతుల చేతులు, కాళ్లు విరగ కొట్టారు. ముగ్గురు రైతులు ఆత్మహత్యలు చేసుకొన్నారు. వీరి ఆత్మహత్యలకు కారణమైన వ్యవసాయ శాఖాధికారులపైన మరియు వ్యవసాయ శాఖ మంత్రిపైన క్రిమినల్ కేసులు పెట్టాలని కోరుతున్నాను. వీరికి పరిపాలించే హక్కు లేదని తెలియజేస్తున్నాను. కొత్తగా ఏర్పడిన 'ప్రజా రాజ్యం' పార్టీ వారు కూడా వీరి అసమర్థ విధానాలను ఎండగట్టారు. వీరు భిన్నమైన ప్రకటనలు చేస్తున్నారు.

(అంతరాయం)

జె.సి. దివాకర్ రెడ్డి గారు 'రైతులు మద్యం మానాలని, బిర్యానీలు తినడం మానాలని' అంటారు. ఈ విధంగా వీరు బిర్యానీ....

(అంతరాయం)

మ. 1.30

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య (ఆర్థిక శాఖ మంత్రి) : అధ్యక్షా, ఒకటి, ఇప్పుడే 5 నిమిషాల క్రితం పువ్వాడ నాగేశ్వర రావు గారు కాసు బ్రహ్మానంద రెడ్డి గారి చిత్ర పటం ఆవిష్కరణ సందర్భంలో కలిసారు. వారికి నేను ఏం చెప్పానో అడగండి, ' కౌన్సిల్ నిర్వహణ కాని, ఇక్కడ జరిగే చర్చలు గాని బాగా వున్నాయనేటువంటి మంచి మాట ప్రజలలో వస్తున్నది. అసెంబ్లీ కూడా యిలాగే జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు అని. కాని నేను ఇక్కడికి వచ్చేటప్పటికి ఇక్కడి వాతావరణం చూస్తే నేనే పొరపాటుపడ్డానా అని అనిపిస్తే ఎలా?

(అంతరాయం)

రేవంత్ రెడ్డి గారూ, అవసరం అయితే నీ దగ్గరకు మా వాళ్లను ట్రెయినింగ్‌కు పంపిస్తాను. మామూలుగా మంత్రులను కూర్చోమని చెప్పండి అని మీరు అంటున్నారు. నేను మంత్రులకు కూడా కూర్చోమనే చెప్పాను గాని, నిలబడమని చెప్పలేదే?

నేనేమంటున్నానంటే, దయచేసి యాదగిరి గారు గాని, మరొకరు గాని మీరు వున్నటువంటి సమస్యలు చెప్పండి. సహజంగా వుంటే ఇంకా వున్నదానికంటే పెంచి చెప్పడానికి కూడా ప్రయత్నం చేయవచ్చు. తప్పు లేదు. కాని , సత్య దూరమైన మాటలు లేకుండా వుంటే మంచిది. ఇప్పుడు 1.30 గంటల సమయం అయింది. అబ్రాప్ట్‌గా లేచిపోవడం మంచిది కాదు. కనుక దయచేసి కన్‌ఫైన్ అయి సబ్జెక్ట్ మీద మాట్లాడండి. ఈ చర్చకు సమాధానం చెప్పే బాధ్యత గలిగిన మంత్రిని కాదు నేను. మీకు కావాలంటే , ఓపిక వుంటే, లాస్ట్ ఇయర్ ఏ వెరైటీకి ఎంత వచ్చింది ఈ రాష్ట్రానికి ఎంత అన్నది చెబుతాను. ఇవ్వాళ ఊరికే ఆర్డర్సు కాదు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి రిలీజ్ కావడం కాదు. ప్లేస్‌మెంట్ కి ఎంత పంపించాం, కంప్లీట్ డేటా చూస్తే, గత సంవత్సంకంటే ఈ సంవత్సరం మెరుగైన పరిస్థితి ఇప్పుడు వుంది. కాని రైతులు ఎందుకు ఆందోళన పడుతున్నారు? ఇది కూడా మేం గమనించాలి. మీరు చెప్పిన దానికి మేం కూడా అంగీకరిస్తున్నాం . రెయిన్సు మనం అనుకున్నట్లుగా యూనీఫార్మ్‌గా కాకుండా అక్కడక్కడ స్కాటర్డ్‌గా పడ్డాయి. ఎక్కడైతే వాన పడ్డదో అక్కడ, రాత్రి వాన పడింది అనుకోండి తెల్లవారే సరికి ఎరువులకు

డిమాండు వస్తుంది. మరొక పాయింట్‌లో వున్నటువంటి ఎరువుల స్టాక్‌ను అక్కడకు ట్రాన్సిట్ చేయడంలో కొంత ఇబ్బంది కలిగిన మాట వాస్తవం.

మనిషి మనస్తత్వం ఏమిటంటే ఏదైనా వస్తువు దొరకదంటే దానిని రైతైనా సరే, ఏ మనిషి అయినా సరే రేపటికి కూడా తెచ్చిపెట్టుకుందాం అనుకుంటాం . అది మనిషి మనస్తత్వం . ఫ్రీగా ఆ వస్తువు దొరుకుతున్నదనుకోండి ఇవ్వాల్టికి వుంది చాల్లే అనుకుంటాం . అలాగే రైతుల్లో కూడా ఎరువు దొరకదేమో , కొరత ఏర్పడింది అని, అక్కడ గోడౌన్ ని పగలగొట్టడం, ఇక్కడ గోడౌన్‌ని పగల గొట్టడం చేస్తున్నారు. నేను చూశాను అధ్యక్షా, రెండు మూడు గో డౌన్సు పగల గొట్టారు. ఆ పగల గొట్టడం ఎలా వుందంటే, నాపరాయంటారు. ఒకటే టైపులో నాపరాళ్లు కూడా రెడీ చేసినట్లుగా ఒక చోట, ఒక తాళాన్ని ఒక నాపరాయితో పగులగొట్టడం చూశాను. రెండవ వాళ్లు కూడా అదే టైప్ ఆఫ్ నాపరాయితో అక్కడ పగల కొడుతున్నారు. మూడవ వారు కూడా అదే టైపు నాపరాయితో కొడుతున్నారు. ఈ విధంగా ఒకళ్లను చూసి ఒకళ్లు ఉపయోగిస్తున్నారు.

నేను సమస్య లేదని అనడం లేదు. లాస్ట్ ఇయర్ కంటే ఎక్కువ సరుకు మనం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి తీసుకు వచ్చి యిచ్చాము. రబీకి కూడా ఈ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని ఎలాంటి ఇబ్బందీ రాకుండా ఉండటం కోసం నిన్న ఒక మీటింగు పెట్టుకున్నాం, ఇవ్వాళ ఒక మీటింగు పెట్టుకున్నాం . మళ్లా త్వరలోనే బహుశా 9 వ తేదీనో లేక 12 వ తేదీననో చూసి, మిగతా మంత్రులంతా ఇక్కడ ఉండటాన్ని చూసి మీటింగు పెట్టుకోబోతున్నాం . ఈ అనుభవాన్ని కూడా దృష్టిలో పెట్టుకుంటాం . మేం తగినటువంటి జాగ్రత్తలు తీసుకుంటాం . వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకునే మేం ఇస్తాం .

మీకు రెడీగా ఒక ఇన్ఫర్మేషన్ ఇస్తున్నాను. డి .ఎ. పి. లాస్ట్ ఇయర్ 3 లక్షల 25 వేల టన్నులు వచ్చింది. ఈ సంవత్సరం ఇప్పటి వరకూ అంటే ఎండ్ ఆఫ్ ఆగస్టు వరకూ 3 లక్షల 89 వేల మెట్రిక్ టన్నులు వచ్చింది. ఎం పి కె లాస్ట్ ఇయర్ 6 లక్షల 89 వేల మెట్రిక్ టన్నులు. ఈ సంవత్సరం 6 లక్షల 57 వేలు. యూరియా లాస్ట్ ఇయర్ 9 లక్షల ఇరవై వేలు. ఈ సంవత్సరం 7 లక్షల 89 వేలు. ఎమ్ఓపి లాస్ట్ ఇయర్ 1.7 లక్షలు. ఈ సారి 1.78 లక్షలు. కొంచెం యూరియాలో కొద్దిగా తక్కువ వున్నది. అలాగే , ఎంపికెలో కూడా చాలా తక్కువ వుంది. అయితే, స్టిల్ యూరియా టైం రాలేదు కాబట్టి వాటిని కూడా మేం ఎడిషినల్‌గా, గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఇచ్చే స్టాక్ కాకుండా, రాష్ట్ర ప్రభుత్వం కొంత బఫర్ స్టాక్ కూడా రబీ వచ్చేసరికి కొని పెట్టాలి అని కూడా నిర్ణయం తీసుకున్నాం . దానికి కూడా ఏర్పాట్లు చేస్తున్నాం . దయచేసి నేను తమ ద్వారా, సభ ద్వారా కోరేది ఆందోళన అక్కరలేదు. ఎరువులు కొరత అన్నమాట సహజంగా ప్రమాదకరంగా పరిణమిస్తున్నది. కొరత లేదు. సరుకు కూడా వచ్చింది. ప్లేస్‌మెంట్‌లో వుంది. ఒక చోట నుంచి ఒకచోటకు పంపించడంలో ట్రాన్సిట్‌లో కొంత ఇబ్బంది వుంది. కాబట్టి రైల్వే నుంచి ముగ్గురు సీనియర్ ఆఫీసర్సును ఇక్కడ తీసుకు వచ్చి పెట్టాం . వాళ్ల డ్యూటీ 24 గంటలూ రేక్స్ సరఫరా చేయడం . రైల్వే ట్రాక్స్‌లో మనం తీసుకు వెళ్లడానికి మనకు రేక్స్ కావాలి కాబట్టి, రేక్స్ సరఫరా చేయడం . అలాగే ప్రతి జిల్లాకూ ఒక సీనియర్ ఆఫీసరును పంపించాం . We are alerting Officers and we are taking all humanly possible steps. నిద్రాణంలో గాని, నిర్లిప్తంలో గానీ ఈ ప్రభుత్వం లేదు. దయచేసి ఉన్నటువంటి సమస్యను మేం అంగీకరిస్తున్నాం . దానిని పరిష్కరించడానికి మేం చేసే ప్రయత్నాలలో మీరు

కూడా సహకరించండి. ప్రజలలో ఒకరకమైన భావన. అమ్మో లేదట లేదట అని. ఆ భయానకమైన వాతావరణాన్ని కలిగించకుండా సభ మొత్తం కూడా ఆలోచన చేయాలని కోరుతున్నాను.

శ్రీ పొగాకు యాదగిరి : అధ్యక్షా, ఈ రోజు చాలా చక్కగా చెప్పారు. పెద్దలు రోశయ్య గారు రైతుల విషయంలో. రవాణా చేయడంలో కొన్ని ఇబ్బందులున్నాయి అని. అదే విధంగా, వ్యవసాయ శాఖా మంత్రి గారు మాట్లాడి వుంటే బాగుండేది. కాని కాంట్రడిక్షన్ , వారు ఇంత కాలం పుండు మీద కారం జల్లినట్లుగా వాళ్లను ఇంకా రెచ్చగొట్టే విధంగా ప్రకటన చేశారు అధ్యక్షా. అందువల్ల వారు భయాందోళనలు చెందారు. వారికి నమ్మకం లేకుండా పోయింది. ఒకసారి వారు ఏమన్నారంటే, వరి వేస్తే తల్లి రక్తం త్రాగినట్లు అని రఘు వీరా రెడ్డి గారు అన్నారు అధ్యక్షా. ఇంకా జెసి దివాకర రెడ్డి గారన్నారు. ఈ విషయాలను చెప్పడం అవసరం అధ్యక్షా. ఆ విధంగా వారు అన్న మాటల ద్వారా రైతులను ఆత్మహత్యలు చేసుకునే స్థితికి తెచ్చారు. శ్రీనివాస్ గారు రైతులను ఆత్మహత్యలు చేసుకుంటారా? చేసుకోండి అన్నారు.

అలాగే , మొన్న ఒక మహిళా ఉద్యోగినిని ఉద్యమకారినిని చెంప మీద కొట్టారట. ఈ రఘు వీరా రెడ్డి మూలంగా ఒక మహిళా ఉద్యోగిని దెబ్బతినడం జరిగింది. ఈ రకంగా నేను ప్రభుత్వానికి మనవి చేసేది ఏమంటే మీరు కావలసిన ఎరువులు ఎంత కాలంలో ఇస్తారు? 69 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులకు కేవలం 23 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారు. మిగతాది ఎప్పటి లోగా తెప్పించ గలుగుతారు? ఈ ఆందోళన లేకుండా రైతాంగాన్ని మీరు ఏ విధంగా కాపాడతారు? అవి మాకు సవివరంగా, సీనియర్ మంత్రి ద్వారా సమాధానం కావాలి. అంత వరకూ ఉద్యమాలు ఆగవు.

రోజూ చూస్తున్నాము. కడపలో , వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి ప్రాంతంలో ఎన్ని వేల బస్తాలు తీశారు? కృష్ణా జిల్లాలో లక్షల బస్తాలు వచ్చాయి. అవన్నీ ఎక్కడ నుంచి వచ్చాయి? ఎందుకు వచ్చాయి? ఎవరు దాచి పెట్టారు? దాని వెనుక ఏ అధికారులున్నారు? దాని వెనుక ఏ బ్లాక్ మార్కెటర్సు వున్నారు? దాని వెనుక ఏ నాయకుల హస్తం వుంది? తెలియజేయవలసిందిగా నేను మనవి చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య : మిత్రులు యాదగిరి గారు ఎదో స్టాకు 23 లక్షలు వచ్చింది అంటున్నారు. నేను ఇచ్చిన ఫిగర్సు అఫిషియల్ ఫిగర్సు. నేను ఆఫీసర్సు దగ్గర నుంచి తీసుకుని చెప్పడం జరిగింది. మీరు దేనిని ఆధారం చేసుకుని చెబుతున్నారో నాకు తెలియదు. ఏమైనా మీ దగ్గర సమాచారం వుంటే దయచేసి పంపండి. వాటి మీద కూడా విచారణ చేయించి తగు విధమైన చర్యలు తీసుకుంటాము.

సమస్య వున్నది కొన్ని కారణాల వల్ల. మేం మిగతావన్నీ మీరు మాట్లాడినట్లుగా మాట్లాడి, మీరు మళ్లా మేం మాట్లాడినట్లుగా మాట్లాడి. ఇంక ఏదో విధంగా ప్రజలలో వేడి ఎక్కించడం, ప్రజలలో చులకన భావం రావడం మంచిది కాదు. హుందాగా నడుపుకుందాం . ఉన్నటువంటి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం శత విధాలా ప్రయత్నిస్తుంది. ఎన్నడూ లేని విధంగా ఇందుకోసం ముగ్గురు రైల్వే అధికారులను పెట్టి ఇదే ట్రాక్ మీద 24 గంటలు పెట్టాము. డిస్ట్రిక్ట్‌కు ఒక సీనియర్ ఆఫీసరును పంపించాము. అగ్రికల్చర్ డిపార్ట్‌మెంటే వున్నదే కాని , దానిని వాడుకోవడం లేదు. అవన్నీ కూడా ఆ వివరాలు నేను తీసుకు వచ్చాను. నేను సంబంధిత మంత్రిని కాదు. కాని ఇది అయినా ఎందుకు చెప్పగలుగుతున్నాను అంటే ఒక సబ్ కమిటీలో ప్రెయిస్ రెయిజ్ మీద నేను కొంత మాట్లాడుతున్నాను కాబట్టి చెప్పగలిగాను.

మ. 1.40

ప్రైస్ రైస్ మీద ఉన్న క్యాబినెట్ సబ్ కమిటీలో చర్చ చేస్తున్నాను కాబట్టి, ఒక గంట క్రితం కూడా సీనియర్ ఆఫీసర్స్, ప్రిన్సిపల్ సెక్రెటరీగారు, కమీషనర్ గారిని పిలిపించి మాట్లాడాను, గనుక ఈ సమాచారాన్ని నేను ఇవ్వగలుగుతున్నాను. రేపు మరికొన్ని వివరాలను ఇస్తాను. నేను ఏమంటున్నానంటే, బహుశా సభ్యులు పి.యాదగిరి గారికి కూడా, ఏదో అంకె ఉండి మాట్లాడి ఉంటారు, ఏమిలేకుండా మాట్లాడారని నేను అనడం లేదు. ఎక్కడో చదివి ఉండవచ్చు, దానిని ఆధారం చేసుకొని, మాట్లాడి ఉండవచ్చు. అంత భయానకమైన పరిస్థితి మాత్రం లేదు. మూవ్‌మెంట్‌లో కొంత ఇబ్బంది ఉన్న మాట వాస్తం. వర్షాలు ఎక్కడంటే అక్కడ కురుస్తున్నాయి. ఎరువులు ఆ ఊరిలో లేవట, ఈ ఊరిలో లేవట, ఈ ఊరిలో లేవట, అనేసరికి అక్కడి రైతులు భయపడుతున్నారు. మనకు వర్షాలు పడ్డాయి, ఎరువులు దొరకవేమోనని పరుగులు తీస్తున్నారు. అందువల్ల, దీనిని ప్రశాంతమైన రీతిలో ఆలోచిద్దాం. మేము కూడా ప్రభుత్వ తరఫున శ్రద్ధ తీసుకుంటున్నాం. మీరు కూడా సహకరించండని గౌరవ సభ్యులను కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: సార్ ఇంకా మాట్లాడే సభ్యులున్నారు, మీ స్టేట్‌మెంట్ ఉంది.

**వివరణ**

పంచాయతీరాజ్ ఉద్యోగుల జీతభత్యాలు 010 పద్దు ద్వారా చెల్లించడం గురించి.

శ్రీ కొణిజేటి రోశయ్య: నేను చిన్న స్టేట్‌మెంట్ ప్రభుత్వం తరఫున చేయవలసి ఉంది. It will take only a minute. పంచాయితీ రాజ్ ఉద్యోగులకు సంబంధించిన స్టేట్‌మెంట్. అధ్యక్షా:

" తమ జీతభత్యాలు ఇక పై ట్రెజరీల ద్వారా 010 పద్దు క్రింద చెల్లించాలన్న పంచాయితీ రాజ్ ఉద్యోగ సంఘాల అభ్యర్థనను పరిశీలించిన తర్వాత, గౌరవ ముఖ్యమంత్రిగారు వారి కోరికను మన్నించి, వారు కోరిన విధంగా ప్రొవిన్షియలైజ్డ్ ఉద్యోగుల జీతభత్యాలు 010 పద్దు ద్వారా చెల్లించడాన్ని 01-04-2009 నుండి అమలు పరచడానికి ఆమోదించినాం.

దీనివలన ప్రొవిన్షియలైజ్డ్ పంచాయితీరాజ్ ఉద్యోగులకు కూడా, ఇతర ప్రభుత్వ ఉద్యోగుల లాగా వారి నెలసరి జీతాలు చెల్లించబడుతాయి.

ఈలోపు అలాంటి చెల్లింపులు చేయడానికి అవసరమైన ఏర్పాటు చేసుకోవలసిందిగా ఫైనాన్స్ మరియు పంచాయితీరాజ్ శాఖలను ఆదేశించారు''.

అంటే జనరల్‌గా 01-04-2009 అంటే న్యూ ఇయర్ అని కాదు, financial year commencement లో ఈ లోపల Lot of work has to be done, దాని కోసమని వ్యవధి తీసుకొని చేశాం. ఇది ఆ సభలో చేసిన ప్రకటనే ఇక్కడ కూడా తమ అనుమతితో ఈ ప్రకటన చేశాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: అధ్యక్షా, Long pending issue మీద, ఈరోజు నుండే అమలు జరగకపోయినా, విధానపరమైన నిర్ణయం తీసుకొని, ఈ జీతభత్యాలను ట్రెజరీల ద్వారా ఇవ్వడానికి

అంగీకరించినందుకు ధన్యవాదాలు. ఇచ్చిన మాటను బట్టి, తప్పకుండా ఆచరణలో అమలు జరిపి, ఇబ్బంది లేకుండా ఉంటే మంచిదనే అభిప్రాయంతో ఉన్నాం. ఇకపోతే, మరికొన్ని నిమిషాలలో నేను నా అంశాలను పూర్తిచేస్తాను.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వం ఇప్పటికీ నాలుగు సంవత్సరాల, నాలుగు నెలలు పరిపాలను పూర్తి చేసుకొని, ముందుకు వెళ్లుతుంది. ప్రతీ ఏటా వర్షాలు పడుతున్నాయి. మొదట్లో కొంచెం ఇబ్బందైనా, ఈ సంవత్సరం కూడా వర్షాలు బాగానే పడ్డాయి. ప్రస్తుతం ఎరువుల కొరత ఏర్పడింది. ఎరువుల పరంగా ఎప్పుడు లేని కొరత ఇప్పుడే ఎందుకు వచ్చింది? అసలు ప్లాన్ చేసుకున్నారా? అగ్రికల్చర్ సీజన్ ఏమిటి? ఏ నెలలో, ఏ సీజన్‌లో, ఎన్ని ఎరువులు కావాలి? ఏ జిల్లాలో ఏ రకమైన పంటలను ఎక్కువగా వేస్తారు? తదితర విషయాలలో ప్రభుత్వం ప్రణాళికను కలిగి ఉన్నదా? మీకు అనుభం ఉంది కదండి. ఎందుకు నాలుగేళ్లలో ఇన్ని అల్లర్లు జరగలేదు? Why only this year? There is something gone wrong. ఇది అంగీకరిద్దాం. It is a procedural mistake, స్టాక్ పాయింట్స్‌లో స్టాక్ పెట్టలేకపోయామా? ఒకేసారి వచ్చిన దానిని అంచనా వేయలేకపోయారు? దానిని పోజిటీవ్‌గా అంగీకరించేదానిని బట్టి, స్పందన అనేది ఉంటుంది.

నాకెందుకో, ఈ అంశం గత నెల రోజుల నుండి తీవ్రతరమైంది. ఒక్కటి రెండు రోజులు మూవ్‌మెంట్ ఉంది. అంటే వర్షాలు పడ్డాయి ఓ.కె, everybody can accept, one weak, 15 days, but since one month, మొదట రంగారెడ్డి జిల్లాలో ప్రారంభమైయ్యింది, నిన్న కడప జిల్లా వరకు వచ్చింది. Whether it is in Telangana or in Andhra part or in Rayalaseema. ఇది ఒక నెల రోజులు నుండి ప్రతి జిల్లాలోని రైతులలో ఆందోళన పెరుగుతూ వుంది. ఇదేదో ఆర్గనైజ్డ్‌గా చేస్తున్నారంటున్నారు. అందులో అన్ని రకాల పార్టీలకు చెందిన అన్ని రకాల రైతులు ఉంటారు. నాకు తెలిసినంతవరకు అన్ని వేల మంది ఇన్ని చోట్ల ఏదో ఒక పార్టీకి బలం ఉంటే, తమ్మినిబిమ్మిని చేయడానికి చాలా ప్రయత్నం చేసేవాళ్లు. నాకు తెలిసినంతవరకు అంత బలం ఇంకా రాలేదు, రావాలి, ఆ ప్రయత్నం వారిని చేసుకోనివ్వండి. మీరు సప్లై చేసినట్లే చేసి, మిగుల్చుకోవడానికి మీరు ప్రయత్నం చేస్తున్నారు.

కాని, రైతుకు అనుకూలమైన ప్రభుత్వంగా ఉండి, ఇతర సందర్భాలలో వారి కొరకు అనేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పేటువంటి మీరు, దీని విషయంలో ఎందుకు వైఫల్యం చెందారు? ఒక వేళ లోపం ఉంటే అత్మపరిశీలన చేసుకోండి, "మా వల్ల ఈ పొరపాటు జరిగింది, ఈ రైతు ఈ ఆందోళనకు గురయ్యాడు, ఫలాన చోట అనవసరంగా లాఠీచార్జ్ జరిగింది, లేకపోతే రైతు గుండె ఆగి చనిపోయాడు" అని. మన వల్లనే కదా ఈ సిస్టమంతా పనిచేస్తున్నది. I can't blame you or somebody else. అందుకని, వీటి గురించి ప్రాపర్‌గా ప్లాన్ చేసుకోవడం, వివిధ పాయింట్స్‌లో డిమాండ్‌కు తగినంత స్టాక్‌ను ఉంచాలనే ఆలోచన చేయడంలో మీ డిపార్ట్‌మెంట్లు ఫెయిల్ అయ్యాయి. ఆ మంత్రిగారు కూడా కంట్రోల్ చేసే విషయంలో, సరిగా మోనెటర్ చేయలేకపోయారని నాకున్న అనుమానం. ఆయన The way how he has answered in the beginning days. ఈ మధ్యన ఏదో చిన్న పొరపాటు జరిగిందని, సరిచేసుకోవడానికి కొంత ప్రయత్నం చేశారు.

అందుకని, రైతు ఎందుకు ఇంత ఆందోళన చెందాడు, మీ మీద ఎందుకింత కోపంగా ఉన్నాడు, ఇంతకుముందెప్పుడూ ఇంత వ్యతిరేకత లేదే, ఈ సంవత్సరమే వచ్చింది. I don't know why మీ డిపార్ట్‌మెంట్స్ యొక్క మిస్-మేనేజ్‌మెంట్ వల్ల, ఇది జరిగింది, దానిని యాక్సెప్ట్ చేసి కరెక్ట్ చేయడానికి ప్రయత్నం చేయండి.

అట్లాగే, అధికారులు వెళ్లి చాలా ప్రాంతాలలో గోడౌన్స్ పై దాడి చేసారు, దాడి చేస్తే, ఒక్కొక్కచోట 30 కోట్లు, 80 కోట్లు, (నేను అయిదారు సార్లు స్టేట్‌మెంట్స్ చూసాను) విలువైన ఎరువులు, విత్తనాలు ఇటువంటివి బ్లాక్ మార్కెట్‌లో దాచిపెట్టారు. Whether it is in Adoni or some other place. ఎరువులను గోడౌన్స్‌లో దాచితే, చాలా పెద్ద ఎత్తున అధికారులు పట్టుకున్నారు. ఎందుకు అంత పెద్ద ఎత్తున గౌడౌన్స్‌లో దాచగలిగారు? Why? With what capacity? మీ ప్రభుత్వ హయాములో వాడికి ఎంత ధైర్యం ఎరువులు దాచడానికి? నాకు ఒక అనుమానం వస్తుంది. కరప్షన్, క్రింద నుండి పై వరకు పెరిగిపోయి, బ్లాక్ మార్కెట్‌లోనే రైతులకు ఎరువులు దొరుకుతున్నాయి. పెద్ద రైతులు ఇంత ఇబ్బంది పడలేదు. ఒకటి రెండు బస్తాలు కావలసిన చిన్న రైతులే, ఎక్కువగా లైన్లలో నిలబడి చాలా ఇబ్బందులు పడ్డారు. జనాన్ని చూస్తే, వారు పెద్ద రైతులా, చిన్న రైతులా అర్థమవుతుంది. నాకు తెలిసినంత వరకు, వారు పెద్ద రైతులు కారు. పెద్ద రైతులకు, సంపన్న రైతులకు బ్లాక్ మార్కెట్‌లో ఎరువులు దొరికాయి. మంత్రిగారు అన్నట్లు వర్షాలు తరచుగా బాగా కురిసినప్పుడు, ఆందోళన కొద్ది కొంత ఇబ్బంది ఉండవచ్చు.

కాని, ఈ సిస్టంలో మీరు అనుకున్నది అనుకున్నట్లు చేయలేకపోవడం వల్లనే, ఈ లోపమంతా జరిగింది, నష్టాలు జరిగినవి, రైతాంగంలో మీకు వ్యతిరేకత వచ్చింది. నేను కావాలని మిమ్ములను విమర్శించాలనే దోరణితో ఈ మాట అనడం లేదు. ఎందుకు, మొదటిసారి, రైతులకు మీ మీద ఇంత కోపం వచ్చింది? ఎరువులు సరఫరా సరైన సమయంలో జరగలేదు కాబట్టి, ఇక్కడ కాదంటే అక్కడకు, అక్కడ కాదంటే ఇక్కడకు రైతులు ఎరువుల కోసం తిరిగారు. నేను ఢిల్లీలో ఉన్నప్పుడు మా రైతు సంఘాల నాయకులు కూడా అక్కడికి వచ్చారు, వారిని పర్సనల్ గా కలిసారు, అయనేదో ఇన్‌ఫర్‌మేషన్ ఇచ్చారు. ఒక్కొక్కళ్లు ఒక్కో విధంగా మాటలు చెప్పి పంపించారు. అట్లాకూడా, దానిని పెద్దది చేయడానికే ప్రయత్నం చేశారు. దానిని కంట్రోల్ చేయడానికే ప్రయత్నం చేయలేదు.

ఇప్పటికైనా సరే, సీజన్ కొంత భాగమైపోయింది, మళ్లీ సీజన్ రాబోతుంది. ఆ సీజన్‌కి ఎంత ఎరువులు కావాలో మీరు నిర్ణయం తీసుకోండి. దానికి తగిన సమాచారం న్యూస్ పేపర్లో కూడా వచ్చింది, ఆ సమాచారం మా దగ్గర ఉంది, కావాలంటే పంపిస్తాను. కంట్రోల్ చేయడానికి కావలసిన జాగ్రత్తలు తీసుకోండి. కావాలని రైతుల మీదకి మూడో కాలు మీద లేవకండి. It is our responsibility to expose you and it is your responsible to set right the things. ఒక వేళ ఈ సమాచారంలో లోపం ఉంటే, ఫలానా చోట మీరు లోపం చేసారు అని you try to correct ourselves. మేమేమి మొండితనంగా వాదించడానికి రాలేదండి. Here is a problem which must be tackled by all of us. ఇందులో మీ ప్రభుత్వం యొక్క వైఫల్యం కూడా కనిపిస్తుంది. ఇప్పటికి పట్టుకున్న ఎరువులు మాత్రమే కాకుండా, మంచి ఆఫీసర్స్‌తో, అన్ని పార్టీల నాయకులతో కలిపి ఒక డ్రైవ్ పెట్టండి, ఇంకా ఎరువులు దొరుకుతాయి, భయంతో ఎక్కడైనా దాచిన ఎరువులు కూడా బయటకు వస్తాయి. నిన్న పేపర్లో చూసాను. 150 బస్తాలు ఎరువులు తూర్పు గోదావరి జిల్లాలో కొనుక్కొని అక్కడి నుండి ఇక్కడకు తీసుకువస్తుంటే, ఇంకొక జిల్లాలో పట్టుకున్నారు. ఇది కొంత ఆందోళన కొద్ది, అక్కడ అలా జరిగి ఉండవచ్చు, నేను కాదనడం లేదు.

కాని, మీ సిస్టంలో, మీ అంచనాలలో, మీ ప్లాన్‌లో ఫెయిల్యూర్ ఉంది. You didn't properly supply the manure, within time, to the required ryots. దానిని యాక్సెప్ట్ చేసి, కరెక్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తే, it will be all right. ఏమైనప్పటికీ ఎరువుల డిమాండ్ పెరుగుతూ వుంది. ప్రపంచంలో పెరుగుతా వుంది, భారత దేశంలో పెరుగుతా వుంది, ఏషియన్ కంట్రీస్‌లో పెరుగుతా వుంది. వాటి ధరలు కూడా పెరుగుతా వున్నాయి. నేను తమరికి ఒక ఆర్టికల్ పంపిస్తాను అధ్యక్షా, తమరు చదవడం కోసమే. రాబోయే రెండు మూడు సంవత్సరాల కాలంలో ఎరువుల ధరలు 200 శాతం పెరుగుతాయని అంటున్నారు. మరి వారు భయపెట్టడానికి అంటున్నారో, లేక, ఎక్స్‌పర్ట్స్ అలా అంటున్నారో. If they are really experts, and giving us this information, we have to sort it out, ఈ డిమాండ్‌ను తట్టుకోవడానికి, Government is a continuity, and you have to give a good lead for it. ఆ విధంగా ప్రభుత్వం పాజిటీవ్‌గా స్పందించాలి గాని, వాద ప్రతివాదాలకు తావు ఇవ్వకూడదు. గౌరవ మంత్రివర్యులు టి.జీవన్ రెడ్డిగారు నాకు చాలా కాలం నుండి తెలుసు, I got respect on him, వారు ఆన్సర్ ఇస్తున్నారు. అసలు ప్రారంభించడమే పొరపాటా, కరెక్టా కాదా? ఇప్పటికి కూడా అనుమానమే నాకు.

మ.1.50

అవసరమొస్తే ఆయనకు నోరు ఉంది కాబట్టి లేచి ఆన్సర్ చేస్తున్నారు, ఎప్పటికప్పుడు ఆన్సర్ చేయడం కాదండి . అవసరమైతే మీరు లేస్తే మేం కూర్చుంటాం. మేం లేస్తే మీరు కూడా కూర్చోండి, మనకు ఓపిక ఉండాలి . అందుకని తద్వారా అర్థం చేసుకోవడానికి ఇతరులకు అర్థం చెప్పడానికి ప్రయత్నం చేయండి . మేము చెందే ఆందోళన న్యాయపరమైనది, న్యాయ సమ్మతమైనది . ధర్మం మీద మాకు కోపం వచ్చింది, రైతులకు కోపం వచ్చింది . కనుక దాన్ని ప్రాపర్‌గా రిప్రజెంట్ చేసి లోపాలు ఏమైనా ఉంటే సరి చేయండి, ఆఫీసర్స్‌ను కరెక్ట్ చేయండి . వచ్చేసారి అయినా సరే స్టాక్ పాయింట్స్‌లో రాబోయే సీజన్‌లోనైనా సరి చేయడానికి ప్రయత్నం చేయండి . We will be very happy.

శ్రీ కె.రోశయ్య: ఒక్కసారి నాగేశ్వరరావు గారు నేను ఇంటర్‌వీన్ కావడానికి గాని కాంట్రడిక్షన్‌కు గాని కాదు for the conviction of the House ఒకసారి చదివి వినిపిస్తాను . 2000 లో India covered 68.50 దానికి యూరియా కంజమ్షన్ 2000లో 6.76 lakh tonnes, 2001 లో 4.11 metric tonnes. 2002 లో 4.80 metric tonnes. 2003 లో 4.31 lakh metric tonnes. 2004 లో 5.46 metric tonnes. 2005 లో 6.77 metric tonnes. 2006 లో 7.86 lakhs metric tonnes. 2007 లో 8.32 lakh metric tonnes. ఈ సంవత్సరం ఆగస్టు 31 వరకు కూడా వచ్చినటువంటిది 9.74 lakhs metric tonnes.

అలాగే DAP 2000లో 2.46 lakhs metric tonnes. 2001 లో 1.83 lakh metric tonnes. 2002 లో 1.20 lakhs metric tonnes. 2003 లో 1.35 lakhs metric tonnes. 2004 లో 1.76 lakhs metric tonnes. 2005 లో 2.46 lakhs metric tonnes. 2006 లో 2.58 lakhs metric tonnes. 2007 లో 2.84 lakhs metric tonnes. 2008 upto August 3.99 lakhs metric tonnes.

అలాగే కాంప్లెక్స్ ఎరువులు కూడా 2000లో 4.3 lakh metric tonnes. 2001 లో 3.13 lakhs metric tonnes. 2002 లో 3.67 lakhs metric tonnes. 2003 లో 2.83 lakhs metric tonnes. 2004 లో 3.68 lakhs metric tonnes. 2005 లో 5.31 lakhs metric tonnes. 2006 లో 5.05 lakhs

metric tonnes. 2007 లో 6.04 lakhs metric tonnes. 2008 till August 31st 6.57 lakhs metric tonnes.

అలాగే MOP కూడా సప్లై మరియు డేటా చూస్తే నేను ఒకరోజు ప్రెస్‌కు కూడా చెప్పాను అధికారులతో మాట్లాడి వివరాలు చూస్తుంటే ఎక్కడా ఇబ్బందికరమైనటువంటి పరిస్థితి లేనట్లు కనబడింది కాని గ్రౌండ్ లెవల్‌లో మనం చూస్తే రియాలిస్టిక్‌గా కొంత వత్తిడి, ఇబ్బంది రైతులు పడుతున్నారు . దీనికి కారణం ఏమిటనేది కూడా నేను ఆఫీసర్లతో తరచూ మాట్లాడుతున్నాను . మీరు చెప్పినటువంటి ఎడ్వైజెస్‌ను కూడా సీరియస్‌గా తీసుకుంటున్నాము. మేము మాటంటే జవాబు ఇచ్చి వెళ్లిపోవడం కాదు . Responsibility lies with the government. షార్టేజీ ఉందనే భయానక వాతావరణం రాకుండా మేం తప్పకుండా చూస్తాం . మా శత విధాలా ప్రయత్నం చేస్తాం, మీరు కూడా సహకరించండి . ఈ యొక్క ఫిగర్స్ మీకు ఇస్తున్నాను, ఇవి అఫీషియల్ ఫిగర్స్ . దీంట్లో దాపరికం లేదు, దాచేది లేదు . దాచడానికి ఎవరైనా ప్రయత్నం చేస్తే శిక్షార్హులు కూడా . కనుక అలాంటి నీచమైనటువంటి పని లేదు . ఈ యొక్క డేటా చూస్తే మీకు గాని ఎవరికైనా సరే దాడి వీరభద్రరావుగారు ఏదో మాట్లాడారు కాబట్టి ఇది చూస్తే ఆయన కూడా ఏమనకుంటాడంటే ఎందుకు ఇట్లాంటిది వచ్చింది అనే భావన కల్గుతుంది . కనుక మామూలుగా జరిగినవవటువంటి ఏర్పాట్లలో కొంత లోపం ఉన్న మాట నిజమే . దీంట్లో రెండు మాటలు లేవు . మనం ఊహించింది seasonal rains ఎట్లా వస్తాయి, వరుసగా వస్తుంటాయి. అందువలన స్టాక్ పాయింట్స్ అక్కడక్కడ పెట్టారు . Surprisingly, లేటు కావడం ఒక వారం రోజులు కాకుండా స్కాటర్డ్‌గా ఒకచోట కుంభవృష్టి పడుతోంది . ఆ కుంభవృష్టి పడిన చోట ఒక్కసారి రైతులు ఎగబడుతున్నారు . ఎగబడుతున్నారంటే వారు వ్యవసాయం చేసుకోవడానికి, డబ్బులు పెట్టి కొనుక్కోవడానికే గాని ఊర్కే పని లేకుండా కాదు, వాళ్లకు రిక్వైర్‌మెంటు ఉంది . వర్షం పడింది, నేల చదునైంది, వారు పంటలు వేసుకోవాలి . కనుక ప్లేస్‌మెంటు ఉన్నచోటినుంచి కొంచెం ట్రాన్సిట్‌లో ప్రాబ్లమ్ జరిగింది . ఆ ప్రాబ్లమ్ మళ్లా రిపీట్ కాకుండా చూసేదానికి శత విధాలా ప్రయత్నం చేస్తాం .

(అంతరాయం)

అధ్యక్షా, ఇంకా సభ్యులు మాట్లాడాల్సి ఉన్నా కూడా సమయా భావం చేత ఇంక క్లోజ్ చేయడం మంచిదని అనుకుంటాను .

MR. CHAIRMAN : Now Statistics for the fifth session.

ఐదవ సమావేశపు గణాంక వివరముల పట్టిక

(26-08-2008 నుండి 6-09-2008 వరకు)

| | |
|---|---|
| 1. No. of days for which the Council sat. | 9 |
| 2. No. of hours for which the Council worked. | 37 Hrs. 26 Mts. |
| 3. No. of Starred Questions answered orally. | 77. |
| 4. No. of answers to Un-starred Questions included in the lists And circulated to the Members (Printed List) | 10 |
| 5. No. of Short Notice Questions answered. | 05 |
| 6. No. of answers to Starred Questions placed on the Table of the House on 06.09.2008 | 85 |

| | |
|---|---|
| 7. No. of answers to Un-starred Questions placed on the Table of The House on 06-09-2008 | 05 |
| 8. No. of Notices Under Rule 311 and Statements made by the Ministers. | 05 |
| 9. No. of Supplementaries. | 302 |
| 10. No. of answers to Short Notice Questions placed on the Table Of the House on 06.09.2008. | 12 |
| 11. No. of Notices under Rule 70 admitted and Statements made By the Ministers. | 05 |
| 12. No. of speeches made by the Members. | 188. |
| 13. No. of Statements made by the Ministers. | 34. |
| 14. No. of Bills passed. | 15. |
| 15. No. of Short Discussions. | 04. |

**PARTY POSITION IN THE COUNCIL AS ON 06-09-2008**.

| | |
|---|---|
| 1. Indian National Congress. | 39. |
| 2. Telugu Desam Party. | 13 |
| 3. Communist Party of India (Marxists) | 01 |
| 4. Communist Party of India. | 02. |
| 5. All India Majlis Ittehad-Ul-Muslimeen. | 01 |
| 6. Progressive Democratic Front. | 07. |
| 7. Democratic Peoples Front. | 04. |
| 8. Independents. | 06. |
| 9. Nominated. | 12. |
| 10. Vacant. | 05 |
| | ----- |
| | 90. |
| | ----- |

With the consent of the House, the House is adjourned SINE DIE.

Then the House, at 1.58 p.m., adjourned SINE DIE.

- - - - -